NEET 2024లో శ్రీచైతన్య ర్యాంకులు 22,000+

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

మెడికల్ సీట్స్ సాధించగలిగే శ్రీచైతన్య విద్యార్థులు 9512+

నిజామాబాద్ : fb.com/vaartha

Published from Nizamabad, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

8-6-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 129 పేజీలు: 10+4 వెల: 6.50



## NEET 2024 ఫలితాలు

Infinity Learn

## మా NEET VAIDYAH ప్రోగ్రామ్ మరియు మా విద్యార్థుల అలుపెరుగని పోరాటం ముందు క్లిష్టతరమైన ఫిజిక్స్, కెమిస్ట్రీ తలవంచకతప్పలేదు... అందుకే

## NEETలో శ్రీచైతన్య తెలుగు రాష్ట్రాల విద్యార్థులదే సుప్రీం తీర్పు

NEET 2024 ఫలితాలలో 720 కి 720 మార్కులతో ఓపెన్ కేటగిరిలో 9 ఆలిండియా ఫస్ట్ ర్యాంకులు ఒక్క శ్రీచైతన్యవే.




తెలుగు రాష్ట్రాల నుండి నలుగురు విద్యార్థులు 720 కి 720 మార్కులు సాధిస్తే వారిలో ముగ్గురు శ్రీచైతన్య విద్యార్థులే.

720 720 MARKS — 1 RANK

KALYAN V Appl.No. 240410311464 All-India Open Category RANK

AADARSH SINGH MOYAL Appl.No. 240410169585 All-India Open Category RANK

ISHA KOTHARI Appl.No. 240410220941 All-India Open Category RANK

IRAM QUAZI Appl.No. 240411319060 All-India Open Category RANK

AMINA ARIF KADIWALA Appl.No. 240411082313 All-India Open Category RANK

DARSH PAGHDAR Appl.No. 240410987668 All-India Open Category RANK

### NEET 2024 లో 720కి 715 మార్కులు ఆపైన సాధించిన శ్రీచైతన్య విద్యార్థులు

716 / 720 MARKS PRATYUSH MALAV Appl.No: 240410146718

715 / 720 MARKS TOSHIK JAIN Appl.No: 240410323549

715 / 720 MARKS OM VATS Appl.No: 240410500332

715 / 720 MARKS CHALLAGUNDLA SAIPRAV Appl.No: 240410093134

715 / 720 MARKS V SNEHA SWARNIMA Appl.No: 240410043051

715 / 720 MARKS G VENKATA NRIPESH Appl.No: 240410071070

715 / 720 MARKS PRATHAM BUDHWAR Appl.No: 240410001078

715 / 720 MARKS UDAY KIRAR Appl.No: 240410101720

715 / 720 MARKS DRON JAIN Appl.No: 240410107006

715 / 720 MARKS SURYANDEEP PARIDA Appl.No: 240410384546

715 / 720 MARKS SANVI JAIN Appl.No: 240410422262

715 / 720 MARKS KRISH JAIN Appl.No: 240410431792

715 / 720 MARKS MANTHAN DINESH BAJAJ Appl.No: 240410568263

715 / 720 MARKS UJJWAL KUMAR Appl.No: 240410577616

715 / 720 MARKS ADI SETHI Appl.No: 240410586988

715 / 720 MARKS NEHAL H PRASAN Appl.No: 240410344686

715 / 720 MARKS SIRIGIRI MOKSHASRI Appl.No: 240410626824

715 / 720 MARKS RACHAPALLE BHAVITHA Appl.No: 240410281775

715 / 720 MARKS Y RESHMA NYSHITHA Appl.No: 240410199984

715 / 720 MARKS GORANTLA LAASYA Appl.No: 240410234696

715 / 720 MARKS P MEHARBABA ROHITHA Appl.No: 240410355154

### Knowledge Hub

NEET | IIT JEE | FOUNDATION

**NEET 2025 COACHING CENTRES**

KUKATPALLY : 91774 44352 | DILSUKHNAGAR : 91774 44326
AMEERPET: 95151 11054 | HIMAYATNAGAR : 91774 44341
KONDAPUR : 95151 11428 | TRIMULGHERRY : 91774 44837
VIZAG - 91774 44307
www.srichaitanyaknowledgehub.com

100 లోపు ఆలిండియా ర్యాంకులు **45**

700 మార్కులు ఆపైన సాధించిన శ్రీచైతన్య విద్యార్థులు **132**

650 మార్కులు ఆపైన సాధించిన శ్రీచైతన్య విద్యార్థులు **852**

మెడికల్ సీట్స్ సాధించగలిగే శ్రీచైతన్య విద్యార్థులు **9512+**

NEET 2024లో శ్రీచైతన్య ర్యాంకులు **22,000+**

### VAIDYAH-2025

NEET LONGTERM PROGRAM

ADMISSIONS OPEN

Scan QR for NEET Longterm

NEET లాంగ్ టర్మ్ వైద్య ప్రోగ్రామ్ ద్వారా టాప్ మార్కులు సాధించిన మా విద్యార్థి

OM VATS Appl. No: 24041050032 — 715 / 720 MARKS



**Merit concessions based on NEET-2024 Marks in Telangana**

| Marks range | Concession |
|---|---|
| >450 | 90% |
| 440 to 449 | 80% |
| 430 to 439 | 70% |
| 420 to 429 | 60% |
| 410 to 419 | 50% |
| 400 to 409 | 40% |
| 390 to 399 | 30% |
| 380 to 389 | 20% |
| <380 | 10% |

Note: above concessions are applicable upto 9th June 24

**Extraordinary Performance from Longterm - VAIDYAH 2024**

| Student Name | Marks in 2023 | Marks in 2024 | Increase in Marks in NEET-2024 | Student Name | Marks in 2023 | Marks in 2024 | Increase in Marks in NEET-2024 |
|---|---|---|---|---|---|---|---|
| OM VATS | 491 | 715 | 224 | PAPPU AKSHAY | 326 | 627 | 301 |
| KASHISH | 528 | 701 | 173 | ARYAN SATYANARAYAN P | 330 | 650 | 320 |
| A REDDY MANASWITHA | 510 | 700 | 190 | YENDRA SNEHA REDDY | 332 | 644 | 312 |
| METTUPALLY DHARANESH | 301 | 643 | 342 | LANKA NIRDOSH | 333 | 636 | 303 |
| ERLA JHON VICTOR | 309 | 611 | 302 | KANDUKUR VAISHNAVI | 335 | 651 | 316 |
| M LAKSHMI ASRITHA | 310 | 661 | 351 | M VENKATA SAI SATHWIK | 335 | 643 | 308 |
| MADHIRE HIMADHYUTHI | 310 | 652 | 342 | K NAGA SATYANARAYANA | 339 | 666 | 327 |
| K VENU GOPAL | 310 | 622 | 312 | NAILAH ATHER KHAN | 339 | 662 | 323 |
| VALISHETTY AKHIL VARMA | 313 | 658 | 345 | ANURAG RAKESH BASA | 341 | 648 | 307 |
| JANNU SAI MOUNIKA | 315 | 639 | 324 | NAYANAPATRUNI NEELIMA | 349 | 665 | 316 |
| VARTHYA SIDDHU | 315 | 626 | 311 | G LAKSHMI AKASH REDDY | 354 | 660 | 306 |
| EDDANDI RUCHITHA | 320 | 627 | 307 | | | | |

*T & C apply Note: Any inadvertent error published in this advertisement could be brought to our notice *DLP/AITS

HYDERABAD: DILSUKHNAGAR ZONE: BOYS RESIDENTIAL: RV HOUSE-NAGOLE A/C: 9177529351 | RK PURAM SEMI A/C: 8247845513 | GIRLS RESIDENTIAL: BANDLAGUDA A/C: 8247008202 | VANASTHALIPURAM SEMI A/C: 9642395095 | DSNR DAYS ZONAL: 9100114830 | NARAYANAGUDA NEW LTC CAMPUS: 9154137370 | KUKATPALLY ZONE: BOYS RESIDENTIAL: AGASTYA SRI BHAVAN-3 A/C: 9100984961 | AGASTYA SRI BHAVAN-2 SEMI A/C: 9949436457 | VYAS BHAVAN MALLAMPET: 9963964188 | GIRLS RESIDENTIAL: SAI SOUDHAM-2 A/C: 9177507382 | LAND MARK NON-A/C: 9701640765 | VIDHATHRI BHAVAN SEMI A/C: 8977002958, KPHB RAMAN BHAVAN: 9676990309 | KUKATPALLY DAY SCHOLAR: 9177111845 | MADINAGUDA: 9177016306 | SR NAGAR: AKSARA BHAVAN: 8099287694

## శ్రీచైతన్య విద్యాసంస్థలు

Ph: 040 660 60606 | www.srichaitanya.net




శుక్రవారం బిజెపి అగ్రనేతలు అద్వానీ, మురళీ మనోహర్ జోషీలను కలుసుకుని వారి ఆశీస్సులందుకుంటున్న ప్రధాని మోడీ

# అద్వానీ, జోషి ఆశీస్సులందుకున్న ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జూన్ 7:** ఎన్డీయే పక్షాలన్నీ ప్రధాని నరేంద్రమోడీని ప్రధాని అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఆమోదించిన తర్వాత ప్రధానిమోడీ బిజెపిలోని అగ్రనేతల నివాసాలకు వెళ్లి వారి ఆశీస్సులు అందుకున్నారు. శుక్రవారం ఎన్డీయే పక్షాలతో జరిగిన సమావేశంలో నరేంద్రమోడీని ప్రధాని అభ్యర్థిగా ఎన్నుకున్నారు. తొలుత ప్రధాని పేరును రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ప్రతిపాదించగా తర్వాత కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, జితన్‌రామ్‌మాంఝీ, ఏపి సిఎం చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాన్, ఎల్జెపి అధ్యక్షుడు చిరాగ్‌పాశ్వాన్, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తదితరులు బలపరిచారు. దీనితో సమావేశం మొత్తం చప్పట్లతో మారుమోగింది. అనంతరం ప్రధాని మోడీని గజమాలతో సత్కరించారు. సమావేశం ముగిసిన వెంటనే ప్రధాని బిజెపిలోని అగ్రనేతల ఆశీస్సులు అందుకునేందుకువెళ్లారు. ముందు పార్టీకి సుదీర్ఘకాలం అధ్యక్షుడిగా పనిచేసిన ఎల్‌కె అద్వానీ నివాసానికి వెళ్లి ఆయన్ను కలిసి ఆశీస్సులు అందుకున్నారు. భారత అత్యున్నత పురస్కారం భారత రత్న అందుకున్న నేత ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నారు. 1990 ప్రాంతంలో ఆయన మొట్టమొదటిసారి బిజెపి అధికారంలోకి వచ్చేందుకు అవిరళ కృషిచేసారు. వాజ్‌పేయి సంకీర్ణ ప్రభుత్వంలో ఆయన డిప్యూటి ప్రధానమంత్రిగా కూడా పనిచేసారు. తర్వాత మరో సీనియర్ నాయకుడు మురళీమనోహార్‌జోషి నివాసానికి కూడా వెళ్లినమోడీ జోషి ఆయన కుటుంబ సభ్యులతో కొంతసేపు గడిపారు. ఎన్డీయే ప్రధాని మోడీని తమ కూటమి పక్ష నేతగా ఎన్నుకుంది. దీనితో ఆయన తొమ్మిదవ తేదీ ఆదివారం సాయంత్రం ప్రమాణస్వీకారం చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

# ఘనవిజయం

>> ఓట్ల మెజార్టీని సాధించారు. 1,55,095 కోటా విజేతను నిర్ణయించేందుకు రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపును గురువారం రాత్రి ప్రారంభించిన సంగతి తెలిసిందే. రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో ఒక్కరొక్కరుగా ఎలిమినేషన్ అవుతూ వచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థుల మధ్య పోటాపోటీ కొనసాగింది. 42 మంది అభ్యర్థులను ఎలిమినేషన్ చేసినప్పుడు కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు 896 ఓట్లు, బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డికి 598 ఓట్లు, బిజెపి అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డికి 399 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థి పాలకూరి అశోక్‌కు 218 ఓట్లువచ్చాయి. 42 మంది ఎలిమినేషన్ అయినప్పుడు తీన్మార్ మల్లన్న 18,863 ఓట్ల మెజార్టీతో ఉన్నారు. అప్పుడు మల్లన్న గెలుపు కోట 31,386 ఓట్లుగా నిర్ణయించుకున్నారు. 47 మంది ఎలిమినేషన్ అయిన తర్వాత రెండవ ప్రాధాన్యతలో కాంగ్రెస్‌కు 1489 ఓట్లు, బిఆర్ఎస్‌కు 848 ఓట్లు, బిజెపికి 385 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థి అశోక్‌కు 599 ఓట్లు లభించాయి. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు 19,375 ఓట్ల మెజార్టీ లభించింది. మొత్తం ఓట్లు కాంగ్రెస్‌కు 1,24,899, బీఆర్ఎస్‌కు 1,05,524 ఓట్లు వచ్చాయి. బిజెపికి 43,956 ఓట్లు రాగా స్వతంత్ర అభ్యర్థి అశోక్‌కు30,461 ఓట్లు వచ్చాయి. మల్లన్న గెలుపు లాంఛనం అంటున్నారు. దాదాపు తీన్మార్ గెలుపు ఖాయం కావడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలకు సిద్ధమయ్యారు.

# కేబినెట్ విస్తరణ

>> సర్కార్ అధికారంలోకి రాగానే నలుగురు సలహాదారులతో పాటు టి-శాట్ సిఇఒ, ఆర్థిక కమిషన్ ఇలా కొన్ని నామినేటెడ్ పదవులను భర్తీ చేసింది. మరో 37 నామినేటెడ్ ఛైర్మన్ పోస్టుల భర్తీ కూడా లోక్‌సభ ఎన్నికల ముందు జరిగింది. కానీ ఎన్నికల నియమావళి అమల్లోకి రావడంతో వారెవరూ విధుల్లో చేరలేదు. గురువారం కోడ్ ముగియడంతో గవర్నమెంట్ కార్యకలాపాలతో పాటు పాలనా వ్యవహారాలుకూడా శుక్రవారం నుంచే ఊపందుకు న్నాయి. వందకుపైగా రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పోస్టులు ఉండగా, ఇప్పటి వరకు 50లోపే భర్తీఅయ్యి, మిగిలినవర్తి చేయాల్సి ఉంది. కొత్తగా పార్టీలోచేరిన వారికి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చెందిన వారికిఎలాంటి నామినేటెడ్ పోస్టులు లేవని పలు వర్గాలు వెల్లడిస్తున్నాయి. వీటన్నింటిపై సమగ్రంగాచర్చించి, కీలక నిర్ణయాలను తీసుకు నేందుకు సిఎ ఢిల్లీ పర్యనటకు వెళ్లారు.

తెలంగాణలో మిషన్ 14 అనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ ఎన్నికల బరిలోదిగింది. కానీ ఆశించిన స్థాయిలోఎంపిస్థానాలు గెలిపించుకోలేక పోయింది. దీంతో ఈ ఫలితాల తీరుపై అధిష్టాన పెద్దలు ఆరా తీస్తున్నట్లు సమాచారం. కాంగ్రెస్ పార్టీకి బిఆర్ఎస్ నుంచి ముగ్గురు ఎమ్మెల్యేలు, బిజెపి నుంచి ఎపి జితేందర్‌రెడ్డి వంటి పేరున్న నాయకులు కాంగ్రెసలోకివచ్చిచేరినా పెద్దగాప్రభావంచూపలేకపోయారు. ఎన్నికలు తమ పాలనతీరుకు రెఫరెండం అని పలు వేదికలపైకూడా సిఎం రేవంత్ ప్రకటించారు. కానీ రిఫరెండంలో ప్రజలు 8 సీట్లకే పరిమితం చేశారు. టిక్కెట్ల ఎంపిక కోసం కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ ఢిల్లీలో సమావేశ మైన రోజు నుంచి నాయకుల్లో వైరుధ్యాలు ప్రస్ఫుటంగా కనపడ్డాయి. తొలి జాబితాలో ఐదుగురు ఎంపి అభ్యర్థులను ప్రకటించి వెంటనే జాబితాను మార్పులు చేశారు.కరీంనగర్,ఖమ్మం అభ్యర్థుల ప్రకటన నామినేషన్ చివరి రోజువరకు సాగదీశారు. ఒక సామాజిక వర్గం అభ్యర్థులను అత్యధిక స్థానాలలో నిలపడం,ఎలాగూ ఓడిపోతామనే గట్టి నమ్మకంఉన్న స్థానాల్లో బిసి అభ్యర్థులను బరిలో నిలిపి కాంగ్రెస్ పార్టీ సామాజిక సమతుల్యత పాటించక పోవడంతో కాంగ్రెస్‌కు మద్దతు కొరవడంది. నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ నియోజకవర్గాల్లో బిజెపి అభ్యర్థుల పట్ల వ్యతిరేకత ఉన్నా కాంగ్రెస్‌లోని అసంతృప్త వాదులు బిజెపికి లాభించింది. ఇతర పార్టీలనుంచి వలస వచ్చి వారికి సికిందరా బాద్, చేవెళ్ల, వరంగల్, మెదక్,మల్కాజిగిరి సీట్లు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ కేడర్‌ను అసంతృప్తి పరిచింది. మహబూబ్‌నగర్‌లో రేవంత్‌రెడ్డి 12సార్లు ప్రచారంకు వెళ్లిన బిజెపి సీనియర్ నాయకురాలు డికె అరుణ కారణంగా అక్కడి కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి ఓటమి పాలైనారు. కరీంనగర్‌లో ప్రవీణ్‌రెడ్డికి టికెట్ ఇవ్వకుండా రాజేందర్‌రావు టికెట్ ఇవ్వడంకూడా ఒక సామాజిక వర్గంపై ఉన్న వ్యతిరేకత బండి సంజయ్‌కు అనుకూలంగా మారింది. నిజామాబాద్‌లో జీవన్‌రెడ్డికి స్థానిక కోరుట్ల, జగిత్యాల అసెంబ్లీ సెగ్మెంట్‌లోని మాత్రమే కాంగ్రెస్ నాయకులు సహకరించారు. మెదక్‌లో కాంగ్రెస్ వదలి బిఎస్‌పికివెళ్లి అసెంబ్లీలో పోటీ చేసి ఓడిపోయిన నీలంమధుకు టికెట్ ఇవ్వాలనే నిర్ణయం కూడా ఇక్కడ త్రిముఖ పోటీ జరిగినా బిజెపి అభ్యర్థి రఘునందర్‌రావు చేతిలో కాంగ్రెస్ ఓడిపోయింది. మల్కాజ్‌గిరిలో సునితా మహేందర్ రెడ్డితో పోటీ చేయించడమే కాంగ్రెస్ ఓటమి కారణని స్థానిక నేతలు అంటున్నారు. చేవెళ్ళలో సునితా మహేందర్‌రెడ్డి పోటీచేస్తే గెలుపు అవకాశం ఉండేదని,. బిఆర్ఎస్ నుంచి వచ్చి చేరిన రంజిత్‌రెడ్డిని చేవెళ్లలో బరిలో నిలిపి రెండు చోట్ల కాంగ్రెస్ చేతులు కాల్చుకుందని అంటున్నారు. సికిందరాబాద్‌లో దానం నాగేందర్ బిఆర్ఎస్ నుంచి రాగానే టికెట్ ఇవ్వడంతో కాంగ్రెస్ శ్రేణులు ఆయనకు ఆశించినంతగా సహకరించలేదు. భువనగిరి, పెద్దపల్లి,నాగర్‌కర్నూల్ అభ్యర్థుల ఎంపిక విషయంలో నాయకులమధ్య వైరుద్యాలు ఉన్నప్పటికి అక్కడ విభేదాలుమరిచి టీంవర్కు చేయడంతో గెలుపు తీరాలనుతాకారు. జహిరాబాద్‌లో సురేష్ శెట్కర్ తమ్ముడికారణంగా కొంతఅనిశ్చితి నెలకొన్నా అక్కడి కాంగ్రెస్ నాయకులు బిజెపికి ఎదురొడ్డి పోరాడినారు. పార్టీశ్రేణులు ఎంతో కష్టపడి పనిచేయడంవల్ల 8 సీట్లతో కాంగ్రెస్ సరిపెట్టుకోవాల్సి వచ్చింది. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యేసీటు కాంగ్రెస్‌కు దక్కడంతో నగరంలో కాంగ్రెస్‌కు ఒక ఎమ్మెల్యేసీటు దక్కినట్లయింది.

# పొడిగింపు

>> సంస్థ వద్ద వున్నాయని వారు కోర్టుకు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆమె రిమాండును పొడిగించాలని న్యాయవాదులు కోరారు. వీరి వాదనలను విన్న తరువాత కవిత రిమాండును ఈ నెల 21 వ తేదీ వరకు పొడిగిస్తూ సిబిఐ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి కావేరి బవేజ ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు జైల్లో వున్న తనకు చదువుకునేందుకు తొమ్మిది పుస్తకాలు కావాలని కవిత న్యాయమూర్తిని కోరగా అందుకు ఆయన అంగీకరిస్తూ ఈ ఏర్పాట్లు చేయాలని జైలు అధికారులను ఆదేశించారు.



ఎన్డీయె పక్షాల మద్దతు తెలిపే లేఖను రాష్ట్రపతి ముర్ముకు అందజేస్తున్న నితీశ్, చంద్రబాబు, నడ్డా, తదితరులు

# ఎన్డీయె నేతగా మోడీ ఏకగ్రీవం

>> అందచేసిన ప్రధాని మోడీ తమకు సంపూర్ణ మద్దతు ఉన్నందున ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాలనికోరారు. అనంతరం ద్రౌపది ముర్ము కూడా కొత్తప్రభుత్వం ఏర్పాటుచేయాలని ప్రధానిమోడీని ఆహ్వానించారు. దీనితో హ్యాట్రిక్ ప్రధానిగా మోడీ ప్రమాణస్వీకారం చేయబోతున్నారు. రాష్ట్రపతిని కలిసిన అనంతరం దేశాన్ని అభివృద్ధిపథంలోకి తీసుకెళతామని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తామని ప్రకటించారు. దేశ చరిత్రలో సుదీర్ఘకాలం ఎన్డీయే పాలన కొనసాగిందని, ఇదొక చరిత్రాత్మకమని అన్నారు. గత పదేళ్లప్రగతి ఒక ఎత్తు అని ముందున్న కాలంలో దేశాన్ని మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ ఉన్న దేశంగా రూపుదిద్దేందుకు సమిష్టి నిర్ణయాలతో ముందుకువెళతామని మోడీ చెప్పారు. శుక్రవారం ఉదయం పాత పార్లమెంటు భవనం సెంట్రల్ హాలులో బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా అధ్యక్షతన ఎన్డీయే పార్టీల ఎంపిల సమావేశం జరిగింది. సమావేశంలో రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ప్రధాని అభ్యర్థిగా నరేంద్రమోడీ పేరునుప్రతిపాదించారు. ఆ ప్రతిపాదనకు కేంద్ర మంత్రులు అమిత్‌షా,నితిన్‌గడ్కరీ, టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు, జనసేనాని పవన్ కళ్యాణ్, బీహార్ సీఎం నితీష్‌కుమార్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే, డిప్యూటి సిఎం అజిత్ పవార్, కుమారస్వామి,అప్నాదళ్; హిందూస్థాన్ ఆవామీ మోర్చా తదితర పార్టీల నాయకులు ప్రధాని మోడీ పేరును బలపరుస్తూ ప్రసగించారు. బిజెపి ఆధ్వర్యంలోని ఎన్డీయే కూటమికి 293 స్థానాలు లభించాయి. 543 మంది సభ్యులున్న పార్లమెంట్‌లోస్పష్టమైన మెజార్టీ సాధించడంతో కూటమి ఆధ్వర్యంలోనే మూడోసారి ప్రభుత్వం ఏర్పడుతోంది. ఎన్డీయే పార్టీల ప్రతినిధులతోపాటు బిజెపి రాష్ట్రాల ముఖ్యమంత్రులు, సీనియర్ నాయకులు పలువురు ఈసమావేశానికి హాజరయ్యారు. ఆర్థివృద్ధిని సాధించి ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా మారాలంటే మోడీలాంటి ప్రధాని అవసరమని టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు పేర్కొన్నారు. మహారాష్ట్ర సీఎం షిండే, డిప్యూటి సిఎం అజిత్‌పవార్‌లు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వానికి పూర్తికాలం అండగా ఉంటామని, మద్దతిస్తామని ప్రకటించారు.

**మోడీతోనే కొనసాగుతా...నితీశ్‌కుమార్**

బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌మాట్లాడుతూ తాను ప్రధాని మోడీతోనే కొనసాగుతానని, పూర్తి కాలం ఆయనకు మద్దతు అందిస్తామని ప్రకటించారు. తరచూ శిబిరాలుమార్చే నితీశ్‌ను పల్టు కుమార్ అని తరచూ బీహార్‌లో పిలుచుకుంటుంటారు. జనవరిలోనే ఆయన ఇండియా కూటమికి స్వస్తిచెప్పి ఎన్డీయేకు తిరిగి వచ్చేసారు. ఇండియా కూటమి దేశంకోసం చేసిందేమీ లేదంటూ ఆనాడు గ్రూపును మార్చేసారు. తాను ఇకపై నిరంతరం ప్రధాని వెంటే నడుచుకుంటానని చెప్పారు. తమ కూటమిలోకి మళ్లీవచ్చేస్తారని ఇండియా కూటమి చేస్తున్న ప్రచారానికి నితీశ్ కుమార్ తెరదించారు. తన 12 మంది జెడియు ఎంపిలతో ఇపుడు కేంద్రంలో నితీశ్‌కుమార్ కీలకం అయ్యారు. అలాగే ఎపినుంచి వచ్చిన చంద్రబాబు 16 మంది ఎంపిలతో కేంద్రానికి మద్దతిస్తున్నట్లు ప్రకటించడంతో వీరిద్దరూ ఇండియా కూటమివైపు వెళతారన్న ప్రచారానికి తెరదించినట్లయింది. అయితే వీరిద్దరూ కూడా తమతమ రాష్ట్రాల ప్రయోజనాలకోసం పనిచేస్తామని ప్రకటించారు. కేంద్రమంత్రిమండలిలో బెర్త్‌లకేటాయింపునూ వీరిద్దరూ స్పష్టతతో ఉన్నారు.

**నడ్డానివాసంలో సీనియర్ల భేటీ**

ఆదివారం సాయంత్రం ప్రధానిగా మోడీ ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు చురుకుగా సాగుతుంటే మరోపక్క కేబినెట్ కూర్పుచేర్పులపై సీనియర్లు బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపినడ్డానివాసంలో భేటీ అయ్యారు. కేంద్రమంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, అమిత్‌షా, పియూష్‌గోయల్ వంటిసీనియర్లు నడ్డానివాసంలో చర్చలుజరిపారు. వీరితోపాటు కొందరు ఎన్డీయే పక్ష నాయకులు కూడా వెళ్లారు. కేంద్ర కేబినెట్‌లో ఎన్డీయే పక్షాలకు ప్రాతినిధ్యం కేబినెట్ పదవులు, సహాయ మంత్రుల పదవులు కేటాయింపుపైనే వీరంతా చర్చలుజరిపారు. టిడిపి అధ్యక్షుడు చంద్రబాబుతో నేరుగా అధ్యక్షుడు జెపినడ్డా, మంత్రులు రాజ్‌నాథ్, అమిత్‌షాలు చర్చలుజరిపారు. మంత్రివర్గంలో టిడిపికి కేటాయించే శాఖలపై చంద్రబాబుతో నడ్డా ఇతర మంత్రులు చర్చలుజరిపినట్లు సమాచారం. కేబినెట్‌లో మంత్రిపదవులు కేటాయింపుపై ఎన్డీయే పక్షాలతో విడివిడగా బిజెపి అధ్యక్షుడు చర్చలు జరుపుతున్నారు. ప్రధానిగా మోడీప్రమాణస్వీకార కార్యక్రమంలోనే కొందరుసీనియర్ మంత్రులతో ప్రమాణంచేయిస్తారని తెలుస్తోంది. ఆలోపే మొత్తం కేబినెట్ సభ్యుల జాబితాను ప్రధాని చేతులమీదుగా రాష్ట్రపతి ద్రౌది ముర్ముకు అందచేయాలని నిర్ణయించారు.

# తుఫాన్

>> ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అఖండ విజయం సాధించిందని తెలిపారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడితో కలిసి పవన్‌కల్యాణ్ చారిత్రాత్మక విజయం సాధించారని మోడీ అన్నారు. పవన్ కల్యాణ్ వల్లే ఎపిలో భారీ విజయం లభించిందని చెప్పారు. ఎపి విజయం సామాన్యుడి ఆకాంక్షల ప్రతిరూపమని మోడీ అన్నారు. కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాలు వచ్చాయని.. అంతే త్వరగా ప్రజల విశ్వాసాన్ని కోల్పోయాయని విమర్శించారు. తమిళ నాడు కూటమికి సీట్లు రాకపోవచ్చు కానీ మున్ముందు ఏంజరగబోతుందో తెలుస్తుందన్నారు.

# కలిసి నడుస్తాం..

>> ఎన్నికల్లో ఓడిపోతారు. దేశం ఇకపై బృహత్తర ప్రణాళికలు వేసుకుని ముందుకు వెళుతుంది. మీ నేతృత్వంలో మేమంతా కలిసి పనిచేస్తాం. బీహార్‌లో పెండింగ్ పనులన్నీ పూర్తి చేస్తాం. ఎన్డీఎ పక్షాలన్ని ఏకతాటిపైకి రావడం సంతోషం. ప్రధానిగా మోడీ ప్రమాణం చేస్తున్నారు. కానీ ఇవాళ్లే ప్రమాణ స్వీకారం చేయాలని కోరుకుంటున్నా. ఎప్పుడు ప్రమాణస్వీకరం చేసినా మీతోనే నడుస్తాం అని నితీష్ పేర్కొన్నారు. పార్లమెంట్ సెంట్రల్ హాల్లో జరిగిన ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశంలో లోక్‌సభ పక్ష నేతగానరేంద్రమోడీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# సస్పెన్షన్

>>పోర్టల్ లాగిన్‌ను నిబంధనలకు విరుద్దంగా ముగ్గురు ఎఇఒలకు ఇవ్వడంతో దీనిని దుర్వినియోగ పరిచిన ఆ ముగ్గురు ఎఇఒలు పచ్చిరొట్ట విత్తనాలను బ్లాక్ మార్కెట్‌కు తరలించారని నివేదికలో ఏడీ పేర్కొన్నారు. దీంతో ఆ నలుగురిని సస్పెండ్‌చేస్తూ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.

# 'బడి బాట'

>> వీటి ఆధ్వర్యంలో అన్ని పాఠశాలలను కొత్త హంగులతో తీర్చిదిద్దుతోంది. ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్,తెలుగు మీడియంలో విద్యాబోధనతో పాటు విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, దుస్తులు,మధ్యాహ్న భోజనం అందిస్తోంది. ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఒక జత షూస్‌ను ఉచితంగా అందిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 6వ తేదీన నుంచి మొదలైన బడిబాట ఈనెల 19వ తేదీ వరకు చేపడుతారు.

# సమావేశం

>> దంతో ఈసారి నాయకత్వ మార్పు జరుగుతుందని అంచనా. పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే అధ్యక్షతన జరిగే సమావేశంలో సోనియా, రాహుల్, ప్రియాంకలతోపాటు సీనియర్ నాయకులు పిసిసి అధ్యక్షులు అందరూ పాల్గొంటారు. ఈ ఎన్నికల్లోకాంగ్రెస్ రెండో అతిపెద్దపార్టీగా అవతరించింది.

# బ్యారేజ్‌ల మరమ్మతు

>> జరుగుతున్న పనులను పరిశీలించారు. జాతీయ డ్యామ్ సేఫ్టీఅథారిటీ (ఎన్‌డిఎస్ఎ) సూచనల ప్రకారం మరమ్మత్తు పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. పార్వతి బ్యారేజీ వద్ద క్షేత్రస్థాయిలో ఆశించినంత మేరకు పనుల్లో పురోగతి కనిపించటం లేదన్నారు. అవసరమైనమేరకు అదనపు బృందాలను ఏర్పాటు చేసి పనులను వేగవంతంగా పూర్తిచేయాలని అధికారులను. నిర్మాణ సంస్థలను మంత్రి ఆదేశించారు. బ్యారేజీవద్ద జరుగుతున్న ప్రతి పనికి నిర్ధేశిత సమయాన్ని నిర్ధేశించుకోవాలని ఆసమయంలోపు పని పూర్తి అయ్యేవిదంగా ఏజెన్సీలు పనిచేయాలన్నారు. బ్యారేజీ పనులు ఎప్పటివరకు పూర్తి అవుతాయో లిఖితపూర్వకంగా షెడ్యూల్ రూపొందించి అందించాలన్నారు. సుందిళ్ల బ్యారేజీ సమీపంలోని పంప్‌హౌజ్ సంరక్షణ కోసం నిర్మిస్తున్న కరకట్టతో స్థానికులకు కలిగే నష్టాన్ని స్థానిక ఎమ్మెల్యే ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు సూచనల మేరకు అంచనాలు వేసి పరిష్కార మార్గాలను చూపిస్తూ ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటి అందించిన మధ్యంతర నివేదిక ప్రకారం రాబోయే వానాకాలంలో మూడు బ్యారేజీల సంరక్షణ కోసం పనులు చేపట్టామని వాటిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి యుద్ధ ప్రాతిపదికన పనులు జరిగేవిధంగా ఏజెన్సీలను ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించటం జరిగిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలను పరిశీలించటానికి తమ ప్రభుత్వం సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఆధ్వర్యంలో వేసిన జ్యూడిషియల్ కమీషన్ కూడ ప్రాజెక్టును సందర్శిస్తుందన్నారు. పార్వతి బ్యారేజీ వద్ద మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి జిల్లా కలెక్టర్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్‌ముజిమ్మిల్ ఖాన్, ప్రాజెక్టు ఈఎన్‌సి అనిల్‌కుమార్, ఎస్ఈ కరుణాకర్,ఈఈ సర్దార్ ఓంకార్‌సింగ్, తాహసీల్దార్ రాజయ్య, ఆర్ఐ రాజిరెడ్డి, మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమసురేష్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు శశిబూషణ్‌కాచే, అజీంఖాన్, ఎరుకల ప్రవీణ్, గోదావరిఖని ఏసిపి మడత రమేష్‌తో పాటు అధికారులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 08-06-2024, శనివారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
శు.విదియ మ.3.56,
ఆరుద్ర రా.7.41,
వర్జ్యం ఉ.8.01-9.39
దు.ఉ.5.41-7.22,
శుభ సమయం : ఉ.7.30-8.10,
సా.5.35-6.15
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది.

**వృషభం :** కుటుంబ సమస్యల నుండి బయటపడతారు. ప్రయాణాలలో లాభాలు, పొందుతారు.

**మిథునం:** కొత్త వస్తువులు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు. కీలక నిర్ణయాలలో స్వంత ఆలోచనలు తీసుకుంటారు.

**కర్కాటకం :** కుటుంబ వివాదాలు తీరి ప్రశాంతత పొందుతారు. సంఘంలో ఇతరుల విషయాలలో జోక్యం వద్దు.

**సింహం:** ఋణవత్తిడుల నుండి బయట పడతారు. వివాదాలకు దూరంగా వుండండి.

**కన్య :** వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. వ్యవహారాలలో ఎదురైన ఆటంకాలు కొంత తొలగుతాయి.

**తుల :** ఆర్థిక లావాదేవీలు ఆశాజనకంగా ఉంటాయి. నూతన ప్రయత్నాలలో విజయం సాధిస్తారు.

**వృశ్చికం:** కుటుంబసభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. వివాదాలకు దూరంగా వుండండి.

**ధనుస్సు:** విందు, వినోదాలు శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**మకరం:** ఋణాలు కొంత వరకు తీరుస్తారు. పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు.

**కుంభం:** వివాహ, ఉద్యోగ యత్నాలకు అనుకూలిస్తాయి. ప్రయాణాలు లాభిస్తాయి.

**మీనం :** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. వాహన సౌఖ్యం. దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరట చెందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

| SINGAM KUIL ORANGE FRIDAY DrawDate on:07/06/24 | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:242 | DAY - KUIL SERIES Dr No:242 |
| 1st Prize Rs.100000/- 104668 | 1st Prize Rs.100000/- 239689 |
| 2nd Prize Rs.7000/- 29706 | 2nd Prize Rs.7000/- 71975 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 12849 18153 30930 40291 62020 | 07055 11218 20118 20637 21820 |
| 70218 71943 73641 75126 84755 | 22010 53482 56036 82541 86173 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1605 2482 3894 4071 4078 4903 5608 | 1423 2324 2573 3141 3211 4414 4633 |
| 8225 8402 9184 | 7064 8241 8376 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0478 0651 1615 1868 2321 3956 3957 | 0442 1082 1535 2116 2459 4621 5767 |
| 7877 8365 9197 | 8225 8321 9138 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0248 2005 3869 4873 6424 7637 8716 | 0001 1548 2897 3742 5313 7407 9190 |
| 0430 2210 3954 4882 6635 7648 9028 | 0011 1641 3070 3760 5390 7514 9196 |
| 0511 2238 4056 5026 6762 7792 9114 | 0032 1725 3087 3860 5420 7690 9398 |
| 0531 2303 4258 5147 6880 7796 9147 | 0088 1780 3116 3980 5450 7839 9455 |
| 0600 2459 4311 5353 6904 7874 9208 | 0206 1925 3201 3990 5517 7844 9554 |
| 0790 2568 4354 5415 6906 7941 9481 | 0449 2089 3253 4056 5699 7882 9565 |
| 0833 2624 4433 5426 6935 8000 9652 | 0528 2096 3282 4465 6559 8029 9812 |
| 0860 2692 4468 5529 6999 8047 9826 | 0582 2187 3355 4723 6627 8036 9836 |
| 1154 2769 4489 5695 7280 8056 9861 | 0642 2188 3488 4797 6658 8113 9952 |
| 1218 3113 4498 5766 7427 8089 9988 | 0674 2354 3541 4897 6695 8182 9976 |
| 1299 3326 4586 5872 7435 8119 | 0716 2417 3582 5029 6747 8253 |
| 1571 3553 4600 5876 7489 8405 | 0876 2440 3623 5174 7122 8583 |
| 1945 3566 4653 5906 7542 8429 | 1298 2525 3630 5199 7216 8645 |
| 1946 3695 4761 5966 7544 8521 | 1403 2677 3681 5234 7241 8648 |
| 1963 3789 4823 6141 7618 8711 | 1433 2797 3713 5240 7264 9078 |

| ROSA DEAR GOLD FRIDAY DrawDate on:07/06/24 | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:242 | DAY - DEAR SERIES Dr No:242 |
| 1st Prize Rs.100000/- 127861 | 1st Prize Rs.100000/- 743346 |
| 2nd Prize Rs.7000/- 38130 | 2nd Prize Rs.7000/- 73726 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03609 10103 13535 18882 22213 | 30271 35769 66212 67839 71697 |
| 29321 45237 67623 70867 92722 | 74291 75201 78415 92542 97057 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1338 1896 4643 6336 7637 7989 8173 | 0294 0684 1147 1540 3782 4028 7651 |
| 8443 9550 9663 | 8838 9070 9966 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0454 1658 2104 3636 4870 5794 6493 | 0956 2100 2853 5372 6077 6452 6949 |
| 8675 8852 9125 | 7304 7936 9220 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0068 1594 2735 4791 6356 7901 8881 | 0012 1366 3803 5038 6337 8148 9414 |
| 0090 1675 2739 4811 6383 7905 8913 | 0133 1456 3810 5075 6526 8210 9481 |
| 0161 1716 2760 4847 6390 8022 9072 | 0192 1773 3856 5221 6568 8296 9523 |
| 0394 1882 2855 4915 6761 8039 9114 | 0236 2021 4005 5254 6637 8305 9569 |
| 0467 1910 3117 5215 6904 8174 9413 | 0240 2026 4042 5330 6657 8357 9620 |
| 0599 2015 3222 5326 7135 8204 9430 | 0260 2050 4261 5427 6732 8487 9682 |
| 0610 2024 3268 5400 7201 8260 9499 | 0518 2309 4264 5561 7299 8488 9720 |
| 0634 2036 3413 5403 7337 8263 9536 | 0622 2728 4689 5620 7303 8540 9755 |
| 0635 2196 3750 5449 7454 8308 9649 | 0689 2811 4721 5800 7545 8575 9791 |
| 0860 2285 4129 5611 7522 8381 9653 | 0693 2859 4723 5999 7565 8597 9884 |
| 1032 2321 4180 5645 7531 8687 | 0698 3143 4751 6070 7663 8609 |
| 1202 2426 4268 5718 7534 8697 | 0725 3151 4799 6163 7961 8625 |
| 1455 2535 4308 5892 7659 8772 | 0926 3401 4835 6238 8079 9181 |
| 1495 2608 4637 6014 7823 8800 | 1176 3467 4928 6255 8130 9345 |
| 1512 2692 4699 6019 7834 8826 | 1209 3795 4997 6269 8144 9375 |

| THANGAM VAIRAM CHARM FRIDAY DrawDate on:07/06/24 | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:242 | DAY - VAIRAM SERIES Dr No:101 |
| 1st Prize Rs.100000/- 441753 | 1st Prize Rs.50000/- 292554 |
| 2nd Prize Rs.7000/- 04308 | 2nd Prize Rs.7000/- 11954 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06883 12814 13400 14065 42760 | 05147 10064 16302 19670 39603 |
| 50648 62410 70412 70760 72762 | 63841 71802 72626 83832 91078 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0252 2547 3315 3360 4006 7256 7717 | 0242 1853 4430 4894 5968 7215 7479 |
| 7814 8363 9109 | 7857 8418 9033 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2895 3643 4116 5595 6446 7152 7429 | 0657 0786 1098 3146 3669 6481 6492 |
| 8814 9815 9885 | 6781 7969 8623 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0156 1141 2753 4180 5703 7071 8749 | 0528 2000 3177 5426 6432 8050 9135 |
| 0199 1301 2786 4237 5802 7222 8888 | 1056 2031 3711 5474 6561 8090 9210 |
| 0235 1336 2810 4354 6063 7293 8921 | 1096 2113 3829 5576 6625 8210 9273 |
| 0254 1375 2811 4480 6201 7477 9018 | 1227 2138 4027 5717 6733 8246 9371 |
| 0416 1425 3028 4504 6205 7695 9168 | 1322 2182 4182 5827 7057 8304 9484 |
| 0442 1437 3077 4508 6355 7696 9306 | 1477 2244 4196 5839 7134 8382 9587 |
| 0542 1716 3247 4593 6400 7773 9314 | 1490 2301 4201 5953 7175 8440 9600 |
| 0553 1896 3356 4742 6643 7923 9518 | 1512 2314 4559 6024 7209 8451 9854 |
| 0561 1906 3374 5191 6683 7938 9662 | 1532 2418 4605 6078 7542 8544 9900 |
| 0724 2074 3701 5228 6766 7980 9710 | 1593 2563 4612 6115 7561 8556 9946 |
| 0725 2169 3703 5284 6773 7981 | 1703 2573 4969 6196 7649 8842 |
| 0857 2328 3807 5386 6805 8035 | 1781 2642 5128 6274 7690 8962 |
| 0910 2477 4064 5522 6889 8304 | 1804 2827 5282 6350 7703 8983 |
| 0960 2705 4075 5527 6896 8362 | 1871 2933 5379 6356 7958 8992 |
| 1112 2739 4164 5624 6934 8639 | 1888 3171 5393 6415 8025 9123 |

| NALLANERAM MANI CHARM FRIDAY DrawDate on:07/06/24 | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:242 | DAY - MANI SERIES Dr No:101 |
| 1st Prize Rs.50000/- 922518 | 1st Prize Rs.50000/- 187459 |
| 2nd Prize Rs.7000/- 94327 | 2nd Prize Rs.7000/- 46639 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 27081 36296 40901 43373 54822 | 05240 13572 24971 27639 59297 |
| 75570 76002 84313 96790 97168 | 66217 75532 91324 97234 97778 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0232 3316 3404 4314 5883 6078 6097 | 1819 2115 2172 2950 3511 3869 5206 |
| 7288 8119 9062 | 6472 7758 8030 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0505 0514 3002 5145 5815 7629 7906 | 0637 1853 2057 5929 6065 7171 8139 |
| 8252 8580 9455 | 8271 8394 8836 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0067 2453 4261 5301 6788 8186 9252 | 0247 1290 2605 4592 5530 7089 9118 |
| 0071 2454 4291 5340 6837 8335 9346 | 0323 1527 2684 4776 5575 7249 9135 |
| 0157 2944 4318 5413 6849 8337 9572 | 0477 1535 2796 4811 5683 7371 9240 |
| 0544 3007 4359 5517 7131 8421 9699 | 0555 1565 2870 4832 5749 7385 9288 |
| 0830 3098 4363 5672 7427 8452 9772 | 0584 1883 3020 4848 5894 7573 9328 |
| 0911 3232 4500 5759 7523 8683 9830 | 0594 1959 3093 4870 5978 7662 9418 |
| 0939 3241 4703 5792 7536 8771 9840 | 0662 1966 3096 4873 6353 7812 9628 |
| 0965 3291 4788 5821 7540 8801 9917 | 0801 2004 3252 4879 6466 7913 9683 |
| 1285 3395 4828 5993 7564 8885 9946 | 0889 2192 3272 5103 6653 8111 9882 |
| 1453 3590 4951 6082 7618 8917 9999 | 0920 2308 3344 5145 6689 8306 9933 |
| 1547 3868 5007 6160 7825 9018 | 0934 2434 3755 5317 6701 8337 |
| 1773 3885 5066 6257 7829 9039 | 1017 2456 3841 5409 6712 8525 |
| 1795 4066 5116 6272 7894 9107 | 1170 2461 4220 5412 7064 8615 |
| 2151 4178 5193 6496 8017 9113 | 1192 2532 4331 5474 7075 8849 |
| 2342 4195 5266 6706 8033 9140 | 1241 2582 4476 5490 7076 8993 |

| KUMARAN VISHNU STORM FRIDAY DrawDate on:07/06/24 | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:242 | DAY - VISHNU SERIES Dr No:242 |
| 1st Prize Rs.50000/- 752516 | 1st Prize Rs.50000/- 165946 |
| 2nd Prize Rs.7000/- 66982 | 2nd Prize Rs.7000/- 34761 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07797 19776 20613 32579 44614 | 02524 06758 19210 22555 27745 |
| 61929 62463 86661 88202 98076 | 31404 33227 58408 59191 76404 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0296 0582 2498 3910 5028 5035 6067 | 1301 1947 3457 3988 4574 5259 5415 |
| 8966 9218 9989 | 5746 8540 9624 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0491 1306 1952 3723 5074 5467 6113 | 0886 2371 3610 5378 5634 6270 6815 |
| 6811 8593 8728 | 8661 8728 9842 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0042 1968 3402 5557 6749 8036 9207 | 0050 2513 4067 5623 7232 7829 9161 |
| 0307 2144 3676 5609 6799 8137 9252 | 0381 2851 4213 5715 7255 7988 9269 |
| 0347 2229 3718 5710 6959 8176 9328 | 0548 2987 4235 5849 7264 8098 9301 |
| 0449 2279 3781 5763 6969 8244 9549 | 0852 3093 4375 5882 7330 8278 9342 |
| 0539 2375 4331 5912 6981 8342 9640 | 0887 3137 4416 6126 7370 8314 9455 |
| 0545 2406 4345 5982 7311 8486 9702 | 1053 3258 4428 6249 7393 8438 9474 |
| 0616 2481 4518 6014 7316 8628 9817 | 1472 3270 4453 6366 7427 8531 9634 |
| 0630 2494 4634 6161 7453 8698 9926 | 1725 3391 4467 6605 7536 8681 9662 |
| 1108 2503 4694 6175 7528 8713 9933 | 1737 3400 4481 6658 7555 8682 9668 |
| 1147 2527 4750 6210 7569 8752 9988 | 1825 3408 5014 6713 7567 8819 9860 |
| 1221 2712 5145 6300 7608 8757 | 1914 3524 5023 7001 7600 8820 |
| 1225 2853 5212 6491 7629 8818 | 2093 3537 5155 7017 7602 8828 |
| 1357 2952 5275 6504 7862 8850 | 2160 3647 5198 7111 7688 8930 |
| 1365 3149 5279 6545 7880 8921 | 2396 3746 5269 7123 7705 9027 |
| 1666 3225 5510 6647 7953 9006 | 2444 3901 5557 7187 7779 9038 |

| SWARNALAXMI LION DIAMOND FRIDAY DrawDate on:07/06/24 | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:242 | DAY - LION SERIES Dr No:101 |
| 1st Prize Rs.50000/- 971214 | 1st Prize Rs.50000/- 681866 |
| 2nd Prize Rs.7000/- 93875 | 2nd Prize Rs.7000/- 46854 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14770 25348 25790 47277 58307 | 13737 24729 35959 46142 57918 |
| 58533 69208 69453 71761 82907 | 68494 79150 81232 92203 92655 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0377 1564 3903 4123 4698 6463 6851 | 0701 1702 1722 1854 2091 3222 3402 |
| 7093 9160 9245 | 5585 7881 9440 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0598 1120 4346 4818 5735 6642 6645 | 0138 0176 1526 2141 3428 5688 6530 |
| 8346 9799 9843 | 7033 7144 8795 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0001 1092 2640 4228 5904 7226 8892 | 0040 1769 3345 4542 5791 7283 9251 |
| 0113 1238 2775 4243 5995 7606 8930 | 0086 1816 3417 4602 5800 7355 9328 |
| 0190 1300 2807 4440 6017 7665 9272 | 0169 1909 3487 4606 5892 7439 9435 |
| 0251 1322 3066 4545 6048 7734 9281 | 0209 1968 3603 4861 6105 7576 9457 |
| 0393 1339 3186 4666 6049 7750 9324 | 0456 2031 3637 4967 6229 7752 9468 |
| 0419 1625 3198 4715 6077 7831 9428 | 0504 2058 3777 5047 6505 7753 9551 |
| 0582 1652 3231 4758 6220 8086 9431 | 0615 2065 3789 5107 6507 7806 9574 |
| 0861 1684 3286 4915 6315 8208 9728 | 0726 2254 3827 5118 6626 7980 9884 |
| 0880 1734 3718 4966 6490 8259 9729 | 0785 2289 3879 5166 6751 8091 9923 |
| 0983 1911 3758 5133 6528 8260 9812 | 0944 2641 3964 5267 6911 8140 9951 |
| 1002 2011 3777 5215 6920 8290 | 0993 2663 4093 5304 6931 8188 |
| 1003 2151 3900 5245 6943 8567 | 1332 2910 4313 5398 6987 8280 |
| 1006 2163 3959 5419 6988 8647 | 1359 3082 4357 5432 7021 8329 |
| 1047 2316 4088 5520 7004 8652 | 1450 3256 4462 5556 7146 8651 |
| 1090 2482 4128 5562 7009 8739 | 1453 3319 4474 5741 7150 9133 |

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

8-6-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 129 పేజీలు: 10+4 వెల: 6.50

చేప ప్రసాదం పంపిణీకి అంతా సిద్ధం 6లో

1.2 కోట్ల ఎకరాల్లో ధాన్యం ఉత్పత్తి 7లో

## ఎన్డీయె నేతగా మోడీ ఏకగ్రీవం

### రాష్ట్రపతికి మద్దతు లేఖలు అందించిన వివిధ పార్టీల నేతలు

### ప్రభుత్వం ఏర్పాటు చేయాలని మోడీకి ముర్ము ఆహ్వానం

### 9 సాయంత్రం 6 గంటలకు ప్రమాణ స్వీకారం

### పాత పార్లమెంటు భవనంలో జరిగిన సమావేశానికి హాజరైన చంద్రబాబు, పవన్ సహా ఎన్డీయె పక్ష నేతలు

**న్యూఢిల్లీ, జూన్ 7:** ఎన్డీయే కూటమి అభ్యర్థిగా మూడోసారి ప్రధానిగా నరేంద్రమోడీప్రమాణ స్వీకారంచేయనున్నారు. ఆదివారం సాయంత్రం 6 గంటలకు ఆయన ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేస్తారు. ఇందులోభాగంగానే శుక్రవారం ఎన్డీయే పార్లమెంటరీసమావేశం తర్వాత నేరుగా రాష్ట్రపతి భవన్‌కువెళ్లి ద్రౌపది మర్మును కలిసారు. ఎన్టీయే పక్షాలు తనను ఏకగ్రీవంగా పార్లమెంటరీ పార్టీ నేతగా ఎన్నుకున్న తీర్మానాన్ని అందచేసారు. ఎన్డీయే పక్షాల మద్దతు లేఖలను >>2


రాష్ట్రపతి ఇచ్చిన పత్రాన్ని చూపుతున్న ప్రధాని మోడీ


శుక్రవారం ఎన్డీఏ పార్లమెంటరీ పక్ష నేతగా ఎన్నికైన మోడీకి స్వీటు తినిపిస్తున్న రాష్ట్రపతి ముర్ము

## త్వరలోనే కేబినెట్ విస్తరణ!



### అధిష్ఠాన పెద్దలతో భేటీకి ఢిల్లీ వెళ్లిన సిఎం రేవంత్

### రాహుల్‌ను కలిసి అభినందించడానికి రాష్ట్ర నేతల క్యూ

### నామినేటెడ్ పోస్టుల భర్తీకి కూడా చర్యలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్7:** టిపిసిసి అధ్యక్షుడు, తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ఢిల్లీకి వెళ్లారు. శనివారం ఢిల్లీలో జరిగే సిడబ్ల్యూసీ సమావేశంలో ఆయన పాల్గొననున్నారు. అంతేకాకుండా ఇండియా పార్లమెంటరీ కమిటీ చైర్మన్‌గా రాహుల్‌గాంధీని ఎన్నుకోవడంతో పాటు, ఆయనను కలిసి అభినందించేందుకు సిఎం రేవంత్ రెడ్డి ముందు రోజే ఢిల్లీ వెళ్తున్నట్లు తెలిసింది. ఇదే సమయంలో కాంగ్రెస్ పెద్దలతో సిఎం సమావేశ మయ్యే అవకాశంఉన్నట్లుతెలుస్తోంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటి వరకు మంత్రివర్గ విస్తరణ జరగలేదు. తాజాగా లోక్‌సభ ఎన్నికలు ముగియడంతో ఈ అంశంపై చర్చించే అవకాశం ఉంది. అలాగే నామినేటెడ్ పోస్టుల భర్తీ,పిసిసి నూతన అధ్యక్షుడి ఎంపిక తదితర విషయాలపై చర్చిస్తారని సమాచారం. సిడబ్ల్యుసి సమావేశంలో తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ కూడా పాల్గొననున్నారు. తెలంగాణ కాంగ్రెస్ నేతలు వంశీచందర్ రెడ్డి, దామోదర రాజనర్సింహ హాజరుకానున్నారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ముగియడంతో రాష్ట్ర సర్కార్ ఇచ్చిన హామీ మేరకు పార్టీ కోసం పని చేసిన నాయకులకు నామినేటెడ్ పదవులను కట్టబెట్టే పనిలో పడింది. అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చేందుకు పార్టీ నాయకులు అవిశ్రాంతంగా పని చేశారు. అభ్యర్థుల గెలుపునకు కొంత మంది పని చేస్తే. మరికొందరు నాయకులు పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ కాంగ్రెస్ బలోపేతం కోసం పనిచేశారు. ఇంకొంత మంది శాసనసభ టిక్కెట్లు ఆశించి,నిరాశకు గురైననాయకులు కూడా ఉన్నారు. అందులో భాగంగానే రేవంత్ >>2

## పవన్ కల్యాణ్ అంటే పవనం కాదు.. తుఫాన్ - నరేంద్ర మోడీ

**న్యూఢిల్లీ, జూన్ 7:** జనసేనాని అధినేత పవన్ కల్యాణ్‌పై ప్రధాని మోడీ ప్రశంసలు కురిపించారు. పవన్‌కల్యాణ్ అంటే పవనం కాదు. ఓ తుఫాన్ అని ఆకాశానికిఎత్తారు. ఢిల్లీలోని పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లోజరిగిన ఎన్డీయే పక్షాల సమావేశంలో మోడీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ ఎపి అసెంబ్లీ >>2

## మోడీ వెంట కలిసి నడుస్తాం.. -బీహార్ సిఎం నితీశ్

**న్యూఢిలీ, జూన్ 7:** ఎన్డీయె పక్షనేతగా ప్రధాని మోడీ పేరును రాజ్‌నాథ్‌సింగ్ ప్రతిపాదించగా బీహార్‌సిఎం నితీశ్‌కుమార్, మిగతా ఎన్డీఏ పక్ష సభ్యులు మోడీని బలపరిచారు. ఈ సందర్భంగా నితీశ్ మాట్లాడుతూ ఏ సందర్భంలోనైనా మేం మీతోనే ఉంటాం. ఇండియా కూటమి నేతలు ఈసారి పొరపాటున గెలిచారు. దేశం కోసం వారేమైనా చేశారా? వారంతా వచ్చే >>2

## పట్టభద్రుల ఎమ్మెల్సీగా మల్లన్న ఘనవిజయం


మల్లన్నతో విజయోత్సాహం పంచుకుంటున్న అభిమానులు

### కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్య పోటాపోటీగా సాగిన కౌంటింగ్

### రాకేష్ ఎలిమినేషన్‌తో మల్లన్నను విజేతగా ప్రకటించిన అధికారులు

**ప్రభాతవార్త, సూర్యాపేట:** నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థుల మధ్య పోటాపోటీగా కొనసాగింది. మొదటి ప్రాధాన్యతలో నాలుగు రౌండ్లు ఓట్ల లెక్కింపు గురువారం రాత్రి వరకు కొనసాగిన సంగతి తెలిసిందే. ఏ అభ్యర్థికీ 50 శాతం ఓట్లు రాకపోవడంతో రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు ప్రారంభించారు. కాగా చివరకు బీఆర్ఎస్ అభ్యర్థి ఎలిమినేట్ అవ్వడంతో తీన్మార్ మల్లన్న గెలిచినట్లుగా అధికారులు ప్రకటించారు. మొదటి ప్రాధాన్యత ఓట్లకు సంబంధించిన నాలుగు రౌండ్లలో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు 1,22,813 ఓట్లు రాగా, బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి 1,04,248 ఓట్లు వచ్చాయి. బీజేపీ అభ్యర్థి రవీందర్ రెడ్డికి 43,313 ఓట్లు వచ్చాయి. స్వతంత్ర అభ్యర్థి అశోక్ పాలకూరికి 29,697 ఓట్లు వచ్చాయి. 3,10,189 ఓట్లు చెల్లాయి. 25,824 ఓట్లు చెల్లకుండా పోయాయి. మొదటి ప్రాధాన్యత ఓట్లకు సంబంధించి నాలుగు రౌండ్లలో తీన్మార్ మల్లన్న 18,565 >>2

## నేటి నుంచి టీచర్ల బదలీలు

**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు బదలీలు, పదోన్నతులను నేటి (శనివారం) నుంచి ప్రారంభించనున్నారు. గతంలో బదలీలు, పదోన్నతులను ప్రారంభించిన విద్యా శాఖ మధ్యలో కోర్టు కేసులు, సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రక్రియ ఆగిపోయింది. గురువారంతో సార్వత్రిక ఎన్నికల కోడ్ ముగియడంతోపాటు.. బదలీలు, పదోన్నతులపై కోర్టుల్లో ఉన్న కేసులు అనుకూలంగా తీర్పు రావడంతో ప్రక్రియను నేటి నుంచి ప్రారంభించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయంతీసుకుంది. ఇందుకుసంబంధించిన షెడ్యూల్‌ను విద్యశాఖ జారీచేసింది. మల్టీజోన్-1లో నేటి నుంచి 22 వరకు, మల్టీజోన్-2లో నేటి నుంచి 30వరకు ఉపాధ్యాయుల బదలీలు, పదోన్న తుల ప్రక్రియను పూర్తి చేయనున్నారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను విద్య శాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం శుక్రవారం జారీచేశారు. 18, 495 మందిపదోన్నతులు పొందనున్నారు. గ్రేడ్-2 హెడ్మాష్టర్లుగా763మంది, స్కూల్ అసిస్టెం ట్స్‌గా 5123మందికి, ప్రైమరీ స్కూల్ హెడ్మా ష్టర్స్‌గా 2130 మందికి, అలాగే పండిట్, పీఈటీల నుంచి స్కూల్ అసిస్టెంట్స్‌గా 10,479 మందికి కలిపి 18,495మందికి పదోన్నతులు లభించనున్నాయి.




## సరికొత్త ప్రచారంతో విద్యార్థుల 'బడి బాట'

### అమ్మ ఆదర్శ కమిటీలకే బాధ్యతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్7:** ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవైభవం తీసుకు రావడం... విద్యార్థుల నమోదు శాతం పెంచటం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం చేపట్టిందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించి నాణ్యమైన విద్యను పిల్లలకు అందించాలని తల్లిదండ్రులను ప్రభుత్వం చైతన్యవంతులను చేస్తోందని పేర్కొన్నారు. ప్రైవేటు చేరితో రూ.50 వేల నుంచి రూ.1.50 లక్షల వరకు ఖర్చవుతుందని, ఇప్పుడు ఆదా చేసిన డబ్బును మీ పిల్లల ఉన్నత చదువులకు పొదుపు చేయమంటూ సరికొత్తగా ప్రచారం చేపట్టామని వివరించారు. ఈమేరకు శుక్రవారం ముఖ్యమంత్రి కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. బడి బాట సందర్భంగా ప్రైవేటు స్కూళ్లపై మోజు తగ్గించి... ప్రభుత్వ పాఠశాలల పునర్వైభవానికి కృషి చేసేలా విస్తృత ప్రచార చేపట్టాలని, గతంలో ఎన్నడూ లేనివిధంగా తల్లిదండ్రుల్లో మార్పు తెచ్చేందుకు ప్రయత్నాలు జరగాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యాశాఖ అధికారులను, జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీచేశారు. బడిబాటలో భాగంగా ఈనెల 12న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్కూళ్లను పునఃప్రారంభించనున్నారు. రాష్ట్ర మంతటా ప్రతి పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. >>2



## లిక్కర్ కేసు కవిత రిమాండ్ పొడిగింపు

### 9 పుస్తకాలు ఇవ్వడానికి అనుమతించిన కోర్టు

**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయి తీహార్ జైల్లో వున్న బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత రిమాండును సిబిఐ ప్రత్యేక కోర్టు (రౌస్ అవెన్యూ కోర్టు) మరో మారు పొడిగించింది. కవితపై ఇడితో పాటు సిబిఐ వేరు వేరుగా కేసులు నమోదు చేయడం తెలిసిందే. ఇడి కేసులో సిబిఐ ప్రత్యేక కోర్టు జూలై మూడవ తేదీ వరకు రిమాండు విధించడం విదితమే. సిబిఐ కేసుకు సంబం ధించిన విచారణ శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా సిబిఐ దాఖలు చేసిన అనుబంధ ఛార్జిషీట్‌ను సిబిఐ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి కావేరి బవేజ పరిగణనలోకి తీసుకున్నారు.

ఈ సందర్భంగా సిబిఐ తరపు న్యాయవాదులు కోర్టులో వాదనలు వినిపిస్తూ లిక్కర్ స్కాంలో కవిత కీలక నిందితురాలని, ఆప్ నేతలకు ఆమె భారీగా ముడుపులుఇచ్చారని, ఇందుకు సంబంధించిన అన్నిఆధారాలు దర్యాప్తు >>2

## నలుగురు వ్యవసాయ అధికారుల సస్పెన్షన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్7:** పచ్చిరొట్ట విత్తనాలను బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడిన నలుగురు వ్యవసాయ అధికారులను సస్పెండ్ చేస్తూ రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ శుక్రవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలం వ్యవసాయ అధికారితో పాటు మరో ముగ్గురు వ్యవసాయ విస్తరణ అధికారులను(ఏఈఓ) సస్పెండ్ చేశారు. పచ్చి రొట్ల విత్తనాలను బ్లాక్ మార్కెట్ ద్వారా ఇతర రాష్ట్రాలకు తరలింపునకు కారణమైన తొర్రూరు మండలం వ్యవసాయాధికారి కె.సోమ కుమార్ యాదవ్, తొర్రూర్ క్లస్టర్ గ్రేడ్ 2 ఏఈఓ ఎం.జమున, అమ్మాపురం క్లస్టర్ ఎఇఒ అజ్మీరా దీపిక,హరిపిరాల ఎఇఒ సిహెచ్ అరవింద్‌లను సస్పెండ్ చేస్తూ రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ గోపి ఉత్తర్వులు జారీ చేశారు. తొర్రూర్ మండలంలో పచ్చిరొట్ట విత్తనాలు అక్రమంగా ఇతర రాష్ట్రాలకు తరలిస్తూ బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడుతున్నారని వచ్చిన వార్తలపై విచారించాల్సిందిగా మరిపెడ మండలం అసిస్టెంట్ డైరెక్టర్‌ఉ విచారణాధికారిగా వ్యవసాయ కమిషనర్ నియమించారు. దీంతో విచారణచేసిన మరిపెడ ఎఇతొర్రూరు మండలంలో పచ్చిరొట్ట విత్తనాల పంపిణీలో పెద్ద ఎత్తున అవకతవకలున్నాయని నివేదిక సమర్పించారు. తొర్రూరు మండల వ్యవసాయాధికారి కె.సోమ కుమార్‌యాదవ్‌కు చెందిన ఓఎస్ఎస్‌డిఎస్ >>2


శుక్రవారం సమీక్ష సమావేశంలో డిప్యూటీ సిఎం భట్టి, మంత్రి పొన్నం

## ప్రతినెల ఆరోగ్యశ్రీ చెల్లింపులు

### రాష్ట్రంలో ఆదాయం పెంపు మార్గాలపై డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క సమీక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి , హైదరాబాద్,జూన్7:** తెలంగాణ రాష్ట్రంలో ఆదాయం పెంచే మార్గాలు అన్వేషించాలని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో వివిధ శాఖల సమీక్ష సమావేశం ఆయన నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఆర్థిక,రెవెన్యూ, ఎక్సైజ్,రవాణా, ఆరోగ్యశ్రీ విభాగాల పనితీరును సమీక్షించారు. ఈ సమావేశంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. సమీక్షలో భాగంగా గత 2 ఆర్థిక సంవత్సరాల ప్రగతిని సమీక్షించారు. ఆ తర్వాత బడ్జెట్ అంచనాలకు అనుగుణంగా 2 ఆర్థిక సంవత్సరంలోని మొదటి 2 నెలలు కనబరిచిన పనితీరును సమీక్షించి వివిధ శాఖల్లో పనితీరు మెరుగుపరచుకోవడానికి యాంత్రాంగాన్ని సిద్ధం చేసుకుని ఎటువంటి లీకేజీలు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్ని శాఖల అధికారులను ఆయన ఆదేశించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాన్ని పటిష్టపరిచి బడ్జెట్ అంచనాలను అందుకోవాలని ఆయన తెలిపారు. ఆదాయం పెంచుకునేందుకు వాణిజ్య పన్నుల శాఖలో వేసిన కమిటీ పనితీరును డిప్యూటీ సిఎం అడిగి తెలుసు >>2

## త్వరితగతిన బ్యారేజ్‌ల మరమ్మతు

### ఎన్‌డిఎస్‌ఎ సూచనల మేరకు సాగుతున్న పనులు

### పార్వతి బ్యారేజ్ వద్ద తనిఖీలు జరిపిన మంత్రి ఉత్తమ్


శుక్రవారం పార్వతి బ్యారేజీ వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తదితరులు

**మంథని - ప్రభాతవార్త:** గత ప్రభుత్వం లక్షకోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయినా ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించి ఏలాంటి మరమ్మత్తులు చేయకపోవటంతో కాళేశ్వరం ప్రాజెక్టులోని మూడు బ్యారేజ్‌ల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారిందని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే కాళేశ్వరం ప్రాజెక్టుపై జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటి సూచనలమేరకు బ్యారేజ్ పనులను పునరుద్ధరించటం జరుగుతుందని రాష్ట్ర నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మంథని మండలంలోని సిరిపురం గ్రామం వద్ద నిర్మించిన పార్వతి బ్యారేజీని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన బ్యారేజీ వద్ద >>2

## నేడు సిడబ్ల్యుసి సమావేశం

**న్యూఢిల్లీ, జూన్ 7:** సార్వత్రిక ఎన్నికలనంతరం వెలువడిన ఫలితాలను సమీక్షించుకునేందుకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ శనివారం సమావేశం అవుతోంది. పార్టీ కేంద్ర కార్యాలయంలో ఉదయం 11 గంటలకు ఈ సమావేశం జరుగుతుందని పార్టీ ప్రముఖులందరికీ వర్తమానాలు వెళ్లాయి. 2014, 2019 రెండింటిలోను ప్రతిపక్ష హోదా కోల్పోయిన కాంగ్రెస్ ఈసారి 99 సీట్లను గెలుచుకుని ప్రతిపక్ష హోదాను సాధించింది. ఈ వర్కింగ్ కమిటీ సమావేశంలో లోక్‌సభలో పార్టీప్రతిపక్ష నాయకుడి ఎంపికను కూడా చర్చిస్తారు. 2019లో లోక్‌సభా పక్ష నాయకుడిగా వ్యవహరించిన ఆధిర్ రంజన్ చౌదరి ఓటమి చెంద >>2

వార్త

సక్రమ మార్గంలో చేసిన పని ఏదైనా సత్ఫలితాలను ఇవ్వకుండా ఉండదు.

-సర్‌జె రొనాల్డ్స్

# విద్యావ్యాపారం!

నాడు ఎంతో పవిత్రంగా భావించి ఆరాధించి పూజించిన విద్య రానురాను అంగడి సరుకుగా మారిపోతున్నది. విద్యనేకాదు విద్యార్థులతో సహా ఏకంగావిద్యాసంస్థలను అమ్ముకునే దురదృష్టపు రోజులు దాపురించాయి. బాలబాలికలకు పుస్తకాల బరువు, తల్లిదండ్రులకు ధనభారం మోయలేనంతగా పెరిగిపోతున్నది. విద్యాశాఖ అసమర్థతకు నిదర్శనంగా విద్యావ్యాపారం తెలుగు రాష్ట్రాల్లోనేకాదు ఆమాటకొస్తే దేశవ్యాప్తంగా మూడుపువ్వులు, ఆరు కాయలుగా వర్ధిల్లుతున్నది. రోజురోజుకు ప్రైవేట్ రంగంలో విద్యావ్యాపారం విస్తరించి వెర్రితలలు వేస్తున్నది. లాభసాటిగా ఉన్న ఈ వ్యాపారంలో గతంలో ఇతర వ్యాపారాలు చేసేవారు, కాంట్రాక్టర్లు, అన్నింటికంటే ముఖ్యంగా రాజకీయనాయకులు నేరుగా భాగస్వాములవుతున్నారు. వాస్తవంగా చూస్తే ఒకనాడు ప్రభుత్వ పాఠశాలలే తప్ప ప్రైవేట్ బడులు లేవు. ఎక్కడో పట్టణాల్లో, నగరాల్లో నడిచేవి. వాటిలో కూడా వ్యాపార ధోరణులు కన్పించేవి కావు. లాభనష్టాలతో సంబంధం లేకుండా కేవలం సేవాదృక్పథంతో ఆ విద్యాసంస్థలు సేవలు అందించేవి. నిర్వాహకులు సామాజిక బాధ్యతగా భావించి బడులు నడిపేవారు. అందువల్ల ఆనాడు ప్రైవేట్ పాఠశాలలను అరికట్టే అవసరం లేకుండాపోయింది. అందుకే చట్టాల అవసరం తలెత్తలేదు. ప్రభుత్వరంగంలో కూడా అంతోఇంతో పటిష్టంగా నడిచేవి. కానీ పరిస్థితులు మారిపోయాయి. పాలకుల అసమర్థత, అరకొర నిధులు, అవినీతి, వీటన్నింటిని మించి రాజకీయ జోక్యంతో విద్య నానాటికీ దిగజారిపోతున్నది. రాబోయే రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందనే ఆందోళన వ్యక్తమవుతున్నది. బీదాబిక్కి జనం కూడా నాణ్యమైన విద్య ప్రైవేట్ పాఠశాలల్లో దొరుకుతుందనే నమ్మకంతో ఆవైపే మొగ్గుచూపుతున్నారు. ఏమాత్రం ఆర్థిక వసతి లేనివారు మరోదారి లేక విధిలేని పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలల బాటపడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పరిస్థితి ఆందోళనకరంగానే ఉంది. కనీస మౌలిక వసతులు లేవు. కేంద్ర విద్యాశాఖ ఇటీవల విడుదల చేసిన నివేదిక ప్రకారం భారతదేశంలో పధ్నాలుగు లక్షల ఎనభైతొమ్మిదివేల పాఠశాలల్లో ఇరవైఆరున్నర కోట్ల మంది చదువుకుంటున్నారు. అధికశాతం పాఠశాలలు రకరకాల సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. పన్నెండువేలకుపైగా ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు లేవని అధికారికంగానే కేంద్రప్రభుత్వం ఆ మధ్యరాజ్యసభలో వెల్లడించింది. ఐదులక్షలకుపైగా పాఠశాలల్లో మంచినీటి వసతి సైతం కరవైంది. విద్యాహక్కు ప్రాజెక్టులో భాగంగా ప్రభుత్వరంగ సంస్థలు ప్రభుత్వపాఠశాలల్లో మరుగుదొడ్లు నిర్మించామని చెబుతున్నా అవి వినియోగంలో లేవని భారత్ కంప్ట్రోలర్ ఆడిటర్ జనరల్ (కాగ్)నివేదిక స్పష్టంచేసింది. ఇలాంటి కారణాలతో ఎందరో ముఖ్యంగా బాలికలు చదువుకు మధ్యలోనే మంగళం పాడుతున్నారని అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఇక దీనినిఆసరాగా చేసుకొని ప్రైవేట్ విద్యావ్యాపారం విస్తరించిపోతున్నది. ఫీజుల వసూళ్లకు అదుపేలేకుండాపోతున్నది. ప్రస్తుతం ఇంటర్మీడియేట్ రెండేళ్లకు ఐదు నుంచి ఇరవై లక్షల వరకు వసూలు చేస్తున్నారంటే పరిస్థితి ఏస్థాయికి చేరిందో అర్థం చేసుకోవచ్చు. ఇక ఎల్‌కెజి నుండి రకరకాల పేర్లతో లక్షలాది రూపాయలు వసూలుచేస్తున్నారు. అయినా ఈదుర్మార్గపు వ్యాపారానికి అడ్డు కట్టవేయలేకపోతున్నారు. ప్రభుత్వాలు ఏమిచేయడంలేదని చెప్పడంలేదు. ప్రభుత్వ పథకాలు ఆశయాలు కాగితాల వరకు బాగానే ఉంటున్నాయి. ఆచరణకు వచ్చేసరికి అసలు సమస్యలే కారణమవుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో పరిశీలించినా యేటా వేలాదికోట్ల రూపాయలు వెచ్చిస్తున్నారు. అన్నిపాఠశాలల్లో కలిపి ఒకటో తరగతిలో దాదాపు నలభై లక్షల మందికిపైగా చేరుతున్నారు. వీరిలో యాభై శాతం కూడా ఇంటర్మీడియేట్ దాటి డిగ్రీస్థాయికి చేరుకోలేకపోతున్నారు. రకరకాల కారణాలతో ప్రాథమిక విద్యాస్థాయిలోనే చదువుకు స్వస్తిచెప్పిన లక్షలాది మంది బాలబాలికలున్నారు. దీనికితోడు మొన్న కరోనా రక్కసి సృష్టించిన బీభత్సంతో బడిబాటవదిలిపెట్టినవారు దేశవ్యాప్తంగా లక్షల్లోనేఉన్నారు. ప్రభుత్వాలు బడిబాట అంటూ మళ్లీపాఠశాలల్లో చేర్చేందుకు ఎన్ని ప్రోత్సాహకాలు ప్రకటించి ప్రయత్నం చేస్తున్నా ఆశించిన మేరకు ఫలితాలు రావడంలేదు. మౌలిక వసతుల విషయంలోనేకాదు విద్యాబోధనకు అవసరమైన అర్హతకలిగిన ఉపాధ్యాయులు లేరనేచెప్పొచ్చు. తెలంగాణ రాష్ట్రం వరకు పరిశీలించినా పదివేలకుపైగా ఉపాధ్యాయపోస్టులు ఖాళీగా ఉన్నట్లుఅంచనా. ఈ ఖాళీని దృష్టిలో ఉంచుకొని తాత్కాలికంగా బోధనా సిబ్బందిని నియమించినా లక్ష్యానికి చేరుకోలేకపోతున్నారు. ఏడున్నర దశాబ్దాలు గడిచిపోయినా అందరికి విద్య అందించాలనే లక్ష్యం కనుచూపు మేరలో సాధించే అవకాశాలు కన్పించడం లేదు. దేశాభివృద్ధికే కాదు. మానవ జాతి అభ్యున్నతికి విద్య పునాది అనేది నిర్వివాదాంశం. ఆరేళ్లనుంచి పధ్నాలుగేళ్ల బాలబాలికలందరికి ఉచితవిద్య అందించాలనే కార్యక్రమం పదేళ్లలో పూర్తిచేయాలని స్వాతంత్ర్యం రాగానే పెద్దలు సంకల్పించారు. ఆ సంకల్పం కాగితాల్లోనే కన్నుమూసింది. కానీ ఆశించిన ఫలితాలు చేకూరలేదు. ఇప్పటికైనా పాలకులుకళ్లుతెరవాలి. బాల బాలికలను భావిపౌరులుగా తీర్చిదిద్దాల్సిన విద్యావ్యవస్థ ను ఇంతటి దారుణ పరిస్థితుల్లోకి నెట్టడం సమంజసం కాదు. మారిన పరిస్థితులకు అనుగుణంగా చట్టాలు రూపొందించాలి. జీవనానికి ఉపయోగపడే విధంగా విద్యావిధానానికి రూపకల్పనచేయాలి. ఈ విద్యావ్యాపారాన్ని ఆపక పోతే భవిష్యత్‌లో ఎలాంటి విపత్కర పరిణామాలు చోటుచేసుకుంటాయో ఊహిస్తేనే భయాందోళనలు కలుగుతాయి. కొత్తచట్టం సంగతి అటుంచి ఉన్న చట్టాలను త్రికరణశుద్ధిగా అమలుకు కృషి జరగాలి.

> కీర్తి అత్తరులాంటిది. పైపైన చల్లుకోవాలే కానీ తాగుతూ కూచోకూడదు.



హరివంశ రాయ్ బచన్

> గతంలోని వైఫల్యాలు భవిష్యత్తులో విజయాలకు మార్గం సుగమం చేస్తాయి.



లోవెల్

## ప్రజావాక్కు



### భక్తులకు సౌకర్యాలు కల్పించాలి

ఇటీవల కాలంలో ప్రఖ్యాత ఆధ్యాత్మిక క్షేత్రం తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం వారుకల్పిస్తున్న సౌకర్యాలపై తీవ్ర అసంతృప్తి నెలకొంది. ముఖ్యంగా భక్తులు ఎంతో పవిత్రంగా స్వీకరించే అన్నప్రసాదాల విషయంలో నాణ్యతా ప్రమాణాలు లోపించాయంటూ తరచూ భక్తులు ఆందోళనవ్యక్తం చేస్తున్నారు. చాలామంది భక్తులుకొండలపైగల ప్రైవేట్ హోటళ్లను ఆశ్రయిస్తూ అధిక ధరలు చెల్లిస్తూ భోజనాలు చేసే పరిస్థితి నెలకొంది. తిరుమల కొండపై భక్తుల రద్దీకి సరిపడా వసతిగదులు లభించడంలేదు. సామాన్య భక్తులకు సంతృప్తి దర్శనం కల్పించడంలో టిటిడి యంత్రాంగం పూర్తిగా విఫలమవుతోంది.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

### ఆశలన్నీ కొత్త ప్రభుత్వంపై

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం తక్షణం ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం ప్రకటించి పాలనలో తగు మార్పులు చేయవలసిన అవసరం ఉంది. అర్హులకే సంక్షేమ పథకాలు ఇవ్వాలి. తల్లికి వందనం పథకాన్ని ప్రభుత్వ పాఠశాలలకి పిల్లలని పంపే నిరుపేద తల్లిదండ్రులకు మాత్రమే వర్తింపచేయాలి. వాలంటీర్ వ్యవస్థ రద్దు చేసి సచివాలయ సిబ్బందిని పూర్తిస్థాయిలోఉపయోగించాలి. మహిళలకి ఉచితప్రయాణపథకం కోసంప్రత్యేక చర్యలుతీసుకోకపోతే గందరగోళం ఏర్పడే అవకాశం ఉంది. జిపిఎస్ బిల్లును రద్దు చేయాలి. ముఖ్యంగా సిపిఎస్ అంశం కేంద్రప్రభుత్వపిఎఫ్ఆర్‌డిఎ చట్ట పరిధి లో ఉంది. కనుక రద్దు అసాధ్యం. పాత పెన్షన్‌తో ఆర్థిక సంక్షోభం ఏర్పడే పరిస్థితి ఉంది. ఇవి కాకుండా నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణకు జీవ వైవిధ్య రక్షణకు వ్యాధుల నివారణకు కొత్త ప్రభుత్వ ప్రాధాన్యత ఇవ్వాలి.

-బి.సురేష్, అరసవల్లి, శ్రీకాకుళంజిల్లా

### ఆపరేషన్ కావేరి

సూడాన్ నియంత పాలకుడు బషీర్ కిందపని చేసిన బర్హాన్, దాగ్లోలు కలిసి సగం నియంత ప్రభుత్వం సగం పౌర ప్రభుత్వం పేరుతో ప్రభుత్వాన్ని ఫామ్ చేసింది. ఇద్దరునాయకులు ఒకరికిఒకరు భయంతోఅంతర్ యుద్ధంతో మొదలైన ఈ సంక్షోభంలో భారతీయ విద్యార్థులను కాపాడుకోవడానికి భారత్ ఆపరేషన్ కావేరి చేపట్టింది.

-భారత అవినాష్, జనగామ

### కూటమి కుంపటి కాకూడదు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ కూటమిగా ఏర్పడి అఖండమైన విజయాన్ని సాధించాయి. ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఓటర్లకు తమ ప్రతినిధులను ఎన్నుకునే ఒకఅవకాశం వస్తుంది. పార్టీలపరంగా వ్యక్తిగత విధానాల పరంగా ఆ ఐదేళ్లలో అధికారంలో ఉన్నవాళ్లు ఏం చేయాలనుకుంటే అది చేస్తారు. దానికి తగినట్లు ప్రభుత్వ ఉద్యోగులను తమ వద్దకు రప్పించుకుంటారు. వాళ్లచే పనులు చేయిస్తారు. చంద్రబాబు నాయుడు గారికి కేంద్రంలో చక్రం తిప్పే అవకాశం మరోసారి వచ్చింది. వారి ఆశ, ఆశయం కూడా అమరావతిని ఒకఅద్భుతంగా నిర్మించాలని. అందులో అనుమానంఏమీ లేదు. ఇప్పటికైనా మించిపోయింది లేదు. అమరావతి నిర్మాణంపైనే ఆయన పూర్తి దృష్టి పెట్టాలి. నూతనంగా ఏర్ప డిన కూటమి కుంపటి కాకుండా ఉండాలి.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

### టోల్‌ఛార్జీల భారం

దేశ ప్రజానీకంపై మరోమారు టోల్‌ఛార్జీ భారం పడనున్నదని, వచ్చే జులై నెల నుండి ప్రస్తుత ధరలపై ఐదు నుండి ఏడు శాతం పెరగనున్నాయన్న వార్తలు ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. 1997లోకిలోమీటర్లకురూ.1.50పైసలు మాత్రమే వసూలు చేస్తామని కాంట్రాక్టర్లతో ఒప్పందం చేసుకున్న కేంద్రం జాతీయ రహదారుల విభాగం ఇప్పుడు కిలోమీటరుకు లారీకి అయితే ఆరు నుండి ఎనిమిది రూపాయల వరకూ వసూలు చేస్తోంది. ఈ భారం అంతా కూడా నిత్యావసర ధరల రూపంలో ప్రజానీకంపైనే అంతిమంగా పడుతోంది. టోల్‌గేట్‌కు టోల్‌గేట్‌కు మధ్య నియమిత దూరం ఉండాలనే నిబంధనను అధికారులు పాటించడం లేదు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ప్రజాస్వామ్యస్ఫూర్తి లోపించిన జగన్!

ఎన్నికల్లో ఓటమిని ఎవరైనా హుందాగా స్వీకరించాలి. కానీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాను మంచిచేసినా లబ్ధి పొందిన వారు ఓట్లేయలేదని ప్రజలను నిందించడం ఆయనలో పరివర్తన రాలేదన్నది స్పష్టమవుతున్నది. ఇలాంటి వారు రాజకీయాలకు అనర్హులు అనిచెప్పాలి. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు న్యాయమూర్తులపై నిందలు మోపడం, అధికారులను, రాజకీయ ప్రత్యర్థులను అధికార దుర్వినియోగంతో వేధించడం చూశాం. చేసిన తప్పులకు మూల్యం చెల్లించుకోక తప్పదు..

-గరిమెళ్ల రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# సంక్షోభంలో యువజనుల సంక్షేమం!

*దేశప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత పరిస్థితి మరింత దారుణంగా ఉన్నది. చదివిన చదువులకు తగ్గట్టుగా ఉపాధి దొరక్కపోయినా జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకు నోచుకోని దుర్భర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. డిగ్రీ, పోస్టుగ్రాడ్యుయేషన్ పూర్తిచేసి గ్రామాల్లో రోజువారీ వ్యవసాయ కూలీకి వెళ్లలేక, ఒకవేళ పరిస్థితుల ప్రభావంతో విధిలేని పరిస్థితుల్లో కూలీకివెళ్లినా అలవాటులేని కష్టం చేయలేక దేశవ్యాప్తంగా కోట్లాది మంది యువతీయువకులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. పనిచేసే శక్తి ఉంది. ఉన్నంతలో కొద్దోగొప్పో మేధాశక్తి ఉంది. కష్టపడి పనిచేయాలనే ఉత్సాహం ఉంది. సంఘంలో తమకోస్థానం కల్పించుకోవాలనే తపన ఉంది. ఏ ఆధారం లేక నిరుత్సాహంగా అర్థాకలితో అసంతృప్తితో అల్లాడిపోతున్నారు.*

ఒక్క మాట

**దామెర్ల సాయిబాబా**

ధర్మాధర్మాలు తెలియవని కాదు. ఒకటి వంటబట్టడం లేదు. మరొకటి వదిలిపెట్టడం లేదు అన్నట్లుగా ఉంది యువత విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు. దేశంలో కోట్లాది మంది యువతీయువకులు నిరాశానిస్పృహలతో నీరసించిపోతున్నారనేది ప్రజలకు తెలియందికాదు. వారిలో నూతనోత్సాహాన్ని నింపి జీవితం పట్ల ఆశలురేకెత్తించి కార్యోన్ముఖులను చేసేందుకు తీసుకోవాల్సిన చర్యల గూర్చి కూడా పాలకపెద్దలకు తెలియందికాదు. కానీ ఆవైపు అడుగులు వేయరు. ప్రతి విషయంలోనూ రాజకీయంగా ఎలా లాభపడాలనే ఆలోచనతోనే నిర్దిష్టమైన చర్యలు తీసుకోలేకపోతున్నారు. అందుకే ఈ సమస్య యేడాదియేడాదికి పెరిగిపోతున్నది. రాజకీయ నాయకులు ఎప్పుడూ రాబోయే ఎన్నికల గూర్చి ఆలోచిస్తే రాజనీతిజ్ఞులు భావితరాల భవిష్యత్ గురించి మథనపడుతుంటారు. ఆధునిక, అధునాతన ప్రపంచంలో కాలాన్ని మించిన వేగంతో శాస్త్ర, సాంకేతిక రంగాలు పురోగమిస్తున్నాయి. ఆధునిక మానవుడు అపూర్వమైన మేధాసంపత్తిని ఎంచుకొని శక్తియుక్తులు, ప్రతిభా సామర్థ్యాలతో విశ్వాంతరాళంపై సాధిస్తున్న విజయాల వెనుక యువశక్తిపాత్ర అత్యంత కీలకం. నవభారత నిర్మాణానికి ఉద్యమించి దేశకీర్తిప్రతిష్టలను ఇనుమడింప చేయవలసిన పవిత్ర బాధ్యత యువజన భుజస్కంధాలపై ఉందని, సమాజాన్ని ముందుకు నడిపేది, కొత్త మార్పులకు, జాతి వికాసానికి చేతులుకలిపి దోహదం చేసేది యువజనులేననే విషయం తెలియందికాదు. కానీ కాగితాలపై కలాల విన్యాసాలతో సిద్ధించేవి కావనే విషయం కూడా పాలకపెద్దలకు తెలియందికాదు. మారిన కాలానుగుణ పరిస్థితుల దృష్ట్యా ముఖ్యంగా విద్యావిధానంలో మార్పు చేయాల్సిన అవసరం ఉందని ఏనాటి నుంచో మేధావులు చెప్తున్నా ఆ కోణంలో చర్యలు చేపట్టలేకపోతున్నారు. చాలా మంది విషయంలో చదివే చదువులకు, జీవనోపాధికి సంబంధం లేకుండాపోతున్నది. ఒకే చోట నీరు నిలిచిపోతే పాచిపడుతుంది. ఎలాంటి మార్పులు చేర్పులకు నోచుకోని పాఠ్యపుస్తకాలు, బోధన ఆ దుస్థితికే చేరుతుందనే విషయం ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. మూడు సంవత్సరాలకు ఒకసారి అయినా సిలబస్‌ను సమగ్రంగా సంస్కరించాలని జాతీయ విజ్ఞాన సంఘం ప్రతిపాదనలను పట్టించుకున్నవారే లేరు. ఈ పరిస్థితి రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తున్నది. ఇంజినీరింగ్ విద్యను అభ్యసించిన విద్యార్థులు ఎందరో హోంగార్డు, పోలీసు ఉద్యోగాలకు, అంతకంటేతక్కువస్థాయి ఉద్యోగాలకు వెళ్లుతున్నారు. ఒకరిద్దరు కాదు. వేల సంఖ్యలో ఈ నియామక పరీక్షలకు హాజరయ్యేందుకు సంసిద్ధమవుతున్నారు. ఇప్పటికే కొందరు ఇంజినీరింగ్ పట్టభద్రులతోసహా పోస్టు గ్రాడ్యుయేషన్ చేసిన వారు కూడా ఈ ఉద్యోగానికి ఎగబడుతున్నారు. ఆ చిన్నపాటి కొలువులకు కూడా లక్షలు ఖర్చుపెట్టేందుకు కూడా సిద్ధమవుతున్నారంటే అర్థం చేసుకోవచ్చు. దళారుల చేతిలో మోసపోయినవారెందరో ఉన్నారు.

ప్రభుత్వ ఉద్యోగం అనేది ఒక బంగారు కొలువుగా మారిపోయింది. ఆ ఉద్యోగంలో చేరితే ఆ కుటుంబానికి ఆరోగ్యం, ఆర్థిక సెక్యూరిటీ లభిస్తుందనే ఆశలు పెరిగిపోయాయి. ఇటీవల తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వం ఆ దిశలో అడుగులు వేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. ఇప్పటికే గ్రామాల్లో ఉన్న యువత పట్టణాలకు చేరుకొని కోచింగ్ సెంటర్ల బాటపడుతున్నారు. లక్షలాది రూపాయలు వ్యయం చేస్తున్నారు. దీన్ని సొమ్ము చేసుకునేందుకు కొన్ని కోచింగ్ సెంటర్లు తమ శక్తి కొలదీ ప్రయత్నాలు చేస్తున్నారు. పరీక్షలు ఎంతఆలస్యమైతే ఆ కోచింగ్ సెంటర్లకు అంత లక్ష్మీప్రసన్నం ఉంటుంది. ఏది ఏమైనా ఎలాంటి అవకతవకలు లేకుండా దళారులకు అవకాశం లేకుండా ఈ ఉద్యోగుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేసేందుకు పాలకులు శతవిధాల ప్రయత్నం చేస్తున్నారు. గతంలో కూడా చేశారు. కానీ శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు దళారులు ఏదోఒక రూపంలో ఎక్కడోఒక చోట చొచ్చుకుపోయేందుకు ప్రయత్నం చేయకమానరు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా ప్రభుత్వపరిధిలో ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసినంతమాత్రాన ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరకదు. ఒక్క తెలంగాణలోనేకాదు. అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ ఆమాటకొస్తే దేశవ్యాప్తంగా కోట్లాదిమంది యువతీ యువకులు జీవనోపాధి కోసం రోడ్లపై ఎదురుచూస్తున్నారు. వీరందరికి అటు కేంద్రప్రభుత్వం కానీ, ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు కానీ ఉద్యోగాలు కల్పించడమనేది సాధ్యమయ్యే పనికూడా కాదు. అలా కోరుకోవడం కూడా ఏమాత్రం సమంజసం కాదు. యువత భవిష్యత్ గూర్చి పెద్దపెద్ద ప్రకటనలు ఇచ్చే నేతలుఆచరణకు వచ్చేసరికి మొండిచేతులు చూపుతున్నారు. యువతే జాతి పురోగతికి మూలాధారం. నేటి బాలలు, యువకులే రేపటి దేశభవిత నిర్ణేతలు. యువజన శక్తులే దేశాభివృద్ధికి బాటలంటూ ఉపన్యాసాలు ఇస్తూ దేశవ్యాప్తంగా యువజన సంక్షేమం కోసం స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు లక్షలాది కోట్ల రూపాయల ప్రజాధనం వెచ్చించారు, వెచ్చిస్తున్నారు. అయినా ఆశించిన ఫలితాలు కన్పించడంలేదు. యువజనుల్లో రోజురోజుకు నిరుత్సాహం పెరిగిపోతున్నది. యువజనులే కాదు. ఉన్నత చదువులు అభ్యసించిన యువతీయువకులు కూడా నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు. చివరకు దేశప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత పరిస్థితి మరింత దారుణంగా ఉన్నది. చదివిన చదువులకు తగ్గట్టుగా ఉపాధి దొరక్కపోయినా జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకు నోచుకోని దుర్భర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. డిగ్రీ, పోస్టుగ్రాడ్యుయేషన్ పూర్తిచేసి గ్రామాల్లో రోజువారీ వ్యవసాయ కూలీకి వెళ్లలేక, ఒకవేళ పరిస్థితుల ప్రభావంతో విధిలేని పరిస్థితుల్లో కూలీకివెళ్లినా అలవాటులేని కష్టం చేయలేక దేశవ్యాప్తంగా కోట్లాది మంది యువతీయువకులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. పనిచేసే శక్తి ఉంది. ఉన్నంత లో కొద్దోగొప్పో మేధాశక్తి ఉంది. కష్టపడి పనిచేయాలనే ఉత్సాహం ఉంది. సంఘంలో తమకోస్థానం కల్పించుకోవాలనే తపన ఉంది. ఏ ఆధారం లేక నిరుత్సాహంగా అర్థాకలితో అసంతృప్తితో అల్లాడిపోతున్నారు. ఇక పోతే మెడికల్ ఇంజినీరింగ్ చేసిన మెరికల్లాంటి యువతీ యువకులు విదేశాలకు వెళ్లిపోతున్నారు. లక్షలాది రూపాయల ఈ దేశ ప్రజల ధనంతో ఇక్కడ చదువుకున్నామన్న విషయం వారికి కూడా తెలుసు. ఇక్కడి ప్రజల డబ్బుతో చదివి, ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందించాల్సిన యువతరం ఏదోరకంగా విదేశాలకు వెళ్లి తమ విజ్ఞానాన్నిమరింత పెంపొందించుకుని అక్కడి ప్రజలకు సేవలు అందించడానికి ఆరాటపడుతున్నారు. ఇలా విదేశాలకు వెళ్తున్నవారిలో భారత దేశం అగ్రస్థానంలో ఉందని చెప్పొచ్చు. 2022-23లో దేశదేశాల నుంచి అమెరికాకు వెళ్లిన విద్యార్థుల సంఖ్య పదిలక్షలు దాటిపోయింది. అందులో భారత్ నుంచి వెళ్లినవారే ఇరవైఆరు శాతం మందికిపైగా ఉన్నట్లు గణాంకాలే వెల్లడిస్తున్నాయి. అమెరికా విశ్వవిద్యాలయాల్లో చేరుతున్న విదేశీ విద్యార్థుల్లో అగ్రస్థానం చైనాదే అయినా గత మూడేళ్లుగా అక్కడ నుంచి తగ్గుముఖం పట్టాయి. భారత్ నుంచి వెళ్లేవారి సంఖ్య రానురాను పెరిగిపోతున్నది. ఈ మధ్య అమెరికా వీసాలలో సడలింపులు చేయడంతో హైదరాబాద్ కేంద్రం నుండే రోజూ వెయ్యి, పన్నెండువందల మంది వీసాల కొరకు కౌన్సిలేట్‌కు హాజరవుతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే 2025 సంవత్సరం నాటికి ఈసంఖ్య ఇరవై లక్షలమందికిపైగా చేరుకోవచ్చని అంచనా వేస్తున్నారు. ఇక స్వయం ఉపాధి పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాలు, వెచ్చి స్తున్న నిధులు ఆశించిన లక్ష్యానికి చేరుకోలేకపోతున్నాయి. అందుకు లబ్ధిదారుల ఎంపికలో జరుగుతున్న అవకతవకలు, రాజకీయ జోక్యం కారణాలుగా చెప్పొచ్చు. ఇదంతా లేత మనస్సులపై చెరగని ముద్రవేస్తున్నాయి. సమాజంపై ప్రేమ, అభిమానం ఉన్న యువతీయువకులే పగా, ద్వేషంతో రగలిపోతున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కళ్లు తెరవాలి. యువతీ యువకుల్లో ఆత్మవిశ్వాసం పెంచాలి. సంక్షేమ కార్యక్రమాల్లో ఉద్యోగాల నియామకాల్లో త్రికరణ శుద్ధిగా అవినీతి, అవకతవకలకు అవకాశం లేకుండా వ్యవహరించగలిగితే కొంత మేరకైనా లక్ష్యం సాధించే అవకాశాలు ఉంటాయి. ●

# సముద్ర కాలుష్యాన్ని నివారించాలి

**రామ కిష్టయ్య సంగన భట్ల**

మానవ జీవితం నీటితో ముడిపడి ఉన్నది. ప్రపంచం మొత్తం మహాసముద్రాల బలం మీదనే ఉందని మనకు ఇప్పటికే తెలుసు. భూమిలో 70శాతం మహాసముద్రాలున్నాయి. మహా సముద్రాలు మన జీవితాన్ని మాత్రమే కాకుండా మొత్తం భూమి, పర్యావరణాన్ని కూడా ప్రభావితం చేస్తాయి. భూమిపై లభించే మొత్తం నీటిలో 97శాతం మహాసముద్రాలలో ఉంది. మనం ఊపిరిపీల్చుకోవాల్సిన ఆక్సిజన్లో 70 శాతం మహాసముద్రాల ద్వారా ఉత్పత్తి అవుతుంది. జీవుల శరీరంలో 70-80 శాతం నీరే ఉంటుంది. సముద్ర సంపదను తన ఆర్థిక ప్రగతికి పునాదిగా మార్చుకున్నాడు మనిషి. నేడు ఒక అంచనా ప్రకారం జనాభాలో 25శాతం సముద్రతీర ప్రాంతాలలోనే నివసిస్తున్నారు. నీరులేనిది జీవుల మనుగడ ఉండదు. ఏ ప్రాణీ బతకదు. సాగర జీవసంపద విశేషమైనది. సాగరంలో దొరికే జీవ సంపదలో ప్రధాన స్థానం చేపలదే. తరువాత తాబేళ్లు, తిమింగళాలు, సీల్సు, మున్నగునవి. సముద్రతీరాన్ని ఆధారంగా చేసుకొని లభించే పక్షిజాతి అనేకం. ఇవికాకకోరల్స్, ముత్యాలనిచ్చే ఆల్చిప్పలు మున్నగునవి. సముద్రంలో పనికిరాని పదార్థం లేదు. సముద్రాలలో గ్యాస్ లభిస్తుంది. ప్రపంచ సముద్ర దినోత్సవం ప్రతియేటా జూన్ 8న ప్రపంచవ్యాప్తంగా నిర్వహించబడుతుంది. సముద్ర రక్షణ గురించి ప్రజల్లో అవగాహన పెంచడంకోసం ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. 1992లో బ్రెజిల్‌లోని రియోడి జనీరోలో ధరిత్రి సదస్సు జరిగింది. ఆసందర్భంగా సముద్రాల మీద అవగాహన పెంచాలని నిర్ణయించారు. నాటివరకు తుఫాన్‌లను మాత్రమే చూసిన తీర ప్రజలకు 2005లో వచ్చిన సునామీ, అది సృష్టించిన బీభత్సం తర్వాత ఇక సాగర దినోత్సవం ద్వారా సముద్రాల మీద ప్రజల ఆలోచనలను మార్చాల్సిన అవసరం ఉందని తీర్మానించుకున్నారు. 2008లో ఐక్యరాజ్య సమితి చేసిన తీర్మానం ద్వారా 2009 నుండి ప్రపంచ సాగర దినోత్సవ నిర్వహణ ప్రారంభమైంది. ప్రపంచసముద్ర దినోత్సవం మహాసముద్రాలు సంబంధిత విషయాలు, ఆహార భద్రత, జీవవైవిధ్యం, పర్యావరణ సమతుల్యత, సముద్ర వనరులు వినియోగం, వాతావరణ మార్పు మొదలైన వాటి ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడానికి ప్రజలకు అవగాహన కల్పిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ వాణిజ్యంలో 80 శాతం ప్రజలకు, సమాజానికి అంతర్జాతీయ షిప్పింగ్ ఉపయోగపడుతుంది. మహా సముద్రాలైనా, సముద్రాలైనా వాటికుండే ప్రత్యక్ష లక్షణం నిరంతర చలనం. మానవుడు సముద్రాలను చాలా చక్కగా ఉపయోగిస్తాడు. నీటి ఉపరితలంవైపు పదివేల నౌకలు ప్రయాణిస్తాయి. సైనికజలాంతర్గాములు నీటి కింద ఉన్నాయి. ప్రతిరోజూ వేలాది టన్నుల చేపలను లోతుల నుండి తీసి, సముద్రపు అడుగుభాగంనుండి చమురు బయటకపంపుతారు. వ్యవసాయ క్షేత్రాలకు శుద్ధిచేయడానికి ఉపయోగించే రసాయనాలు, సమీపంలోని విశ్రాంతి గృహాలనుండి మురుగునీరు, చమురు ఉత్పత్తులు క్రమంగా సముద్రాలలోకి వస్తున్నాయి. ఇవన్నీ చేపల మరణానికి, నీటి రసాయన కూర్పులో స్థానిక మార్పులు, ఇతర అవాంఛనీయ పరిణామాలకు దారితీస్తుంది. సముద్రాలకు జరిగే ప్రధాన నష్టం కాలుష్యం. అనేక నగరాల గుండా వెళుతున్న నీరు కాలువలు, నదుల ద్వారా అదనపు కాలుష్యంతో సముద్రాలలో కలుస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల క్యూబిక్ మీటర్ల రసాయనాలు, ఇతర ద్రవవ్యర్థాలు సముద్రాలలో చేరుతున్నాయి. మానవుని చర్యలవల్లనే కాలుష్యం అధికమై భూతాపం పెరిగి ధృవాలలోని మంచు కరిగిపోతుందని సముద్రమట్టం పెరుగుతుందని గమనించి, మానవుడు మేల్కొనక తప్పదు. ●

# సవాల్ విసిరిన ఇండియా కూటమి

**డాక్టర్ తిరునహరి శేషు**

పద్దెనిమిదోవ లోక్‌సభ ఎన్నికల ఫలితాలు బిజెపిని ఒకింత ఆశ్చర్యానికి గురిచేసి ఉంటాయి. ఫలితాలు వెలువడిన తరువాత బిజెపి అధినాయకత్వం కొంత ఆందోళనకు గురైనట్లుగా కనిపించింది. ఔర్ ఏక్‌బార్ మోడీ చార్‌సౌ పార్ నినాదంతో ఎన్నికల బరిలోకి దిగిన బిజెపి మెజార్టీకి కావలసిన 272 లోక్‌సభ స్థానాలకు కూడా చేరుకోలేక 240 వద్దనే ఆగిపోవడంతో ఫలితాలు బిజెపిని ఆలోచనలో పడవేసినాయి. గత రెండు లోక్‌సభ ఎన్నికలలో బిజెపి సొంతంగా ఒంటరిగా ప్రభుత్వ ఏర్పాటుకు కావలసిన సంఖ్యా బలాన్ని సాధించింది. కానీ ప్రస్తుతం వెలువడిన లోక్‌సభ ఎన్నికల ఫలితాలలో బిజెపి మెజార్టీకి కావలసిన 32 లోక్‌సభ స్థానాలు వెనుకబడటం వలన ప్రభుత్వ ఏర్పాటుకి ఎన్డీయే పక్షాలపై ఆధారపడవలసిన అవసరం ఏర్పడింది. మరోవైపు అండర్ డాగ్‌గా ఎన్నికల బరిలోకి దిగినఇండియా కూటమి అద్భుత ఫలితాలను సాధించడంతో దేశ రాజకీయాలలో ఒక దశాబ్దం తరువాత బిజెపికి ఒక బలమైన రాజకీయ చాలెంజ్ ఎదురు కాబోతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇండియా కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు కావలసిన మెజార్టీని సాధించలేకపోయినా అనూహ్య ఫలితాలు సాధించి తమ బలాన్ని గణనీయంగా పెంచుకుందనే చెప్పాలి. ఇండియా కూటమిలోని 26 పార్టీలలో 20 పార్టీలు లోక్‌సభ స్థానాలు సాధించగలిగాయి. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాది పార్టీ 36లోక్‌సభ స్థానాలలో జయకేతనం ఎగురవేయడంతో ఇండియా కూటమి బలం పెద్దఎత్తున పెరగడమే కాదు లోక్‌సభలో బిజెపి కాంగ్రెస్ తరువాత మూడవ అతిపెద్ద పార్టీగా సమాజ్‌వాది పార్టీ ఎదిగింది. సమాజ్‌వాది పార్టీ ఇండియా కూటమిని అధికారంలోకి తీసుకురాలేకపోయినా లోక్‌సభ ఎన్నికల ఫలితాలలో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలబడిందనే చెప్పాలి. ఇండియా కూటమిలోని తృణమూల్ కాంగ్రెస్, ద్రవిడ మున్నేట్ర కజగం ఉద్ధవ్ థాక్రే శివసేన, శరద్‌పవార్ నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీతోపాటు బీహార్‌లో రాష్ట్రీయ జనతాదళ్ కూడా బలం పెంచుకొని ఉంటే ఇండియా కూటమి అధికారానికి చేరువయ్యేది కానీ ఆర్‌జెడి, ఆమ్ ఆద్మీపార్టీలు మెరుగైన ఫలితాలు సాధించలేకపోవడం కాంగ్రెస్ తాను అధికారంలో ఉన్న కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్, తెలంగాణలో పూర్తి ఫలితాలు రాబట్టలేకపోవడం వలన 232 లోక్‌సభ స్థానాలు గెలిచి ఇండియా కూటమి అధికారానికి చెరువకాలేకపోయింది. ఇండియా కూటమి ప్రభుత్వ ఏర్పాటుకి కావలసిన మెజార్టీని సాధించలేకపోయినా బిజెపిని దెబ్బతీసిందనే చెప్పాలి. ఎన్నికలకు ముందు అధికారం బిజెపిదే అనే అంచనాల నుండి బిజెపిని మెజార్టీ సాధించకుండా ఇండియా కూటమి అడ్డుకట్టవేయగలిగింది. న్యాయపత్ర లాంటి బలమైన మేనిఫెస్టోతోపాటు బిజెపి మూడవసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తారు. రిజర్వేషన్ రద్దుచేస్తారనే ప్రచారాన్ని విస్తృతంగా ఇండియా కూటమి ప్రజల్లోకి తీసుకుపోవడంతో పాటు పెరిగిపోతున్న నిరు




ద్యోగం ద్రవ్యోల్బణం రైతు సమస్యలు, ఉద్యమాలు బిజెపి విజయ అవకాశాల్ని దెబ్బతీశాయి. రాహుల్‌గాంధీ ప్రియాంక గాంధీలు దేశవ్యాప్తంగా ప్రచారం చేయడం కూడా కాంగ్రెస్ పార్టీకి కలిసి వచ్చింది. అలాగే అఖిలేష్ యాదవ్ పిడిఎ (పిచాడ్, దళిత్, అల్పసంఖ్యాక)ప్రచారం కూడా ఉత్తరప్రదేశ్‌లో ఇండియా కూటమి 43లోక్‌సభ స్థానాలలో గెలవటానికి ఉపయోగపడిందనే చెప్పాలి. ధృవ్ రాఠీలాంటి వాళ్ల సామాజిక మాధ్యమాలలో మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేసిన ప్రచారం కూడా ఇండియా కూటమికి బాగా కలిసి వచ్చిందనే చెప్పాలి. చావు తప్పి కన్ను లొట్టబోయిన చందంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వ ఏర్పాటుకి కావలసిన మెజార్టీని సాధించింది. కానీ బిజెపి తనకి బలం ఉన్న ఉత్తరాదిలో బలహీనపడి దక్షిణాదిలో బలం పెంచుకుందనే చెప్పాలి. దక్షిణాదిలో బిజెపి 2019లోక్‌సభ ఎన్నికలలో 29 లోక్‌సభ స్థానాలలో విజయంసాధిస్తే ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల ఫలితాలలో కూడా 29 లోక్‌సభ స్థానాలనే గెలిచింది. కానీ ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి, జనసేనతో కర్ణాటకలో జనతాదళ్ సెక్యులర్ లాంటి భాగస్వామ్య పక్షాలతో కలిసి మొత్తం దక్షిణాదిలో 49 లోక్‌సభ స్థానాలలో భారతీయ జనతాపార్టీ గెలవగలిగింది. కాబట్టి ఎన్డీయే కూటమికి దక్షిణాదిలో బలం పెరగడంతో ప్రభుత్వఏర్పాటుకు కావలసిన మెజార్టీని సాధించగలిగింది. కేంద్రంలో ఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయాలన్నా ప్రాంతీయ పార్టీల మద్దతు కీలకంగా మారింది. బిజెపి మూడోసారి కేంద్రంలో అధికారం చేపట్టాలంటే తెలుగుదేశం గెలిచిన 16 లోక్‌సభ స్థానాలు జెడి(యు) గెలిచిన 12 లోక్‌సభ స్థానాలు ఏక్‌నాథ్‌షిండే శివసేన పార్టీ గెలిచిన 7 లోక్‌సభ స్థానాలు, ఎల్‌జెపి (పాశ్వాన్) గెలిచిన ఐదు లోక్‌సభ స్థానాలు కీలకం కాబోతున్నాయి. అయితే ఈ నాలుగు పార్టీలు ప్రస్తుతానికి ఎన్డీయే కూటమిలో భాగస్వామ్యపక్షాలుగానే ఉన్నాయి. ఈ నాలుగు పార్టీల మద్దతుతో మెజార్టీకి కావలసిన 272స్థానాలకి బిజెపి చేరుకోగలుగుతుంది. ఎన్డీయే కూటమిలో 38 పార్టీలుంటే 14పార్టీలు మాత్రమే లోక్‌సభ సీట్లను సాధించగలిగాయి. ఎన్డీయే కూటమి మొత్తం బలం 292 లోక్‌సభ స్థానాలు మాత్రమే అయితే ఎన్డీయే బలం నుండి తెలుగుదేశం, జెడియు శివసేన, లోక్‌జనశక్తి పాశ్వన్ పార్టీలు గెలిచిన 40 లోక్‌సభ స్థానాలను మినహాయిస్తే ఎన్డీయే బలం 252లోక్‌సభ స్థానాలకు మాత్రమే పరిమితమవుతుంది. కాబట్టి ప్రభుత్వ ఏర్పాటులో ఈనాలుగు ప్రాంతీయ పార్టీలదే కీలకపాత్ర. గత రెండు లోక్‌సభఎన్నికలలో లోక్‌సభలో కాంగ్రెస్‌పార్టీ ప్రతిపక్ష హోదాని కూడా సాధించలేకపోయింది. కానీ ప్రస్తుతం వెలువడిన ఫలితాలలోకాంగ్రెస్ ప్రతిపక్ష హోదాని సాధించడమే కాదు ఇండియా కూటమి 232లోక్‌సభ స్థానాలతో బలమైన పక్షంగా లోక్‌సభలో కొలువుదీరబోతుంది. గత దశాబ్దకాలంగా మోడీ ప్రభుత్వం అనేక వివాదాస్పద నిర్ణయాలు ఏకపక్షంగా తీసుకుందనే ఆరోపణలున్న నేపథ్యంలో లోక్‌సభలో బలమైన విపక్షం ఏర్పాటు కావడం ఆహ్వానించదగిన పరిణామమే. రాబోయే రోజులలో వివాదా స్పద అంశాలపై దేశ సమస్యలపై కూడా లోక్‌సభలో అర్థ వంతమైన చర్చలు జరగడానికి అవకాశం ఉంటుందనే అభి ప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ లోక్‌సభ ఎన్నికల ఫలితాలతో దేశ రాజకీయాలలో కీలకమార్పులు చోటు చేసుకోబోతున్నాయి. రెండు బలమైన పక్షాలు కూటములు రాజకీయాల కోసం కాకుండా దేశంకోసం పనిచేస్తే దేశందశాబ్దాలుగా ఎదుర్కొంటున్న సమస్యలకి కొంత మేరకైనా పరిష్కారం దొరికే అవకాశాలు లేకపోలేదు. కేంద్రంలో ఎవరు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినా దేశం కోసం ప్రజల ఆకాంక్షల మేరకు పనిచేయాలి. ●

## నీటిపారుదల శాఖ సలహాదారుగా

### ఆదిత్యనాథ్‌దాస్ నియామకం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 7:** మాజీ ఐఏఎస్ అధికారి ఆదిత్యనాథ్ దాస్‌ను తెలంగాణ ప్రభుత్వ సలహాదారుగా నియమితులయ్యారు. ఆయన నీటిపారుదల శాఖకు సలహాదారుగా విధులు నిర్వహిస్తారు. ఈ మేరకు శుక్రవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి.

## లోకేష్‌కు అభినందనల వెల్లువ



శుక్రవారం నారా లోకేష్‌కు జ్ఞాపిక అందజేసి అభినందనలు తెలిపిన ప్రముఖ హీరో నిఖిల్

**అమరావతి, జూన్7, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్‌ను శుక్రవారం పలువురు నూతన ఎమ్మెల్యేలు, ఎంపిలు, పార్టీ ముఖ్య నేతలు మర్యాదపూర్వకంగా కలిసి ఎన్నికల్లో విజయం సాధించటం పట్ల శుభాకాంక్షలు తెలిపారు. అంతేకాకుండా పలువురు బిజెపి నేతలు, సినీ రంగ ప్రముఖులు లోకేష్‌కు అభినందనలు ఎతలిపారు. భారీ మెజారిటీలతో గెలిచిన ఎమ్మెల్యేలు, ఎన్నికల్లో ఎంతో కష్టపడి పనిచేసినప నాయకులు, కార్యకర్తలను లోకేష్ ఈసందర్భంగా అభినందించారు. సినీ నిర్మాత బండ్ల గణేష్, హీరో నిఖిల్ లోకేష్‌ను కలిసి అభి నందనలు తెలిపారు. కాగా ఉండవల్లిలోని నివాసంలో లోకేష్‌ను శుక్రవారం నాడు 2వేల మంది కార్యకర్తలు ఆయన్ని కలిసి ఫొటోలు దిగారు.

## ఎపిలో రాజ్యాంగ వ్యవస్థలు కుప్పకూలిపోయాయి

### వైఎస్ జగన్

**విజయవాడ,జూన్7,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో రాజ్యాంగ వ్యవస్థలు కుప్పకూలిపోయాయని వైకాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు,అపదర్మ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆరోపించారు. ఎక్స్(పూర్వపు ట్వీటరు)లో ఆయన ట్వీట్ చేస్తూ చంద్రబాబు రాజకీయ కక్షసాధింపులతో ప్రజాస్వామ్యానికే పెనుముప్పు వచ్చిందన్నారు.టీడీపీ యథేచ్ఛదాడులతో అటవిక పరిస్థితులు తలెత్తాయని ఆయన పేర్కొన్నారు. యంత్రాంగం మొత్తం నిర్వీర్యం అయిపోయిందని ఆరోపించారు వైకాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపైనా ఉన్మాదంతో దాడులు చేస్తున్నారన్నారు.పార్టీ నుంచి పోటీ చేసిన అభ్యర్దులకు రక్షణే లేకుండా పోయిందని అంటూ వల్లభనేని వంశీ,కొడాలి నాని,దేవినేని అవినాష్ ఇళ్ళపై టీడీపీ కార్యకర్తల దాడిని పరోక్షంగా ప్రస్తావించారు.ఉన్నత చదువులకు కేంద్రాలైన యూనివర్శిటీల్లో ఆచార్యులపై దౌర్జన్యాలకు దిగి వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు,ఎస్వీ విశ్వ విద్యాలయం ఉపసంచాలకులు శ్రీకాంత్‌రెడ్డి మీద పలువురు నిరసనకు దిగిన అంశాన్ని పరోక్షంగా ప్రస్తావించారు. గడిచిన ఐదేళ్ళలో పాలనా సంస్కరణలు,పేదలకు ఆదుకునే కార్యక్రమాలతో దేశంలో రాష్ట్రానికి వచ్చిన పేరు ప్రఖ్యాతలన్నింటికి దెబ్బతీసి కేవలం మూడురోజుల్లోనే హింసాయుత రాష్ట్రంగా మార్చారని ఆయన అన్నారు .ప్రజాస్వామ్యానికి,పౌరస్వేచ్ఛకు తీవ్ర భంగం వాటిల్లుతొందనానరు.హింసాయుత ఘటనల్లో బాధితులైన పార్టీ కార్యకర్తలకు, నా అన్నదమ్ములకు,నా అక్క చెల్లెమ్మలకు వైకాంగ్రెస్ పార్టీ తోడుగా నిలుస్తుందని భరోసా ఇస్తున్నామని వైఎస్ జగన్ పేర్కొన్నారు.

# పోలీసు శాఖలో కీలక పోస్టుల భర్తీకి కసరత్తు

## ఎన్నికల కోడ్ ముగియడంతో కార్యనిర్వహణ చర్యలు మొదలు

**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన కోడ్ ముగియడంతో పోలీసు శాఖలో ఖాళీగా వున్న కీలక పోస్టుల భర్తీపై మరో సారి ఉన్నతాధికారులు కసరత్తులు చేబట్టారు. పార్లమెంట్ ఎన్నికలకు ముందు ఎన్నికల నిబంధనల మేరకు జరిగిన కొందరు సీనియర్ ఐపిఎస్ అధికారుల బదిలీల కారణంగా డిఐజి, ఐజి, అదనపు డిజిల పోస్టులు అనేకం భర్తీ కాకుండా వుండిపోయాయి. ఈ కారణంగా డిఐజి, ఐజి, అదనపు డిజి స్థాయి అధికారులు నిర్వహించాల్సి న కొన్ని పోస్టులలను ఎస్‌పి స్థాయి అధికారులే నిర్వహించసాగారు. పార్లమెంట్ ఎన్నికల వేళ ఈ స్థాయి పోస్టులు ఖాళీగా వుండడం మంచిది కాదనే భావన వచ్చినా ఎన్నికల కమిషన్‌తో గొడవలు ఎందుకనే భావనతో సర్కారు అప్పట్లో మిన్నకుండిందనే వార్తలు వచ్చాయి. ఇప్పుడు ఎన్నికల కోడ్ ముగియడంతో ఖాళీగా వున్న పోస్టు ల భర్తీపై సర్కారు దృష్టి సారించిందని తెలుస్తోంది. ఈ మేరకు ఉన్నతాధికారులు కసరత్తులు చేబట్టారని తెలిసింది. ఇక ఖాళీగా వున్న పోస్టులను ఒకసారి పరిశీలిస్తే డిజి స్థాయిలో కీలకంగా వున్న విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం డిజిగా పనిచేసిన రాజీవ్ రతన్ మూడు నెలల క్రితం చనిపోవడంతో ఆ పోస్టును ఇంకా భర్తీ చేయలేదు. ఇక్కడ వుండే ఎస్‌పి స్థాయి అధికారినే ఇంఛార్జిగా వుంచారు. దీని తరువాత డిజిపి కార్యాలయంలో కీలకంగా వుండే మహిళా భద్రతా విభాగం, కొత్తగా ఏర్పాటైన సైబర్ సెక్యూరిటీ బ్యూరో విభాగాలకు అదనపు డిజి స్థాయి అధికారులు బాస్‌లుగా వుండాల్సి వున్నా ఈ పోస్టులు ఖాళీగా వుండడంతో సిఐడి బాస్‌గా వున్న శిఖా గోయల్ ఈ రెండింటికి ఇంఛార్జిగా వున్నారు. అంతకు ముందు మల్టీ జోన్ 1, 2 ఐజి పోస్టులు కూడా చాలా కాలం పాటు ఖాళీగా వుండగా ఎన్నికలకు ముందు వీటిని భర్తీ చేశారు. ఇక హైదరాబాద్ పోలీసు విభాగంలో ట్రాఫిక్, క్రైం అండ్ సిట్, స్పెషల్ బ్రాంచి విభాగాలకు అదనపు పోలీసు కమిషనర్ల పోస్టులు ఖాళీగా వున్నా యి. ఈ మూడు పోస్టులను పలుమార్లు డిఐజి లేదా ఐజి స్థాయి అధికారులను నియమించడం జరుగుతోంది. ఇంతకు ముందు ట్రాఫిక్ విభాగం అదనపు పోలీసు కమి షనర్‌గా పనిచేసిన విశ్వప్రసాద్ ఎన్నికల సమయంలో డిజిపి కార్యాలయానికి బదిలీ అయ్యారు. క్రైం అండ్ సిట్ విభాగం అదనపు పోలీసు కమిషనర్‌గా పనిచేసిన రంగ నాథ్‌ను మల్టీ జోన్ వన్ ఐజిగా నియమించారు. స్పెషల్ బ్రాంచి జాయింట్ కమిషనర్‌గా రెండేళ్ల నుంచే సరైన నియామకాలు జరగలేదు.

ఎన్నికల వేళ డిసిపి స్థాయిలో వున్న జోయల్ డేవిస్‌ను డిఐజి పదోన్నతి రాబోతోందని చెబుతూ నియమించారు. అయితే ఆయన ఇక్కడకు వచ్చిన వారం రోజుల్లోపే సైబరాబాద్ ట్రాఫిక్ విభాగం జాయింట్ సిపిగా బదిలీ అయ్యారు. దీంతో ఈ మూడు పోస్టులను ప్రస్తుతం డిసిపి స్థాయి అధికారులే ఇంఛార్జిలుగా పర్యవేక్షిస్తున్నారు. సిటీ ట్రాఫిక్‌లో గతంలో ఇద్దరు డిసిపిలు వుండగా మారిన పరిస్థితుల్లో ఈ సంఖ్యను మూడుకు పెంచారు. హైదరాబాద్ మహా నగరంలో ట్రాఫిక్ గజిబిజి గురించి అందరికి తెలిసిందే. ఈ నేపథ్యంలో నే ఈ విభాగానికి 22 ఏళ్ల క్రితమే ఐజి స్థాయి అధికారిని బాస్‌గా నియమించారు. అంతకు ముందు ఈ విభాగం డిసిపి ఆధ్వర్యంలో పనిచేసేది. అయితే ఈ విభాగ ంలో అదనపు పోలీసు కమిషనర్ పోస్టు నాలుగు నెలలకు పైగా ఖాళీగా వుండడంతో అనేక సమస్యలు అటకెక్కాయి.

ఇక క్రైం అండ్ సిట్ కూడా సిటీ పోలీసు విభాగ ంలో ఎంతో కీలకమైనది. ఈ విభాగం కూడా గతంలో డిసిపి స్థాయి అధికారి అజమాయిషీ చేసేవారు. ఆ తరువాత మారిన పరిస్థితుల్లో డిఐజి స్థాయి, అనంతరం ఐ జి స్థాయికి ఈ విభాగాన్ని పెంచారు. ఈ విభాగంలో ఖాళీగా వున్న అదనపు పోలీసు కమిషనర్ పోస్టు నాలుగు నెలలకు పైగా ఖాళీగా వుంది. ఈ విభాగంలో ఒకప్పు డు ఒక డిసిపి వుండేవారు. ప్రస్తుతం ఇద్దరు డిసిపిలు వున్నారు. సాధారణ నేరాలకు ఒక డిసిపి, సైబర్ నేరాలు, మహిళా భద్రతకు సంబంధించి మరో డిసిపి వున్నా రు. స్పెషల్ బ్రాంచి సిటీ పోలీసు విభాగంలో ఎంతో కీలకమైనది. ఈ పోస్టుకు రెండేళ్ల నుంచే సరైన నియామకాలు లేవు. ప్రస్తుతం పశ్చిమ మండల డిసిపి విజయ్ కుమార్ ఇంఛార్జిగా వున్నారు. హైదరాబాద్‌కు సంబంధించి ట్రాఫిక్, క్రైం అండ్ సిట్, స్పెషల్ బ్రాంచి విభాగాలకు అదనపు సిపి, జాయింట్ సిపి పోస్టులను వెంటనే భర్తీ చేయాల్సి న అవసరం వుంది. ఇదే సమయంలో శాంతి భద్రతలు, ట్రాఫిక్ విభాగాల్లో డిసిపిలను పూర్తిస్థాయిలో నియమించాల్సి వుంది. ఈ విభాగాల్లో నియమి తులవుతున్న డిసిపిలు ఒకటి రెండు నెలలకు మించి పనిచేయకుండానే బదిలీ అవుతుండడంతో క్షేత్రస్థాయిలో దీని ప్రభావం కనబడుతోంది. ఇక రాచకొండ, సైబరాబా ద్ కమిషనరేట్లలో జాయింట్ సిపి, డిసిపి స్థాయి పోస్టులు కొన్ని ఖాళీగా వున్నాయి. వీటిని కూడా వెంటనే భర్తీ చేయాల్సి వుంది. ఎన్నికల వేళ పలు జిల్లాలకు హ డావిడిగా జరిగిన నియామకాలను సమీక్షించి వాటిని సరిచేయాల్సి వుంది. దీంతో పాటు ఎసిబి, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, ఇంటెలిజెన్స్ విభాగాలలోని ఖాళీ లను కూడా భర్తీ చేయాల్సి వుంది. వీటిపై ఉన్నతాధికారులు కసరత్తులు చేబట్టినట్లు తెలిసింది,

### శివధర్ రెడ్డి, కొత్తకోటలకు డిజి హోదాకు సర్కారు ఒకే

ఇదిలావుండగా రాష్ట్రంలో ఖాళీగా వున్న రెండు డిజి పోస్టులను నిఘా విభాగం అదనపు డిజి శివధర్ రెడ్డి, సిటీ పోలీసు కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డిలకు ఇవ్వాలని సర్కారు నిర్ణయించినట్లుగా తెలిసింది. వీరిద్దరు 1994 బ్యాచ్ ఐపిఎస్ అధికారులు. 1991 బ్యాచ్ అధికారి, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టర్‌గా పని చేసిన రాజీవ్ రతన్ ఇటీవల చనిపోవడం తెలిసిందే. ఆయన డిజి హోదాలో వుండే వారు. ఆయన మరణించడంతో ఆ పోస్టు ఖాళీగా వుంది,

ఇక తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో డైరక్టర్ సందీప్ శాండిల్య గత నెలలో పదవీ విరమణ చేశారు. ఆయన కూడా డిజి హోదా కలిగిన అధికారి. ఈ పోస్టు మరో అధికారికి ఇచ్చే వీలు ంది. సందీప్ శాండిల్యాకు పదవి పొడిగింపు ఇచ్చి అదే పోస్టులో నియమించినా ఎక్స్ కేడర్‌లో కొనసాగేలా ఉత్తర్వులు వెలువడడం గమనార్హం. దీంతో రాష్ట్రంలో ఖా ళీగా వున్న రెండు డిజి స్థాయి పోస్టులకు శివధర్ రెడ్డి, కొత్తకోట శ్రీనివాస్ రెడ్డిలకు లభించే వీలుంది.

# పర్యాటకుల సంఖ్యతో ఆదాయం గణనీయంగా పెంచాలి

## తారామతి బారాదరిలో మంత్రి జూపల్లి ఆకస్మిక తనిఖీ



**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త :** ప్రపంచ పర్యాటకులను ఆకర్శించడమే లక్ష్యంగా ఆదా యాన్ని గణనీయంగా పెంచాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నా రు. భవిష్యత్‌లో గోల్కొండ ఫెస్టివల్ నిర్వహిం చడానికి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. శుక్రవారం మంత్రి జూపల్లి గోల్కొండ సమీపంలోని హరిత తారామతి బారాదరి రిస్టార్ట్‌లో ఆకస్మిక తనిఖీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా హరిత హోటల్ గదులు, రెస్టారెంట్, పుష్పాంజలి హంపి థియేటర్, ఆడిటోరియం, స్విమ్మింగ్ పూల్‌ను పరిశీలిం చారు. హరిత రిసార్ట్ నిర్వహణ లోపాలపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రవేశం దగ్గర గుంతలు పడ్డాయనీ వెంటనే వాటి మరమ్మత్తులు చేపట్టాలని చెత్త చెదారాన్ని తొలగించి ఆహ్లాదకర వాతావరణం ఉండేలా పనులు వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

అనంతరం మంత్రి జూపల్లి మాట్లాడుతూ తారామతి బారాదరి ప్రైమ్ లొకేషన్‌లో ఉన్నప్పటికీ అనుకున్న స్థాయిలో ఆదాయం రావడం లేదనీ, దీనికి నిర్వహణలోపమే కారణమని పేర్కొన్నారు. రిసార్ట్‌కు ఆదాయం సరిగా లేదనీ, గతంలో పట్టించుకునే వారే లేదనీ, వివిధ స్థాయిల్లో సరైన నిర్ణయాలు తీసుకోని కారణంగా పర్యాటక శాఖ పరిధిలోని హరిత రిసార్ట్ నిర్వహణ లోపభూయిష్టంగా తయారైందన్నారు. ఎన్నికల కోడ్ కారణంగా పరాక్యట, ఎక్సైజ్, సాంస్కృతిక శాఖలపై సమీక్షలు చేయలేక పోయామనీ, ఇప్పటి నుంచి కఠిన నిర్ణయాలు తీసుకుంటామనీ, ప్రభుత్వ సంస్థలను సైతం ప్రైవేట్‌తో పోటీ పడే విధంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. ఆహ్లాదకర వాతావరణం ఉండేలా హరిత హోటల్స్‌ను తీర్చిదిద్దుతామని మూడు నాలుగు నెలల్లో వాటి రూపురేఖలు మారుస్తామని వివరించారు. ఈ సమావేశంలో పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రమేశ్ నాయుడు, జీఎం ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షలకు 897 కేంద్రాలు ఏర్పాటు

## 31 జిల్లాల్లో పరీక్షా కేంద్రాలు.. 10 గంటలకే గేట్లు మూసివేత

**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** రాష్ట్రం ఏర్పడిన తరువాత నిర్వహిస్తున్న గ్రూప్-1 పరీక్షకి సంబంధించిన ప్రిలిమ్స్ పరీక్షను రేపు(ఆదివారం) రాష్ట్ర వ్యాప్తంగా 31 జిల్లాల్లో నిర్వహిస్తున్నట్టు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్‌సీ) కార్యదర్శి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకి 4.03 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. వారి కోసం రాష్ట్ర వ్యాప్తంగా 897 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. పరీక్ష కేంద్రాల గేట్లను ఉదయం 10 గంటలకే మూసి వేయనున్నట్టు తెలిపారు. ఉదయం 10.30 గంటల నుంచి పరీక్ష ప్రారంభం అవుతుంది. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. పరీక్ష కేంద్రంలోనికి ఎటువంటి ఎలాక్ట్రానిక్ వస్తువులను అనుమతించరని ప్రకటిం చారు. హాల్‌టికెట్‌పై మూడు నెలల క్రితం దిగిన లేటెస్ట్ ఫోటోను అతికించుకొని రావాలని.. అది లేకపోతే పరీక్షకి అనుమతించబడరని స్పష్టం చేశారు. హాల్‌టికెట్‌లో ఉన్న సూచనలను తప్పకుండా పాటించాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో అత్యధికంగా 105 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా హైదరాబాద్‌లో 77, రంగారెడ్డి జి ల్లా లో 93 కేం ద్రాలను ఏర్పా టు చేశారు. యా దాద్రి భువనగిరి జిల్లాలో అతి త క్కువగా 9 పరీ క్షా కేం ద్రాల ను ఏర్పాటు చేశారు.

# లా సెట్ 2024 నిర్వహణకు సర్వం సిద్ధం


**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూన్ 7,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హైయ్యర్ ఎడ్యుకేషన్ ఆధ్వర ్యంలో ఏపి లా సెట్,ఏపి పీజీ లా సెట్ - 2024 పరీక్ష ఈనెల 9న నిర్వహిస్తున్నట్లు ఏపి లా సెట్ ఛైర్మన్ ఏఎన్యూ విసి ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్, లాసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ బి.సత్యనారాయణ లు తెలిపారు.మూడేళ్ళ ఎల్ఎల్‌బి,ఐదేళ్ళ ఎల్ఎల్‌బి,రెండేళ్ళ ఎల్ఎల్ఎం కోర్సులకు ఈ పరీక్ష నిర్వహిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు.ఇందులో సాధించిన ర్యాంక్ ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని విశ్వవిద్యాలయాల్లో ఉన్న లా కళాశాలలు మరియు ప్రైవేటు లా కళాశాలల్లో ప్రవేశాలు కల్పిస్తారు.ఈ మూడు రకాల కోర్సులకు 23,425దరఖాస్తులు వచ్చాయని వాటిలో పురుషులు 15,374 కాగా మహిళలు 8,051ఉన్నారు.జూన్ 9 మధ్యాహ్నం 2.30నుంచి 4.00గంటల వరకు ప్రవేశ పరీక్ష జరుగుతుందన్నారు.అభ్యర్థులు ఈనెల 4నుంచి వెబ్‌సైట్ ద్వారా హాల్ టిక్కెట్లు పొందుతున్నారని వివరించారు.అభ్యర్థులు డౌన్‌లోడ్ చేసుకున్న హాల్ టిక్కెట్‌తోపాటు ఆధార్‌కార్డు కాపీ,పాన్‌కార్డు కాపీ,ఓటర్ ఐడి కాపీ,పాస్‌పోర్టు కాపీ,డ్రైవింగ్ లైసెన్స్ కాపీ,ఏదో ఒకటి తప్పనిసరిగా తీసుకొని పరీక్షకు హాజరు కావాలని సూచించారు.పరీక్ష నిర్వహణకోసం 105ఆన్‌లైన్ పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేశమని అభ్యర్థులు హాల్ టిక్కెట్‌లో ఇచ్చిన సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు.టెస్ట్ సెంటర్‌కు అభ్యర్థులను మధ్యాహ్నం 1.00నుంచి 2.30 గంటల వరకు అనుమతించబడును.ఒక్క నిమిషము ఆలస్య మైనా అనుమతించబడరు.ఈ సమావేశంలో రెక్టార్ ఆచార్య పి.వరప్రసాద్ మూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణలు ఉన్నారు.

# వెంకన్న సేవలో హైకోర్టున్యాయమూర్తి జ్యోతిర్మయి



**తిరుమల,జూన్ 7ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని శుక్రవారం ఉదయం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జ్యోతిర్మయి దర్శించుకున్నారు. ఉదయం కుటుంబంతో కలసి ఆలయం వద్దకు విచ్చేసిన వీరు ఆలయం లోపల ధ్వజస్తంభానికి మొక్కారు. సన్నిధిలోకి చేరుకుని మూల విరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఎపి నూతన సిఎస్‌కు ఎపిజెఎసి అమరావతి శుభాకాంక్షలు



నూతన సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న బొప్పరాజు వెంకటేశ్వర్లు

**విజయవాడ, జూన్ 7, ప్రభాత'వార్త' :** శుక్రవారం సచివాలయంలో ప్రభుత్వ ప్రదాన కార్యదర్శిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన నీరబ్‌కుమార్ ప్రసాద్‌కు ఏపిజెఎసి అమరావతి స్టేట్ ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, స్టేట్ సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు నేతృత్వంలో ఏపిజెఎసి అమరావతి నేతలు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మహిళావిభాగం ఛైర్‌పర్సన్ పారే లక్ష్మి, వైస్ ఛైర్‌పర్సన్ డి రత్న కుమారి, గ్రామవార్డు సచివాలయ ఉద్యోగుల సంక్షేమ సంస్థ రాష్ట్రాధ్యక్షులు వేల్పుల అర్లయ్య, ఏపి స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఉద్యోగులు సంఘం రాష్ట్రాధ్యక్షులు డిజి ప్రసాద్, ఎన్‌టిఆర్ జిల్లా రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లాధ్యక్షులు దేవరపల్లి శ్రీనివాస్, ఆర్టిసి ఇయు నాయకులు యం శంకరరావు తదితరులు నూతన సిఎస్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# సందీప్ శాండిల్య పదవీకాలం పొడిగింపు

## టిఎస్‌నాబ్ డైరెక్టర్‌గా బాధ్యతల స్వీకరణ



టిఎస్ నాబ్ డైరెక్టర్‌గా మళ్లీ నియమితులైన సందీప్ శాండిల్య

**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** గత నెల పదవీ విరమణ చేసిన తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో (టిఎస్‌నాబ్) డైరెక్టర్ సందీప్ శాండిల్యాకు సర్కారు యేడాదిపాటు పదవిని పొడిగించింది. ఈ మేరకు శుక్రవారం నాడు ఆదేశాలు జారీ అయ్యాయి. జూన్ ఒకటవ తేదీ నుంచి ఆయన పదవీపొడిగింపు అమ ల్లోకి వచ్చేవిధంగా ఉత్తర్వులు జారీ అయ్యాయి. సర్కారు ఆదేశాలు వెలువడిన వెంటనే శుక్రవారం మధ్యాహ్నం సందీప్ శాండిల్య తిరిగి టిఎస్ నాబ్ డైరెక్టర్‌గా మళ్లీ బాధ్యతలు చేబట్టారు. రాష్ట్రంలో మాదకద్రవ్రాల కట్టడికి టిఎస్ నాబ్ అనేక చర్యలు తీసుకుంటుండం తెలిసిందే.

## బిసి గురుకుల జూనియర్ కాలేజీల రెండో జాబితా విడుదల

### 14లోగా సంబంధిత కాలేజీలో రిపోర్ట్ చేయాలి

### బిసి గురుకుల సొసైటీ కార్యదర్శి సైదులు

**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని బీసీ సంక్షేమ గురుకుల జూనియర్ కాలేజీల్లో అడ్మిషన్ల రెండో జాబితాను ఎంపిజెబీసీ డబ్ల్యూ ఆర్ఈఐఎస్.సీజీజీ.జీవోవి.ఇన్ వెబ్‌సైట్‌లో పొం దుపరచినట్టు బీసీ గురుకుల సొసైటీ కార్యదర్శి సైదులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల జూనియర్ కాలేజీల్లో 21,920 సీట్లు అందు బాటులో ఉన్నాయని తెలిపారు. వాటిలో మొదటి విడతలో 18,749 సీట్ల భర్తీ ప్రక్రియ ప్రారంభించగా 10,562 మంది విద్యార్థులు వివిధ కోర్సుల్లో చేరారని తెలిపారు. మిగిలిన సీట్ల భర్తీకి రెండో జాబితాను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచామని తెలిపారు. విద్యా ర్థులు వారికి కేటాయించిన కాలేజీల్లో ఈ నెల 14వ తేదిలోగా రిపోర్టు చేయాలని సొసైటీ కార్యదర్శి స్పష్టం చేశారు. గురుకుల జూనియర్ కాలేజీ ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థులందరూ వెబ్‌సైట్‌లో తమకి కేటాయించిన సీట్ల వివరాలు తెలుసుకోవాలని కార్యదర్శి సైదులు సూచించారు.

## కొనసాగుతున్న ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడులు

### రూ.3 లక్షల విలువైన నల్లబెల్లం స్వాధీనం

**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త :** తెలంగాణలో నాటుసారాను తుద ముట్టించడమే లక్ష్యంగా ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ ముందుకు సాగుతున్నది. శుక్రవారం హైదరాబాద్ గంజ్ మార్కెట్ నుంచి అనుమానాస్పదంగా తరలి వెళుతున్న కారును నాగర్‌కర్నూలు జిల్లా కల్వకుర్తి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో కురుమిత క్రాస్ రోడ్డులో ఎక్సైజ్ సూపరింటెండెంట్ గాయత్రి ఆదేశాలతో తనిఖీ చేశారు. అందులో నుంచి 12 బ్యాగుల్లో 360 కిలోల బెల్లం, 40 కిలోల అలం, నాలుగు లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకు న్నట్లు సీఐ వెంకటరెడ్డి తెలిపారు. పట్టుకున్న బెల్లం, అలం విలువ రూ.3 లక్షలు ఉంటుందని తెలిపారు. ఈ కేసులో కొత్తపల్లి తండాకు చెందిన కాట్రావత్ రవి, వెంకటాపూర్ తండాకు చెందిన జగన్ నాయక్‌లపై పోలీసులు కేసు నమోదు చేశారు. పట్టుబడిన బెల్లం వెంకటాపూర్ తండాకు వెళుతుందని సమాచారం. ఈ దాడిలో సిఐ శంకర్‌తో పాటు కల్వకుర్తి సిఐ వెంకటరెడ్డి, మహేశ్, నార్య, రఘు, భిక్షపతి పాల్గొన్నారు.

## టిడిపి ఇంచార్జి ఎస్వీఎస్ఎన్ వర్మ కారుపై రాళ్ల దాడి!

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 7, ప్రభాతవార్త :** గొల్లప్రోలు మండలం వన్నెపూడి గ్రామంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, పిఠాపురం నియోజకవర్గ టిడిపి ఇంచార్జి ఎస్వీఎస్ఎన్ వర్మ కారుపై కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు రాళ్లతో దాడికి పాల్పడా ్డరు. ఈఘటనలో వర్మ కారు ధ్వంసం కాగా కొంతమందికి స్వల్ప గాయాలు అయినట్లు తెలుస్తుంది. ఆ వివరాలు పరిశీలిస్తే.. వన్నెపూడి గ్రామ సర్పంచ్ కందా సుబ్రహ్మణ్యంను టిడిపి పార్టీలో చేర్చుకునేందుకు వన్నెపూడి వెళ్ళగా జనసేన కార్యకర్తలు అభ్యంతరం వ్యక్తం చేశారు. అయినప్పటికీ వర్మ సర్పంచ్ సుబ్రహ్మణ్యంను పార్టీ లో చేర్చుకుని తిరిగి వెళుతుండగా కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు ఇటుకలు, రాళ్లతో దాడి చేశారు. ఈ దాడిలో వర్మ కారు అద్దా లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. కాకినాడ ఎంపీ వర్గానికి చెందిన మాజీ సర్పంచ్ అనుచరులు ఈ దాడి చేసినట్లు తెలుస్తోంది.


**తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ**
**ఇ-వేలం ప్రకటన**

No.PSO(C)II/e-auction/1/2024-25 తేది: 06.06.2024

ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే అనే ప్రాతిపదికన ఉప్పల్ & కరీంనగర్ నందు గల పనికిరాని వాహనాలు/బస్ బాడీస్/టైర్లు మెటీరియల్ మొదలగు వాటి ఇ-వేలం M/s NCDEX e Markets Ltd. Hyd వారిచే దిగువ తెలిపిన తేదీలలో నిర్వహించబడును. 1. ఉప్పల్ (HZ/UPL): 20.06.2024. 2. కరీంనగర్ (KRMR) : 26.06.2024. రిజిస్ట్రేషన్, ఇతర వివరములకు www.neml.in (ఫోన్ నెం. 8121156977 & 7569819838) మరియు TSRTC website https://tsrtc.telangana.gov.in (Tenders) ను చూడగలరు.

సం/-. చీఫ్ కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్.

DIPR.No. 286-PP/CL/Advt/1/2024-25 తేదీ: 07.06.2024



**తెలంగాణ ప్రభుత్వం**
**క్యాతనపల్లి మునిసిపాలిటీ కార్యాలయం**
**మంచిర్యా ల జిల్లా**

టెండర్ ప్రకటన నం.E1/టెండర్/క్యాతనపల్లి/Mplty/2024-25/1, తేది: 07.06.2024

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన

క్ర.సం.1,2 వివరణ: పట్టణ ప్రగతి గ్రాంట్లు మరియు మునిసిపల్ సాధారణ నిధుల క్రింద వివిధ పనులకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌లో సంక్షిప్త టెండర్లు కోరబడుతున్నవి. 2) అదే వివరణ: టెండర్లు కోరబడుతున్నవి. పనుల సంఖ్య క్ర.సం.1-11 పనులు క్ర.సం.2-43 పనులు. ECV మొత్తం: క్ర.సం.1-4925565.00, క్ర.సం.2-22139995.14. డౌన్‌లోడ్ ప్రారంభ తేదీ/సమయం: క్ర.సం.1: 10.06.2024 సా.4.30 గం. క్ర.సం.2: 10.06.2024 సా.4.30 గం. డౌన్‌లోడ్ ముగింపు తేదీ/సమయం: క్ర.సం.1: 18.06.2024 ఉ.11.00 గం., క్ర.సం.2: 25.06.2024 ఉ.11.00 గం. వివరాలకు క్యాతనపల్లి మునిసిపల్ కమిషనర్/మునిసిపల్ ఇంజనీర్ ఫోన్ నం. 9121283460/7893683300, వెబ్‌సైట్: www.eprocurement.gov.in సంప్రదించండి.

సం/- కమిషనర్, క్యాతనపల్లి మునిసిపాలిటీ

DIPR.No.213-PP/CL/Advt/1/2024-25, తేది: 07.06.2024



**తెలంగాణ ప్రభుత్వం**
**జమ్మికుంట మునిసిపాలిటీ కార్యాలయం-కరీంనగర్ జిల్లా**

**కొటేషన్ ప్రకటన**

నాన్ SOR ఐటమ్‌లకు సంబంధించిన ఈ క్రింది ఐటమ్‌లకు కొటేషన్‌లు కోరబడుతున్నవి.

1. వివిధ దయా గేట్ వాల్వ్‌ల మరమ్మతులు.
2. జమ్మికుంట మునిసిపాలిటీ 500 KL ELBR యొక్క ఇన్‌లెట్ DI పైప్ వెర్టికల్స్‌లో లీకేజీలు అరికట్టుట.
3. వివిధ HPల మోటార్ & పంప్ మరమ్మతులు.
4. చేతి బోర్‌వెల్ సామగ్రి (12 mm రాడ్, సిలెండర్, జాయింట్ కప్లింగ్స్, చెయిన్ బోల్ట్, వాటర్ ఛాంబర్స్, సిలెండర్ క్యాప్, హెడ్, హ్యాండిల్, స్టాండ్, C/వాచర్, F/వాచర్, సాకెట్ మరియు నట్ బోల్ట్‌లు)
5. వివిధ సైజ్‌ల టైర్‌లు (JCB టైర్: 16-9-28 & 900-16 బ్లేడ్ ట్రాక్టర్ టైర్: 6.50-20, ట్రాక్టర్ టైర్: 13-6-28, టైర్: 600-16, టైర్: 825-16).
6. మారుతి సుజుకి సూపర్ క్యారీ వ్యాన్‌లు (ఫ్రంట్ & బ్యాక్ టైర్‌లు: R13-155)
7. వెహికల్ ట్రాకింగ్ విధానం

ఆసక్తి గల అధీకృత సంస్థలు/కంపెనీలు వారి కొటేషన్ ప్రకటనలను 10-06-2024 మ.12.00 గం. వరకు దాఖలు చేయవలసినదిగా కోరడమైనది. జమ్మికుంట మునిసిపల్ కమిషనర్‌కు కొటేషన్‌లు అంగీకరించుటకు లేదా తిరస్కరణకు అన్ని అధికారాలు ఉన్నాయి.

**ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన**

క్ర.సం.1, 2, 3, 4 నిట్ నం.లు E1/107, 108, 109, 110/2024-25, పని పేరు: క్ర.సం.1-2022-23, 15వ FC టైడ్ గ్రాంట్ క్రింద గేట్ వాల్వ్‌లు & మోటార్ మరమ్మతుల. అంచనా ధర: (రూ.లక్షలలో) రూ.4.00 లక్షలు. క్ర.సం.2-MGF & పట్టణ ప్రగతి గ్రాంట్ క్రింద పారిశుధ్య వాహనాలకు టైర్‌ల సేకరణ. అంచనా ధర: రూ.6.52 లక్షలు. క్ర.సం.3-2022-23 15వ FC టైడ్ గ్రాంట్ క్రింద పారిశుధ్య వాహనాలకు మరమ్మతులు. అంచనా ధర: రూ.5.00 లక్షలు. క్ర.సం.4-2022-23 15వ FC టైడ్ గ్రాంట్ క్రింద అన్ని మునిసిపల్ వాహనాలకు వెహికల్స్ ట్రాకింగ్ విధానం నెలకొల్పుట. అంచనా ధర: రూ.3.00 లక్షలు.

**టెండర్ విధానం యొక్క షెడ్యూల్:**

1) బిడ్ దాఖలు ప్రారంభ తేదీ, సమయం: 10.06.2024 మ.01.00 గం.
2) బిడ్ దాఖలు ముగింపు తేదీ, సమయం: 13.06.2024 సా.04.00 గం.
3) బిడ్ తెరుచు తేది: 13.06.2024 సా.04.30 గం.

సంబంధిత అధికారి చిరునామా: కమిషనర్, జమ్మికుంట మునిసిపాలిటీ. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ @https://tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.

మరి ఏ ఇతర వివరాలకైనా జమ్మికుంట మునిసిపాలిటీ ఇంజనీరింగ్ సెక్షన్‌ను కార్యాలయ పని వేళలలో సంప్రదించవచ్చును. (సంప్రదించు నం: 9700768007)

సం/- కమిషనర్, జమ్మికుంట మునిసిపాలిటీ

DIPR.No.232-PP/CL/Advt/1/2024-25, తేది: 07.06.2024

# వర్ష ఇబ్బందుల నివారణకు తక్షణ చర్యలు చేపట్టండి

## అధికారులను ఆదేశించిన ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారి

## హాజరైన మున్సిపల్, పోలీసు, ఫైర్, వాతావరణ శాఖల అధికారులు



శుక్రవారం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** రాష్ట్రంతో పాటు గ్రేటర్ హైదరాబాద్‌లో ఆకస్మికంగా కుండపోత వర్షం కురిస్తే కలిగే ట్రాఫిక్ జామ్‌లను నివారించడం, నీరు నిల్వఉండకుండా తక్షణం చేపట్టాల్సిన చర్యలు, శాశ్వత నివారణ తదితర అంశాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలతో ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి డిజిపి రవీ గుప్తా, విపత్తుల నిర్వహణ, ఫైర్ సర్వీసుల శాఖ డిజి నాగిరెడ్డి, పురపాలక శాఖ కార్యదర్శి దానకిషోర్, జిహెచ్ ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్, జలమండలి ఎండి సుదర్శన్‌రెడ్డి, హైద రాబాద్, సైబ రాబాద్, రాచకొండ పోలీసు కమిషనర్‌లు హాజరు అయ్యారు.

ఈ సందర్భంగా సిఎస్ శాంతికుమారి మాట్లాడుతూ హఠాత్తుగా కురిసే భారీ వర్షాల వల్ల నగర వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వీటిని నివారించడం, పూర్తిగా తగ్గించడానికి తక్షణమే చేపట్టాల్సిన చర్యలపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. వాతావరణ వివరాలకు సంబంధించిన వివరాలను ప్రభుత్వ అధికారులకు, పౌర సమాజానికి వాట్సప్ గ్రూపులకు పంపి చేపట్టాల్సిన జాగ్రత్తలను ఎప్పటికప్పుడు తెలుపాలన్నారు. వర్షాలకు సంబంధించిన సమాచారాన్ని విస్తృత స్థాయిలో ప్రజలకు అందించేందుకు తగు వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. హైదరాబాద్ నగరంలో 134 ప్రాంతాలు నీరు నిల్వ ఉండే ప్రాంతాలుగా గుర్తించడం జరిగిందన్నారు. ఈ ప్రాంతాలలో తిరిగి నీరు నిల్వఉండకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు. జిహెచ్ఎంసి, జలమండలి, పోలీసు, ఎస్‌పిడిసిఎల్ తదితర శాఖల అధికారులు ఒక కమిటీగా ఏర్పడి ఈ వాటర్ లాగింగ్ పాయింట్‌లను తనిఖీ చేసి, వీటి నివారణకు తగు సూచనలను చేయాలన్నారు. హైదరాబాద్ నగరంలో వర్షపు నీటిని నిలువ చేసేందుకు పలు గ్రపంతాలలో భారీ ప్రమాణం కలిగిన నీటి నిల్వ ట్యాంకులను నిర్మిస్తున్నామని, వీటిలో ఇప్పటికే మూడు ట్యాంకుల నిర్మాణాలు పురోగతిలో ఉన్నాయన్నారు.

జిహెచ్ఎంసి పరిధిలో ఉన్న డిజాస్టర్ రెస్పాన్స్ విభాగాన్ని మరింత పటిష్టపరచడానికి చేపట్టాల్సిన చర్యలను సూచించాలని శాంతికుమారి కోరారు. నగరంలో ప్రధానంగా సైబరాబాద్ పరిధిలోని రద్దీప్రాంతాలలో రహదారులపై వాహనాలు బ్రేక్ డౌన్ అయితే, వాటిని వెంటనే తొలగించడానికి అదనపు క్రేన్‌లను అందించారు. జిహెచ్ఎంసి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నగరంలో ఆకస్మిక వర్షాల వల్ల, నీటి నిల్వలు, వరదల వల్ల ఏ విధమైన ఇబ్బందులు కలుగకుండా తక్షణమే స్పందించడానికి జిహెచ్ఎంసి, జలమండలి, ఎస్‌పిడిసిఎల్ పోలీసులకు చెందిన 630 మాన్‌సూన్ సహాయక బృందాలు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంచామని మున్సిపల్ కార్యదర్శి దానికిషోర్ తెలిపారు.



మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ తదితరులు

# బిసి కులగణనను వెంటనే ప్రారంభించండి

## 42శాతం రిజర్వేషన్లు పెంచాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

## మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఎంపి ఆర్.కృష్ణయ్య వినతి

**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల మెనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం బిసి కులగణన చేసి రిజర్వేషన్లను 20నుంచి 42శాతానికి పెంచాలని ఆతర్వాతే సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి. ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం రాష్ట్ర బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లా డుతూ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే యోచనలో ఉన్నట్లు తెలుస్తుందని బిసి రిజర్వేషన్లు పెంచకుండా వాటిని నిర్వహించొద్ద న్నారు. ఒకవైపు కులగణన చేస్తామని చెప్పి ఎన్నికలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. ఒకవైపు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ దేశవ్యాప్తంగా బహిరంగ సభల్లో ప్రతిరోజు కులగణన జరుపుతామని, దాని ప్రకారం విద్యా, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లు పెంచి బడ్జెట్ కేటాయిస్తామని బిసి ఎజెండా ఎత్తుకుని బిసిల అభిమానం చూరగొంటుంటే ఇక్కడ బిసిలకు అన్యాయం చేయడం తగు న్యాయమా అని ప్రశ్నించారు. కావున ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా 42శాతం రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ఫీజుల బకాయిలను చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. మంత్రిని కలిసినవారిలో జాతీయ కన్వీ నర్ గుజ్జకృష్ణ, గొరిగె మల్లేష్, నీలం వెంకటేష్, రామకృష్ణ, అనంతయ్య, వంశీకృష్ణ, కృష్ణమూర్తి, ఉదయ్ నేత, శివకృష్ణ ముదిరాజ్, బలరామ్ నాయక్, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్‌కు ప్రజల సంపూర్ణ మద్దతు

## నాగర్‌కర్నూల్ ఎంపి మల్లు రవి

**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రజలు సంపూర్ణ మద్దతు పలికారని నాగర్‌కర్నూల్ ఎంపి మల్లు రవి తెలిపారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. బిజెపి ఎంపి డికె అరుణ అవగాహన లేకుండా మాట్లాడుతు న్నారన్నారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలలో రెండు సార్లు తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కు మద్దతుగా నిలిచారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ పాలన పట్ల ప్రజలు చాలా సంతృప్తిగా ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి పార్లమెంటు ఎన్నికల ముందు రాబోయే ఎన్నికలు మా ప్రభుత్వానికి రెఫరెండం అన్నారు. ప్రజలకు మాకు ఎనిమిది ఎంపి సీట్లు, ఒక ఎమ్మెల్యే సీటు గెలిపించి మాకు మద్దతుగా నిలిచారన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలలో 39శాతం ఓట్లు వస్తే ఈ సారి సుమారు 41శాతం ఓట్లు వచ్చాయన్నారు. డికె అరుణ మాట్లాడిన తీరు అవగాహన రాహిత్యంగా ఉందన్నారు. రేవంత్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా రాజీనామా చేయాలని అనడం ఆమె మూర్ఖత్వం అన్నారు. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా అన్నింటిలో సక్సెస్ అయ్యారన్నారు. ఆరు గ్యారెంటీలు హామి ఇచ్చి ఐదు గ్యారెంటీలు అమలు చేసి తన పాలన పట్ల ప్రజల నుంచి మంచి మార్కులు పొందారన్నారు.

# చేప ప్రసాదానికి ఎగ్జిబిషన్ గ్రౌండ్ సిద్ధం



చేపమందు కొరకు వేచి ఉన్న జనం

**ప్రభాతవార్త, హైదరాబాద్ (అబిడ్స్ ప్రతినిధి):** మృగశిరకారె ్తను పురస్కరించుకుని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఈ నెల 8, 9 తేదీల్లో బత్తిని సోదరులు పంపిణిచేసే చేపప్రసాద కార్యక్రమానికి పలు ప్రభుత్వ శాఖలు భారీ ఏర్పాట్లు చేశారు. కొన్ని రోజులుగా చేపట్టిన ఏర్పాట్లను పనులు శుక్రవారం నాటికి పూర్తయ్యాయి. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో విదు ్యత్, రెవెన్యూ, మత్స్య, జిహెచ్ ఎంసి, పోలీసు శాఖలు ఏర్పాట్లు చేశారు. గతంలో ఎన్నడులేని విధంగా భారీ ఎత్తున షెడ్ల నిర్మాణం, ఆస్తమా రోగులు క్యూ లైన్లల్లో వెళ్లేందుకు భారీ కేడ్లను నిర్మాణం చేపట్టారు. 32 మార్గాల ద్వారా బారీకేడ్లు ఏర్పా టు చేయడంతో అప్పడే భారీ కేడ్‌లలో పలు రాష్ట్రాల నుంచి వచ్చిన ఆస్తమా రోగులు చేప ప్రసాదానికి వేచి చూస్తున్నారు. భారీ వర్షాలు పడ తాయన్న సమాచారంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం షెడ్ల నిర్మాణంపెద్ద ఎత్తున చేపట్టింది. పలు రాష్ట్రాల నుంచి వచ్చేవారి కోసం ఈ షెడ్ల నిర్మాణం చేపట్టారు. హైదరాబాద్ మెట్రో వాటర్‌బోర్డు ఆధ్వర్యంలో దాదాపు 3 లక్షల మంచినీటి ప్యాకెట్లను సిద్ధంగా ఉంచినట్లు మెట్రో వాటర్ బోర్డు అధికారులు వెల్లడించారు. ఆస్తమా రోగులకు ఎలాంటి ఇబ్బందులు తెలెత్తినా వారికివైద్య చికిత్సలు అందించేందుకు నాలుగుమొబైల్ ఆరోగ్య కేంద్రాలతోపాటు ఏడు 108 సర్వీసులను అందు బాటులో ఉంచారు.

### కిక్కిరిసిన ఎగ్జిబిషన్‌గ్రౌండ్స్ ప్రాంగణం

ఒకరోజు ముందుగానే ఎగ్జి బిషన్ గ్రౌండ్స్‌కు పలు రాష్ట్రాలనుంచి ఆస్తమా రోగులు తరలిరావడంతో ఎగ్జిబిషన్ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతోపాటు మహరాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, బీహార్, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, అసోం, జమ్ముకాశ్మీర్, ఢిల్లీ, పంజాబ్, హర్యానాపాటుపలు ప్రాంతాల నుంచి పెద్దఎత్తున ఆస్తమా రోగులు ఎగ్జిబిషన్‌గ్రౌండ్స్‌కు తరలి వస్తున్నారు. ఈ ఏర్పాట్లను సెంట్రల్‌జోన్ డిసిపి ఆధ్వర్యంలో అబిడ్స్ ఎసిపి పర్యవేక్షణలో బేగం బజార్ ఇన్‌స్పెక్టర్ పోలీసు బలగాలతో బందోబస్తును ఏర్పాట్లు చేశారు.

### 300 మందిసిబ్బందితో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ: ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మహేష్

నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో శనివారం జరిగే చేపమందు ప్రసాదం కోసం 8,9 తేదిల్లో సుమారు 300మంది ట్రాఫిక్ అధికారులు, సిబ్బందితో కలిసి ట్రాఫిక్ నివారణ కొరకు ప్రత్యేకచర్యలు చేపట్టడుతున్నట్లు ఆయన వివరించారు. చేపప్రసాదం కోసం వాహనాలపై వచ్చే వారికి కోసం బిజెపి స్టేట్ కార్యాలయం, గగహన్‌విహార్, ఇందిరాప్రియదర్శినికళాశాల, గాంధీ భవన్, కట్టెలమండి, భీమ్‌రామ్‌బడా ప్రాంతాలల్లో తమవాహనాలను ఏర్పాటు చేసుకోవడానికి సిద్ధం చేసినట్లు చెప్పారు. మృగశిర కార్తెను పురస్కరించుకుని నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ఆస్తమా రోగులకు పంపిణి చేసే చేపప్రసాదాన్ని ప్రారంబి .స్తారన్నారు. శనివారరం 11గంటలకు ప్రారంభించిన అనంతరం11వ తేది సాయంత్రం వరకు కొనసాగుతుందన్నారు. స్వచ్ఛంద సంస్థలు అల్పాహారాలు, భోజనవసతులను ఏర్పాటు చేశాయి. శుక్రవారం ఉదయం నుంచి ఆస్తమా రోగులకు ఉచిత ంగా భోజనాలు, అల్పాహారాలు, మజ్జిగ, మంచినీటిని అంది స్తున్నాయి. శనివారం వరకు నిరంతరం తమ సేవలను కొనసాగిస్తామని వారు తెలిపారు.

# కాంగ్రెస్‌పార్టీలోనే ఉన్నా.. పాలనపై రేవంత్‌రెడ్డి నేర్చుకోవాలి

## మాజీమంత్రి మోత్కుపల్లి

**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** తాను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నాను.. ఉంటాను అని మాజీమంత్రి కాంగ్రెస్ నేత మోత్కుపల్లి నర్సింహులు స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితుడిగా ఆరుసార్లు గెలిచాను.. రేవంత్ ముఖ్యమంత్రి అవుతాడని తొలుత చెప్పింది నేనే కానీ మొదటగా సిఎం తమనే రోడ్డున పడేశారని మండిపడ్డారు. ఎంపి ఎన్నికల్లో మాదిగలకు ఒక్కసీటు ఇవ్వలేదన్న మోత్కుపల్లి ఆరుగంటలపాటు సచివాలయంలో కూర్చునా తనకు సిఎం అపాయింట్‌మెంట్ ఇవ్వలేదన్నారు. ఇన్నేళ్ల తన రాజకీయ జీవితంలో ఇంత అవ మానం ఎక్కడా జరగలేదన్నారు. పేదప్రజలకు కాంగ్రెస్ పార్టీ దూరమవుతుందని ఎన్నికల హామీలు ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు. ఏపీలో మాజీ సిఎం జగన్ అహంకారంలో వల్లే ఈరోజు ఈ పరిస్థితి తెచ్చుకున్నాడని.. చంద్ర బాబునాయుడు రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తూ ముందుకు తీసు ెళ్తాడన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి పాలన ఎలా చేయాలో ఇంకా నేర్చుకోవాల్సిన అవసరం ఉందని మోత్కుపల్లి పేర్కొన్నారు.



శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నేత మోత్కుపల్లి

## మహిళా భద్రత విభాగం ఆధ్వర్యంలో

# అధునాతన భరోసా కేంద్రం

**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** రాష్ట్ర మహిళా భద్రత విభాగం ఆధ్వర్యంలో అధునాతన భరోసా కేంద్రం ఏర్పాటు కానుంది. సిఎస్ఆర్ వయాట్రిస్ అనే స్వచ్ఛంద సంస్థ ఇందుకోసం రెండున్నర కోట్ల రూపాయలను సమకూర్చుతోంది. మొదటి విడతగా కోటిన్నర రూపాయల చెక్కును శుక్రవారం నాడు ఈ సంస్థ అధిపతి మైఖెల్ డోమినికా మహిళా భద్రత విభాగం అదనపు డిజి శిఖా గోయల్‌కు అందించారు. దీనికి సంబంధించిన అవగాహన పత్రాలను ఆ సంస్థ ప్రతినిధులు డిజి రవి గుప్తాకు డిజిపి కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో అందజేశారు.

ఈ సందర్భంగా డిజిపి రవి గుప్తా మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలు, చిన్నారుల రక్షణ కోసం మహిళా భద్రత విభాగం అనేక రకాలుగా కృషి చేస్తోందని అన్నారు.

ఈ క్రమంలోనే భరోసా కేంద్రాలు కూడా రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్నాయని అన్నారు. మహిళా భద్రత విభాగం ప్రాంగణంలో కొత్తగా అధునాతనంగా ఏర్పాటు కానున్న భరోసా కేంద్రం మహిళలకు మరింత మేలు చేకూరుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా భద్రత విభాగం అధికారులతో పాటు సిఎస్ఆర్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీలో అవకాశం

### ఎంపి కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి ఒక్క కార్యకర్తకు అవకాశం వస్తుందని ఎంపి చామల కిరణ్ కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధులు కిరణ్ కుమా ్‌రెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ నాకు కాంగ్రెస్ పార్టీ బి ఫాం రావడానికిగానీ, ఎంపిగా అత్యధిక మెజా రిటీతో గెలవడానికి ప్రధాన కారణం తాను మీడియా ఇంచార్జ్‌గా ఉండటం అన్నారు. 10 సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడం ప్రజలలో మమేకమై పోవడం వల్లనే నా గెలుపు సాధ్యమైందన్నారు. ఎన్నికలలో సహకరించిన అధికార ప్రతినిధులకు దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీడియా కమ్యునికేషన్ ఛైర్మన్ సామా రామ్మోహన్‌రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

# కులగణన చేయాలని మోడీని కోరుతా

## ఢిల్లీకి వెళ్లి పిఎంను కలుస్తా

### మాజీ ఎంపి వి.హనుమంతరావు

**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** ప్రజలు మూడవసారి గెలువడం మరోసారి మోడికి అవకాశం ప్రజలు ఇచ్చారని, ఓటర్ల తీర్పును గౌరవించ నున్నట్లు మాజీ ఎంపి వి.హనుమంత రావు అన్నారు.

శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మూడవ సారి ఓబిసి ప్రధానిగా మోడి అవుతున్నారని, బిసిలకు న్యాయం చేయాలన్నారు. ఢిల్లీకి వెళ్లి మరోసారి మోడిని కలిసి కులగణన చేయాలని చెబుతానన్నారు. తెలంగాణలో కుల గణన తరువాత లోకల్‌బాడీ ఎన్నికలు నిర్వహిస్తే బిసిలకు మేలు జరుగుతుందన్నారు. కొంత ఆలస్యం అయిన తరువాత కులగణన తరువాత ఎన్నికలు నిర్వహించాలన్నారు. అసెంబ్లీలో కులగణన బిల్లు పాస్ చేయించి వెంటను మొదలు పెట్టాలన్నారు. మోడి ఓబిసి ప్రధాని కానీ బడుగు బలహీనవర్గాల సమస్యలను పరిష్కరించడం లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కుల గణన చేస్తామని రాహుల్‌గాంధీ చెప్పారన్నారు. రిజర్వేషన్‌లో 50శాతం సీలింగ్ ఎత్తివేస్తామన్నారు. ఈ రోజు కీ రోల్‌లో నితీష్, చంద్రబాబులకే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారన్నారు.

నితీష్ కులగణన చేస్తే 67శాతం బిసిలకు వచ్చిందన్నారు. రాహుల్‌గాంధీ చేసిన ఆలోచనను కొనసాగించాలని ఓబిసి కన్వీనర్‌గా నేను ఉండి రిజర్వేషన్ పెంచాలన్నారు. ఐఐటిలో కూడా రిజర్వేషన్ కోసం అన్ని పార్టీలు మద్దతు ఇచ్చారన్నారు. బిల్ పాస్ అయిందన్నారు. మాండల్ కమిషన్ వచ్చింది కానీ బిసిలు చట్ట సభలో డిజిట్ కూడా దాటడం లేదన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు మోడికి వెంకటేశ్వరస్వామి విగ్రహంనప్రధానం చేశారు. మోడికి ప్రత్యేక హోదా హామి ఇచ్చారు. దాన్ని అమలు చేయాలన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి కష్టకాలం మొదలు

### బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్

**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రజలకు అనేక హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి కష్టకాలం మొదలైందని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్ అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. పార్లమెంటు ఎన్నికలు తమ పాలనకు రెఫరెండం అన్న రేవంత్‌రెడ్డి ఇప్పుడు ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు. గతంలో రేవంత్‌రెడ్డి పోటీ చేసిన మల్కాజిగిరి తన సొంత జిల్లా అయినా మహబూబ్‌నగర్, రేవంత్ ఇంచార్జిగా ఉన్న చేవెళ్ల లోకసభ స్థానాల్లో కాంగ్రెస్‌లో ఓడిపోయిందన్నారు. అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే ప్రజలు నుంచి తీవ్ర వ్యతిరేకతను మూట గట్టుకుందన్నారు.

# ప్రభుత్వ హోమియోపతి ఆస్పత్రి పైకప్ప పెచ్చులూడి విద్యార్థులకు గాయాలు

## విచారణకు ఆదేశించిన వైద్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ

## విద్యార్థి సంఘం నేతల ఆందోళన



రామంతాపూర్ హోమియోపతి ఆస్పత్రి ఇన్‌పేషంట్ వార్డులో పైకప్పు పెచ్చులూడిపోయిన దృశ్యం.

**హైదరాబాద్ (ఉప్పల్), జూన్ 7, ప్రభాతవార్త:** హైదరాబాద్ రామంతాపూర్‌లోని ప్రభుత్వ హోమియోపతి ఆసుపత్రి పైకప్పు పెచ్చులు ఊడి శుక్రవారం ఇద్దరు పిజి విద్యార్థులతోపాటు, నర్సుకు గాయాలయ్యాయి. విద్యార్థులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రామంతాపూర్‌లోని ప్రభుత్వ హోమియోపతి ఆసు పత్రి ఇన్‌పేషంట్‌వార్డులో శుక్రవారం ఉదయం పిజి విద్యార్థులు, నర్సులు ఉన్న సమయంలో గది సీలింగ్ పైకప్పు పెచ్చులూడి కిందపడింది. దీంతో అక్కడే ఉన్న ఇద్దరు పిజి విద్యార్థులతోపాటు మరో నర్సుకు స్వల్ప గాయాలు అయ్యాయి. దీంతో వారిని స్థానికంగా ఉన్న ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పిజి విద్యార్థి స్నేహితతోపాటు, హెడ్‌నర్సు సునీతలకు తీవ్రగాయాలు అయ్యాయని, మరో పిజి విద్యార్థికి స్వల్పంగా గాయాలైనట్లు తెలిపారు. కొద్దిరోజుల క్రితం హోమియోపతి ఆసుపత్రిలో మరమ్మ తులు, ఇతర సదుపాయాల కోసం ప్రభుత్వం రూ.పది లక్షలు మంజూరు చేసినా, పనులు సక్రమంగా చేయకుండా కళాశాల ప్రిన్సిపల్, సూపరిటెండెంట్ నిర్లక్ష్యంగా వ్యవహరించాలని విద్యార్థి సంఘం నేతలు ఆరోపించారు. తక్షణమే వార్డులో ఉన్న పేషంట్‌లను ఇతర వార్డులకు మార్చాలని డిమాండ్ చేశారు. ప్రిన్సిపల్ లింగరాజు, సూపరిటెండెంట్ లక్ష్మి దేవి మధ్య సమన్వయం లేదని ఆయన పేర్కొన్నారు.

### విచారణకు ఆదేశించిన మంత్రి దామోదర రాజనరసింహ

హోమియోపతి ఆసుపత్రిలో పైకప్పు పెచ్చులు ఊడిపోయి ఇద్దరు పిజి విద్యా ర్థులు గాయపడిన సంఘటనపై విచారణ చేయాలని రాష్ట్ర అయూష్ డిపార్ట్‌మెంట్ కమిషన్‌ను రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ మంత్రి సి.దామోదర రాజనరసింహ ఆదేశించారు. ఘటనపై విచారణ వ్యక్తం చేస్తున్నా మని, ఈ ఘటనపై రాష్ట్ర అయూష్ డిపార్ట్‌మెంట్ కమిషనర్ విచారణ చేస్తారని తెలిపారు.

# 'ప్రజావాణి'కి తరలివచ్చిన ప్రజలు

## వివిధ శాఖల సమస్యలపై 373 దరఖాస్తులు

## దరఖాస్తులను తక్షణమే పరిష్కరిస్తాం

### రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి



ప్రజావాణిలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న నోడల్ అధికారి దివ్యాదేవరాజన్

**హైదరాబాద్ (బేగంపేట), జూన్ 7, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజల నుంచి వినతులు స్వీకరించేందుకు ప్రవేశపెట్టిన ప్రజావాణి కార్యక్రమం శుక్రవారం పునర్‌ప్రారంభ మైంది. రాష్ట్రం నలుమూలల నుంచి వివిధ సమస్యలతో ప్రజలు మహాత్మాజ్యోతీబా పూలే ప్రజా భవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణికి ప్రజలు తరలివచ్చారు. సమస్య లు పరిష్కరిం చాలం టూ దరఖాస్తు లను నోడల్ అధికారి దివ్యా దేవరాజన్, వివిధ శాఖల అధికారులకు అంద జేసారు.

ప్రజా వాణిలో అందిన దరఖా స్తులను వెంటనే పరిష్క రిస్తామని రాష్ట్ర ప్రణా ళిక సంఘం ఉపాధ్య క్షుడు డా.జి.చిన్నారెడ్డి తెలియజేసారు. ప్రజా భవన్‌లో శుక్రవారం నుండి పునః ప్రారంభ మైన ప్రజా వాణి కార్యక్రమంలో చిన్నారెడ్డి పాల్గొని దరఖాస్తులను స్వీక రించారు. మూడు నెలల సుదీర్ఘ విరామం తరువాత ప్రారంభమైన ప్రజావాణి కార్యక్రమా నికి ప్రజలు తరలివచ్చారు. అన్ని విభాగాలకు సంబంధించి మొత్తం 373 దరఖాస్తులు నమోదయ్యాయి.

### నాభూమికి నష్టపరిహారం అందలేదు: గంగల తిరుపతిరెడ్డి

మాది మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలం కొత్తూరు గ్రామ శివారులో సర్వేనెంబర్ 73అలో 2.ఎకరాల 32 గుంటల భూమిని 77ఆలో ఎకరా 30 గుంటల భూమి మొత్తం విస్తీర్ణం 4ఎకరాల 22గుంటల భూమిని కర్వెన ప్రాజెక్టు కింద 2016జులై 12న ప్రభుత్వ అధికారులు సేకరించారని, అప్పట్లో ఎకరాకు 5లక్షల 50వేల చొప్పున నష్ట పరిహారం ఇస్తామని, ఇంతవరకు తనకు నష్ట పరిహారం అందలేదని తనకు న్యాయం చేయాలంటూ వినతిపత్రం అందించారు. తాను అనారోగ్యంతో బాధపడుతున్నానని, తన కుమార్తె వివాహం చేయాలని అనుకుంటున్నానని లిఖితపూర్వక ఫిర్యాదులో ఆయన పేర్కొన్నారు. నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని కోరారు. తన పేరుతో ఇసి ఉన్న భూమిని మూడుసార్లు వేరే వ్యక్తులపై రిజిస్టర్ చేయ డాన్ని నిరసిస్తూ మూసారాంబాగ్‌కు చెందిన రిటైర్డ్ పెన్షనర్ అమోఘత్ సాం బయ్య నాయక్ శుక్రవారం ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు చేసారు. తనకు న్యాయం చేయాలంటూ ఆయన అధికార్లకు విజ్ఞప్తి చేసారు.

### మనవళ్లు చూడటంలేదు.. ఇంటిని నాపేరుపైకి మార్చండి: బండ సరోజమ్మ

తన కుమారులు ఇద్దరూ మరణించడంతో తనను మనవళ్లు చూడటం లేదని, ఇంటిని తన పేరుతో రాయించి న్యాయం చేయాలని కోరుతూ జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి గ్రామానికి చెందిన బండ సరోజమ్మ శుక్రవారం ప్రజావాణీలో అధికార్లను కలిసి వినతి పత్రం అందించారు. తనకు ఇద్దరు కుమారులు, ఐదుమంది కుమార్తెలు అని అయితే కుమారిలిద్దరూ చనిపో యారని, తన పేరుతో ఉన్న ఇంటిని తన బాగోగులు చూసుకుంటామంటూ కుమారులు వారిపేరిట రాయించుకున్నారని, అయితే కుమారులు చనిపోవడంతో మనవళ్లు తనను చూడటం లేదని, తన ఇంటిని తనపేరుతో మార్పించి తనకు న్యాయం చేయాలని ఆమె అధికార్లకు దరఖాస్తు సమర్పించారు.



బండ సరోజమ్మ

నా ఇల్లు 200 గజాలు, ఎకరం భూమిని గ్రామానికి చెందిన కొందరు కబ్జా చేసారని, తాను హైదరాబాద్‌లో హోంగార్డుగా ఉద్యోగం చేసుకుంటున్న సమ యంలో వికారాబాద్ జిల్లా ఇబ్రహీంపూర్‌లో ఉన్న తన 200గజాల ఇంటి స్థలాన్ని, ఎకరం భూమిని కొందరు కబ్జా చేసారని, అప్పటి నుంచి తనకు న్యాయం చేయాలంటూ ఎన్నోసార్లు అధికారుల చుట్టూ తిరుగుతున్నానని బి.చంద్రయ్య అన్నారు.

# ఎన్టీపిసి స్టేజ్ 2 నిర్మాణానికి బిడ్ల ఆహ్వానం

**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** తెలంగాణలోని రామగుండం ఎన్టీపీసీలో స్టేజ్ 2 కింద విద్యుత్ ఉత్పత్తికి సంబంధించిన యూనిట్ల నిర్మాణానికి బిడ్లను అహ్వానించింది. స్టేజ్ 2 కింద చేపట్టనున్న 800 మెగావాట్ల సామర్థ్యంతో మూడు యూనిట్ల నిర్మాణానికి ఎన్టీపీసీ ఆన్‌లైన్ టెండర్ల కోసం బిడ్లను కోరింది. ప్లాంట్ నిర్మాణం కోసం డిజైన్, ఇంజినీరింగ్, ఎరక్షన్, టెస్టింగ్, కమిషనింగ్ తదితర పనుల కోసం అర్హత కలిగిన సంస్థల నుండి టెండర్లను అహ్వానించింది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014లో పేర్కొన్న విధంగా ఎన్టీపీసీ తెలంగాణ స్టేజ్ 1 కింద ఇప్పటికే 800 మెగావాట్లతో రెండు యూనిట్లను నిర్మించగా, ఇప్పుడు స్టేజ్ 2 కింద మరో మూడు యూనిట్ల నిర్మాణం దిశగా అడుగులు ప్రారంభమయ్యాయి. ఈ ఎన్టీపీసీ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టు స్టేజ్ 2లో చేపట్టనున్న 2400 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ నిర్మాణం నిమిత్తం చిమ్నీతో పాటు, ఇతర నిర్మాణాలకు ఎంపిక చేసిన ప్రదేశాల్లో ఎన్టీపీసీ ఇప్పటికే మట్టి నమూనా పరీక్షలను నిర్వహించింది.

# గుర్తింపు పొందిన జూనియర్ కాలేజీల్లోనే చేరాలి

## విద్యార్థులు, తల్లిదండ్రులకు ఇంటర్ బోర్డు విజ్ఞప్తి

**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో గుర్తింపు పొందిన జూనియర్ కాలేజీల్లోనే విద్యార్థులను చేర్చాలని ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని ఏ ఏ నప్రైవేటు, కార్పొరేట్ కాలేజీలకు గుర్తింపు ఉందో తమ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచామని.. వాటిలో గుర్తింపు ఉన్న కాలేజీల్లోనే చేర్పించాలని సూచించారు. గుర్తింపు లేని కాలేజీల్లో చేర్పిస్తే వార్షిక పరీక్షలు రాయడానికి అనుమతి ఉండదని.. కాబట్టి 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి రాష్ట్రంలో గుర్తింపు పొందిన కాలేజీల వివరాలను బోర్డు వెబ్‌సైట్‌లో పొందుపరిచామని పేర్కొన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రుల గుర్తింపు ఉన్న కాలేజీల్లోనే చేరాలని సూచించారు. గుర్తింపులేని వాటిల్లో చేరి ఇబ్బందులు తెచ్చుకోవద్దనది ఇంటర్ బోర్డు కార్యదర్శి స్పష్టం చేశారు.

# ఇతర రాష్ట్రాలకు తెలంగాణ యూరియా

**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** తెలంగాణ రైతాంగానికి సరఫరా చేయాల్సిన యూరియా ఇతర రాష్ట్రాలకు తరలిపోతోంది. కొందరు అక్రమ వ్యాపారులు యూరియాను గుట్టు చప్పుడు కాకుండా రాష్ట్రాన్ని దాటిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. 272 రూపాయలు ఉన్న యూరియా బస్తాను ఇతర రాష్ట్రాల్లో 450 రూపాయలకు పైగా విక్రయిస్తున్నారు.

ఎలాంటి పర్మిట్ పేపర్లు లేకుండా అక్రమంగా యూరియా నిల్వలను తరలిస్తున్నారు. ప్రధానంగా తెలంగాణకు పొరుగున ఉన్న చత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర తదితర ప్రాంతాలకు అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం. ములుగు జిల్లా నుండి చత్తీస్‌గఢ్‌కు ఈ అక్రమ యూరియా దందా గత కొన్ని రోజులుగా సాగుతోందని విమర్శలు చోటు చేసుకుంటున్నాయి. ట్రాక్టర్లు, బోలోరో వాహనాలు తదితర వాటి ద్వారా నిత్యం యూరియాను నల్ల బజారుకు తరలిస్తున్నారు. అలాగే నల్లగొండ, సూర్యాపేట్ తదితర జిల్లాల్లోని వివిధ ప్రాంతాల నుండి ఆంధ్రప్రదేశ్‌కు తరలిపోతున్నట్లు తెలియవచ్చింది.

# రాధాకిషన్‌రావుకు మళ్లీ ఎస్కార్టు బెయిల్

**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడుగా వున్న టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్ రావుకు నాంపల్లి కోర్టు మరోసారి ఎస్కార్టు బెయిల్ మంజూరు చేసింది.

రాధాకిషన్ రావు తల్లి సరోజిని దేవి ఈ నెల రెండవ తేదీన కరీంనగర్‌లో ప్రైవేటు ఆసుపత్రిలో అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసిందే. దీంతో తన తల్లి దశ దిన కర్మ కార్యక్రమాల కోసం ఐదు రోజుల బెయిల్ కోరుతూ రాధాకిషన్ రావు నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖ లు చేశారు.

ఈ పిటిషన్‌ను శుక్రవారం విచారించిన కోర్టు రాధాకిషన్ రావుకు ఈ నెల 10వ తేదీ నుంచి 14వ తేదీ వరకు ఎస్కార్టు బెయిల్ మంజూరు చేసింది. కాగా తల్లి అంత్యక్రియలకు కూడా రాధాకిషన్ రావుకు కోర్టు ఎస్కార్టు బెయిల్ మంజూరు చేయడం తెలిసిందే.

# డేటింగ్ యాప్‌ల పేరుతో పబ్ యజమానుల సరికొత్త మోసం

## యువతులను అడ్డం పెట్టుకొని యువకులకు వల

**హైదరాబాద్ (గచ్చిబౌలి), జూన్ 7, ప్రభాతవార్త:** డేటింగ్ యాప్‌ల పేరుతో పబ్‌ల యజమానులు సరికొత్త మోసానికి తెరలేపారు. యువతులను అడ్డం పెట్టుకొని పబ్‌లకు వచ్చే యువకులకు డేటింగ్ యాప్‌ల పేరుతో వలవేస్తూ రెట్టింపు బిల్లులు వసూలు చేస్తున్నారు. మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగు చూసిన ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం.. మాదాపూర్‌లోని మోష్ పబ్ యాజమాన్యం పలువురు యువతులను అడ్డం పెట్టుకొని డేటింగ్ యాప్‌లతో యువకులతో పరిచయాలు పెంచుకునేలా చేస్తుంది. యువకులను తమ పబ్‌లకు వచ్చే విధంగా యువతులతో ప్రోత్సహిస్తుండడంతో పాటు పబ్‌లకు వచ్చిన యువకుల వద్ద నుంచి అధిక మొత్తంలో బిల్లులు వసూలు చేస్తున్నారు. తాజాగా రితిక అనే యువతి టిండర్ యాప్ ద్వారా ఓ యువకుడికి పరిచయం అయ్యింది. యాప్ ద్వారా మాటలు కలువడంతో హైటెక్‌సిటీ వద్ద ఇద్దరు కలుసుకున్నారు. అనంతరం సదరు యువకుడిని రితిక స్థానికంగా ఉన్న మోష్ పబ్‌కు తీసుకువెళ్లింది. అక్కడ ఖరీదైన మద్యం అర్డర్ చేసిన రితిక ఓ కోక్ తీసుకుంది. అనంతరం పబ్ నిర్వాహకులు యువకుడి చేతిలో 45వేల రూపాయల బిల్లు పెట్టడంతో యువకుడు ఖంగు తిన్నాడు. సాధారణ బిల్లుకంటే ఎక్కువ బిల్లు వేసిన పబ్ నిర్వాహకులను యువకుడు ప్రశ్నించడంతో పాటు తాను అంత బిల్లు చెల్లించలేనని తేల్చి చెప్పాడు. దీంతో పబ్ నిర్వాహకులు యువకుడిని బెదిరించి బిల్లు కట్టించుకున్నారని బాధిత యువకుడు మాదాపూర్ పోలీసులను ఆశ్రయించాడు. ఆన్‌లైన్‌లో మోష్ పబ్ రివ్యూలు చూడగా, గతంలో చాలా మంది ఇదే తరహా అనుభవాలను యువతులు, మోష్ పబ్ నిర్వాహకుల నుంచి ఎదుర్కొన్నట్లు గమనించి తాను మోసపోయినట్లు గుర్తించాడు. ఖరీదైన లిక్కర్ పేరుతో తాము ఏర్పాటు చేసుకున్న యువతులకు కోక్ ఇచ్చి బిల్లులు మాత్రం రెండింతలు వసూలు చేస్తున్నారని యువకుడు మాదాపూర్ పోలీసులను ఆశ్రయించాడు. దీంతో మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# 1.2 కోట్ల ఎకరాల్లో ధాన్యం ఉత్పత్తి

## దేశంలో 220 రకాల ధాన్యం పంటలు

## ప్రపంచ వరి సదస్సులో వ్యవసాయ మంత్రి తుమ్మల

**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** దేశానికే తెలంగాణ ధాన్యగారంగా ఉందని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. వరి సాగు చేసే అగ్రగామి రాష్ట్రాల్లో ఇది ఒకటని చెప్పారు. హైదరాబాద్‌లో రెండు రోజుల పాటు జరనున్న ప్రపంచ వరి సదస్సులో మొదటి రోజు శుక్రవారం మరో మంత్రి ఉత్తమకుమార్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యం ఉత్పత్తులకు తమ ప్రభుత్వం ప్రోత్సాహాన్ని ఇస్తోందన్నారు. రాష్ట్రంలో ధాన్యం ఉత్పత్తి 1.2 కోట్ల ఎకరాలకు చేరిందని తెలిపారు. గత ఏడాది 26 మిలియన్ టన్నుల ధాన్యం ఉత్పత్తి చేయడం జరిగిందని పేర్కొన్నారు. దేశంలో దాదాపు 220 రకాల ధాన్యం ఉత్పత్తి అవుతోందని వెల్లడించారు. తెలంగాణ సోనా రకం బియ్యం ప్రపంచ వ్యాప్తంగా మంచి గుర్తింపు లభించిందన్నారు. వరికి లోకల్, గ్లోబల్ మార్కెట్‌లో చాలా డిమాండ్ ఉందని చెప్పారు. ప్రభుత్వ కల్పిస్తున్న ప్రోత్సాహంలో భాగంగా క్వింటా ధాన్యానికి 500 రూపాయల బోనస్ ప్రకటించామన్నారు. ఈ సదస్సు ఎగుమతులకు విస్తృతమైన మార్కెట్ అవకాశాలు కల్పించడంతో పాటు, ప్రపంచ, స్థానిక స్థాయి వ్యాపారుల మధ్య సత్ సంబంధాలు ఏర్పడి కలిసి పనిచేసే వేదికగా ఉపకరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పౌరసరఫరా మంత్రి ఉత్తమకుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు అనుకూలమైనదన్నారు. ఇన్‌పుట్ సబ్సిడీ, నాణ్యమైన విత్తనాలు, ఎరువులను అందించడంతో ధాన్యాన్ని గిట్టుబాటు ధరలకు కొనుగోలు చేస్తున్నామన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధరలకు సేకరిస్తున్నామని చెప్పారు.



ప్రపంచ వరి సదస్సును శుక్రవారం ప్రారంభించిన తర్వాత విత్తనాలను పరిశీలిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. చిత్రంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తదితరులు

వివిధ పధకాలకు గాను పౌష్టికాహార బియ్యం సరఫరా చేస్తున్నామని తెలిపారు. ఈ సదస్సుకు 25 దేశాల ప్రతినిధులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, రైతులు, మిల్లర్ల సంఘాల తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, వ్యవసాయ కార్యదర్శి రఘునందన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు శాఖలో మరో యాప్‌ను హ్యాక్ చేసిన సైబర్ నేరగాళ్లు

## వారం క్రితం హాక్ ఐ, నేడు టిఎస్ కాప్.. పోలీసు డేటాలు ఆన్‌లైన్‌లో వేలం

**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** తెలంగాణ పోలీసు శాఖలో మరో కీలకమైన యాప్‌ను సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేశారు. వారం రోజుల క్రితం హాక్ ఐ అనే యాప్‌ను హ్యాక్ చేసిన సైబర్ నేరగాళ్లు తాజాగా పోలీసు శాఖలో కీలకంగా వున్న టిఎస్ కాప్ యాప్‌ను హ్యాక్ చేసి పోలీసు అధికారులకు సవాల్ విసిరారు.

హాక్ ఐతో పో లిస్తే టిఎస్ కాప్ మరింత కీలకమైనది కావడం గమనార్హం. 2018లో ప్రారంభించిన టిఎస్ కాప్ యాప్‌ను పోలీసు శాఖ కేసుల విచారణ సందర్భంగా ఆయా ప్రాంతాలలో గతంలో జరిగిన ఘటనలను పరిశీలించేందుకు, గస్తీ వాహనాలను క్రమ పద్ధతిలో వుంచేందుకు, అంతర్గత సేవలను వాడుకునేం దుకు వాడుతున్నారు. పోలీసు శాఖలో అందుబాటులో వున్న 54 రకాల సేవలు ఈ యాప్‌లో వున్నాయి.

ఈ యాప్‌లో పోలీసు శాఖరు సం బంధించిన కీలక సమాచారం వుండడం గమనార్హం. హాక్ ఐ యాప్ హ్యాక్ కావడంపై ఓవైపు పోలీసుల విచారణ సాగుతుండగానే టిఎస్ కాప్ యాప్‌ను కూడా సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేయడం అధికారులకు షాక్‌కు గురి చేసింది. శుక్రవారం ఉదయం నుంచి టిఎస్ కాప్ యాప్ హ్యాకింగ్ గురైం దన్న వార్తలు సోషల్ మీడియాలో హల్‌చల్ చేయసాగాయి. 120 డాలర్లకు ఈ యాప్‌లోని కొన్ని అంశాలను అమ్ముతున్నట్లు నేరగాళ్లు బహాటంగా ఎక్స్‌లో పోస్టులు పెడుతూ ప్రకటించడం విశేషం. కాగా ఈ యాప్‌లో పోలీసు శాఖ ఎంతో కష్టపడి రూపొంది ంచిన ఫేస్ మిర్రరింగ్ (ముఖ కవళికల ఆధారంగా నేరగాళ్లను గుర్తించడం. చిన్న తనంలో తప్పిపోయిన వారు ఐదారేళ్ల, పదేళ్ల తరువాత ఎలా వుంటారనే దానిపై రూ పొందించే చిత్రాలు)తో పాటు ఎసిబి, సిఐడి సహా అన్ని విభాగాల డేటా వున్నట్లు తెలుస్తుండగా ఈ సమాచారం అంతా తమ వద్ద అమ్మకాలకు రెడీగా వుందని సైబర్ నేరగాళ్లు చెబుతున్నారు.

12 లక్షలకుపైగా ఫిర్యాదిదారుల సమాచారం, పోలీసుల సేవల వివరాలు ఇందులో వున్నట్లుగా తెలుస్తోంది. కాగా దీనిపై పోలీసు శాఖ ఇప్పటి వరకు స్పందించలేదు.

# అమెరికా స్వాతంత్ర్య దినోత్సవాలు ప్రపంచం మొత్తానికి పండుగ

## యుఎస్ 248వ స్వాతంత్ర్య దినోత్సవాలకు హాజరైన డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 7:** యునైటెడ్ స్టేట్స్ కాన్సలేట్ జనరల్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం గచ్చిబౌలిలోని ఓ ప్రైవేటు హోటల్‌లో జరిగిన యుఎస్ 248 స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిగా రాష్ట్ర డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క హాజరయ్యారు. ఈ సందర్భంగా కాన్సిలేట్ జనరల్ జెన్నిఫర్ లారెన్స్, యుఎస్ ఎంబసీ రేర్ అడ్మిరోల్ ఘనంగా ఆయనకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అమెరికా పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం ప్రసంగిస్తూ ఈ వేడుకలకు తనను ఆహ్వానించిన అమెరికా కాన్సుల్ జనరల్‌కు ధన్యవాదాలు తెలిపారు. అమెరికా 248 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవడం సంతోషకర అంశంగా పేర్కొన్నారు. ఇది ఒక చారిత్రాత్మక అంశం, ప్రజాస్వామ్యాన్ని పరిఢవిల్లేలా చేసిన అమెరికా స్వాతంత్ర దినోత్సవం వేడుకలు ప్రపంచ మొత్తానికి పండుగ అని తెలిపారు. భారత దేశానికి వ్యూహాత్మకంగా కూడా ఆమెరికా మంచి మిత్ర దేశం అని, అమెరికా అతి ప్రాచీన,పెద్దదైన ప్రజాస్వామిక దేశమని అభివర్ణించారు. అమెరికా స్వాతంత్రం మూలంగనే మనం ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, హక్కులను అనుభవిస్తున్నామన్నారు. తెలుగు ప్రజలకు అమెరికాతో అవినాభావ సంబంధం ఉందన్నారు. మన సినిమా షూటింగ్‌లు ఆమెరికాలో ఎక్కువగా జరుగుతాయని, మన పిల్లలు ఉన్నత చదువులకు అమెరికాకు ఎక్కువగా వెళుతుంటారన్నారు. ఉన్నతమైన జీవితం కోసం అక్కడికి వెళుతుంటారని, అమెరికాలో ప్రస్తుతం అతివేగంగా విస్తరిస్తున్న భాష ఏదైనా ఉందా అంటే అది తెలుగు భాష మాత్రమేనని,రాబోయే రోజుల్లో తాను ఇలాంటి వేడుకల్లో తెలుగులోనే మాట్లాడాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు,. భారతదేశ ప్రజలు అభివృద్ధి చెందేందుకు అమెరికా అండగా నిలిచిందన్నారు. భారతీయులను అమెరికన్లు సాదరంగా ఆహ్వానించి అక్కడి పౌరులుగా గౌరవ మర్యాదలు ఇస్తారని వారితో సమానంగా చూసుకుంటారని తెలిపారు. అమెరికా,భారత్ మధ్య స్నేహం విషయానికొస్తే హైదరాబాద్‌కు ప్రత్యేక స్థానం ఉందన్నారు. వ్యాపారం,సంస్కృతి వంటి విషయాల్లో తెలంగాణ అమెరికా మధ్య బలమైన బంధం ఉందని, ఇవి రోజురోజుకు బలపడనున్నాయన్నారు. రాబోయే రోజుల్లో హైదరాబాద్, అమెరికాల మధ్య మరింత బలమైన బంధం ఏర్పడుతుందన్నారు. అటు భారత్,ఇటు అమెరికాలో ప్రస్తుతం ఎన్నికల సంవత్సరం కొనసాగుతుందని, ప్రస్తుతం భారత్‌లో ఎన్నికలు ముగియగా రాబోయే సంవత్సరం అమెరికాలో ఎన్నికలు జరుగనున్నాయన్నారు. ఆ ఎన్నికల్లో అమెరికాలో మంచి నాయకుడిని ఎన్నుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

### జిహెచ్‌ఎంసి ఇన్‌చార్జి కమిషనర్‌గా ఆమ్రపాలి

**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగర పాలక సంస్థ(జిహెచ్‌ఎంసి) ఇంచార్జ్ కమిషనర్‌గా ఆమ్రపాలి కాటాను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ(హెచ్‌ఎండిఎ) జాయిం ట్ కమిషనర్‌గా ఉన్న ఆమ్రపాలికి అదనపు బాధ్య తలు అప్పగించారు. ప్రస్తుతం జిహెచ్ ఎంసి కమిషనర్‌గా ఉన్న రోనాల్డ్‌రోస్ ఈనెల 10వ తేది నుంచి 22వ తేదివరకు సెలవులపై యూరఫ్‌కు వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో ఇన్‌చార్జి కమిషనర్‌గా ఆమ్రాపాలిని నియమిస్తూ శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు.

# ఈ యేడాది బిఎస్సీ బయోమెడికల్ సైన్స్ కోర్సు ప్రారంభం

## 15 కాలేజీల్లో అమలు

## తెలంగాణ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ లింబాద్రి

**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ ఏడాది 2024-25 విద్యా సంవత్సరం నుంచి డిగ్రీ కోర్సుల్లో కొత్తగా బీఎస్సీ బయోమెడికల్ సైన్స్ కోరున్సను ప్రారంభిస్తున్నట్టు తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర విశ్వవిద్యాలయాలలో అండర్ గ్రాడ్యుయేట్ స్థాయి విద్యార్థులకు, మరియు ఆరోగ్య సంరక్షణ రంగాలలో ఉపాధిని పెంపొందించే లక్ష్యంతో ఈ కోర్సును ప్రవేశపెట్టడం జరిగిందని.. ఇది వృత్తిపరమైన కోర్సుని లింబాద్రి తెలిపారు. ఇందుకు సంబంధించి ఆయా రంగాలకి చెందిన వారితో చర్చించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. బీఎస్సీ బయోమెడికల్ సైన్స్ (ఆనర్స్ )గా కోర్సును అందిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలోని 15 డిగ్రీ కాలేజీల్లో ఈ కోర్సును అందిస్తున్నట్టు లింబాద్రి తెలిపారు. కోర్సు పూర్తయిన తరువాత విద్యార్థులు కార్పొరేట్ ఆసుపత్రులు మరియు బయో ఫార్మాస్యూటికల్ పరిశ్రమలతోపాటు డయాగ్నస్టిక్ సెంటర్‌లలో శిక్షణా కార్యక్రమాలు పొందుటకు డిగ్రీ కాలేజీలు మరియు ఆసుపత్రులు, బయోఫార్మస్యూటికల్ పరిశ్రమలతో అవగాహన ఒప్పందం (ఎంవోయూ)పై సంతకం చేయడం జరిగింది. ఈ సహకార ప్రయత్నం విద్యారంగం మరియు పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గించడంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని ప్రొఫెసర్ లింబాద్రి తెలిపారు.

# ఆరోగ్యశ్రీ చెల్లింపులు

ప్రక్రియ ప్రారంభమైనా ప్రగతి లేకపోవడానికి కారణాలపై డిప్యూటీ సిఎం ఆరా తీశారు. ఈ ప్రక్రియను వేగవంతం చేసి ఖజానాకు అదనపు ఆదాయం సమకూర్చాలని కోరారు. హౌసింగ్ బోర్డ్, రాజీవ్ స్వగృహ పథకాల ద్వారా నిర్మించిన ఇల్లు,వచ్చిన ఆదాయం వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యశ్రీ బకాయిలను నెలవారి చెల్లించే పద్దతిని ఆచరణలో పెడుతున్నట్లు తెలిపారు.

>> కున్నారు. రాష్ట్ర ఆదాయం పెంచేందుకు కమర్షియల్ టాక్స్ విభాగంలో తరచూ సమీక్ష సమావేశాలు నిర్వహించాలని ఆయన సూచించారు. ప్రస్తుతం వివిధ బ్యాంకులు,సంస్థలకు చెల్లిస్తున్న రుణాల వడ్డీ రేటును సమీక్ష చేసుకొని,తక్కువ వడ్డీ రేటు ఇచ్చే సంస్థలకు రుణాలు బదలాయింపు చేసుకుని ఆదాయం పెంచుకునే మార్గాలు అన్వేషించాలని రాష్ట్ర డిప్యూటీ సిఎం ఆదేశించారు. ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులు సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నాయని, ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే ఈ

ప్రభుత్వ ఆసుపత్రిలో అమలు చేస్తున్న ప్యాకేజీల ధరలకే ప్రైవేటు ఆసుపత్రిలో ఆయా చికిత్సలు అందించేందుకు వారిని ఒప్పించాలని, ఈ పథకం సామాజిక బాధ్యతలో భాగమని వారికి వివరించాలని, వారితో చర్చలు జరపాలని డిప్యూటీ సిఎం అధికారులను కోరారు.

**ఆరోగ్యశ్రీ బకాయిలపై సమీక్ష**

రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా సామాన్యుడు సంతృప్తి చెందడమే ప్రధాన లక్ష్యమని అధికారులకు సూచించారు. ఆరోగ్యశ్రీ బకాయిలను నెలవారి చెల్లించే పద్ధతిని ఆచరణలో పెడుగుతున్నట్లు తెలిపారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో అమలు చేస్తున్న ప్యాకేజీల ధరలకే ప్రైవేటు ఆసుపత్రిలో ఆయా చికిత్సలు అందించేందుకు వారిని ఒప్పించాలని, ఈపథకం సామాజిక బాధ్యతలో భాగమని వారికి వివరించాలని,వారితో చర్చలు జరపాలని డిప్యూటీ సిఎం అధికారులను కోరారు.

# సికిందరాబాద్ రైల్వేస్టేషన్‌లో గంజాయి పట్టివేత





గంజాయి బ్యాగులతో సికింద్రాబాద్ రైల్వే పోలీసులు

**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో 27కిలోల గంజాయి ప్యాకెట్లు లభ్యమైన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. అర్బన్ రైల్వే డీఎస్‌పీ జావెద్ తెలిపిన వివరాల ప్రకారం, గుర్తు తెలియని వ్యక్తులు ఏకంగా 1వ నెంబరు ఫ్లాట్‌ఫారం మీదు గంజాయి సంచీలు గల ట్రాలీ బ్యాగుని కొన్ని గంటల ముందే వదిలేసి వెళ్ళడంతో రైల్వేపోలీసులకు అనుమాన మొచ్చింది. తమ తనిఖీల్లో భాగంగా అనుమానాస్పదంగా కనిపించిన ట్రాలీ లగేజి బ్యాగును, దానితో పాటు ఉన్న బ్యాక్‌పాక్ బ్యాగునూ స్వాధీనం చేసుకున్న పోలీసులు పరిశీలించి తనిఖీ చేయగా పెద్ద ఎత్తున గంజాయి బయట పడింది. దాంతో గంజాయి బ్యాగులను సీజ్ చేసిన పోలీసులు, మొత్తం 27 కిలోలు ఉంటుందని తేల్చి చెప్పారు. ఈ బ్యాగులను ఎవరు తెచ్చి ఉంటారనే కోణంలో దర్యాప్తు ప్రారంభించారు. గంజాయి స్మగ్లరు పక్క రాష్ట్రం వారయ్యుం టారని అనుమానించిన పోలీసులు, సీసీ టీవీ ఫుటేజిని పరిశీలిస్తున్నారు. తాము అప్పటికే రైల్వేస్టేషన్‌లో తనిఖీలు చేస్తూ ఉండడం చూసి, దొరికిపోతామనే భయంతో నిందితులు గంజాయి లగేజిని అక్కడే వదిలేసి పారిపోయి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు.

# ఐదు నెలలకు సరిపడా రేషన్ సరుకులు ఉన్నాయి

## సివిల్ సప్లై డైరెక్టర్ విఎస్‌ఎన్‌వి ప్రసాద్

**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** ప్రజలకు పంపిణీ చేసే రేషన్ బియ్యానికి ఎలాంటి ఇబ్బదులు లేవని సివిల్ సప్లై డైరక్టర్ విఎస్ఎన్‌వి ప్రసాద్ వెల్లడించారు. 'వానాకాలం వచ్చేసింది ముందస్తు నిల్వల జాడేది' అంటూ మే 30న 'వార్త'లో వచ్చిన కథనానికి స్పందించారు. వర్షాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామాలు, జిల్లాల వ్యాప్తంగా ఐదు నెలలకు సరిపడ నిల్వలు ఉన్నాయన్నారు. జూన్ 2024 నుంచి అక్టోబరు 2024 వరకు పిడిఎస్, ఒడబ్ల్యుఎస్ రైస్ సిద్ధంగా ఉన్నాయన్నారు. కార్డు దారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్నిరకాలుగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతినెల ఏవిధంగా విడుదల చేస్తామో అదేవిధంగా వర్షాకాలంలో విడుదల చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వర్షాల వల్ల ఎలాంటి డ్యామేజ్ కాకుండా జాగ్రలు తీసుకుంటున్నామని ఒక ప్రకటన విడుదల చేశారు.

# ఐర్లాండ్‌పై 12 పరుగుల తేడాతో కెనడా విజయం

## టి20 టోర్నీలో 13వ మ్యాచ్‌లో చివరివరకూ ఐర్లాండ్ పోరాటం





**న్యూయార్క్, జూన్ 8:** టి20 ప్రపంచకప్ టోర్నీలో 13వ మ్యాచ్‌గా జరిగిన కెనడా ఐర్లాండ్ జట్లమధ్య మ్యాచ్‌లో కెనడా విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన కెనడా జట్టు ఏడు వికెట్ల నష్టానికి 137 పరుగులుచేసింది. తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన ఐర్లాండ్ జట్టు చివరి వరకూ పోరాడినా ఫలితం లేకపోయింది. ఏడు వికెట్ల నష్టానికి నిర్ణీత 20 ఓవర్లలో కేవలం 125 పరుగులు మాత్రమే చేయగలిగింది. దీనితో 12పరుగుల తేడాతో కెనడా విజయం సాధించింది. తొలుత కెనడా జట్టులో ఐర్లాండ్ బౌలర్ల ధాటికి టాపార్డర్ విఫలం అయినా నికోలస్ కిర్టన్ (49) వికెట్‌కీపర్ శ్రేయాస్ మొవ్వ (37)లు ఉతికారేసారు. ఐర్లాండ్ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొని జట్టుకు పోరాడే స్కోరు అందించారు. ఈ ఇద్దరి బ్యాటింగ్ మెరుపులతో కెనడా ఏడు వికెట్లనష్టానికి 137 పరుగులుచేసింది. ఐర్లాండ్ బౌలర్లలో మెక్‌కార్తీ, యంగ్ రెండేసి వికెట్లు తీసారు. న్యూయార్క్‌లోని నస్సా కౌంటీ ఇంటర్నేషనల్‌స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో కెనడాకు శుభారంభం దక్కలేదు. ఓపెనర్లు నవ్‌నీత్‌ధలివాల్ ఆరు, ఆరోన్‌జాన్సన్ 14 పరుగులుచేసి స్వల్ప స్కోరుకే ఔట్ అయ్యారు.

యంగ్, డెలాని విజృంభణతో పర్గాత్‌సింగ్ (18) దిల్‌ప్రీత్‌బజ్వా ఏడు పరుగు లకు డగౌట్‌చేరారు. పదిఓవర్లలోనే 53 పరు గులకే వికెట్లుపడిన జట్టునుశ్రేయాస్ మొవ్వ (37)నికోలస్ కిర్‌స్టన్ 49లు ఆదుకునానరు. చకచకా సింగిల్స్, డబుల్స్ తీస్తూ స్కోరు బోర్డు ను కదిలించారు. కాస్త కుదురుకున్నాక ఇద్దరూ బౌండరీలతో చెలరేగారు. ఐదో వికెట్‌కు 75 పరుగులు జోడించడంతో కెనడా నిర్ణీత ఓవర్లలో 137 పరుగులుచేయగలిగింది.

# బిజెపి నేతపై పరువునష్టం దావా

## నాంపల్లి కోర్టుకు దీపాదాస్ మున్షీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 7:** తనపై నిరాధారమైన ఆరోపణలు చేశారని బిజెపి నేత,మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్‌పై ఎఐసిసి తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ నాంపల్లి కోర్టులో రూ.10 కోట్ల పరువు నష్టం దావా వేశారు. ఈ మేరకు శుక్రవారం కోర్టులో 40 నిమిషాల పాటు దీపాదాస్ స్టేట్ మెంట్ రికార్డు చేశారు. తదుపరి విచారణ 2 వారాలకు వాయిదా వేశారు. ఎంపీ ఎన్నికల సందర్భంగా బెంజ్‌కారు,డబ్బులు తీసుకుని దీపాదాస్ మున్షీ రాష్ట్ర నేతలకు ఎంపీ టిక్కెట్లు వచ్చేలా చేశారని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ గతంలో ఆరోపించారు. ఆమె పార్టీలో తన పదవిని అడ్డుపెట్టుకుని క్విడ్ ప్రోకోకు పాల్పడినట్లు ఆరోపించారు. అయితే ఈ ఆరోపణలను అప్పట్లోనే ఖండించిన దీపాదాస్... ఈ ఆరోపణలను నిరూపించాలని ప్రభాకర్‌కు లీగల్ నోటీసులు పంపించారు. ఈ క్రమంలో ఎన్నికలకోడ్ రావడంతో సైలెంట్ అయిపోయారు. ఈ క్రమంలో దీపాదాస్ శుక్రవారంనాడు కోర్టుకు హాజరయ్యారు. దీపాదాస్‌పై వచ్చిన ఆరోపణలపై కాంగ్రెస్ రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి స్పందించారు. ఎవరైనా మహిళ ఎదుగుతుంటే వారిపై నిందలు వేసే పురుషులు ఉంటారని మండిపడ్డారు. ఈ విషయంలో దీపాదాస్ చేస్తున్న పోరాటానికి తన మద్దతు వందకు మూడు వందల శాతం ఉంటుందని చెప్పారు.

# 19 నుంచి 'మట్కా' షూటింగ్



మెగాప్రిన్స్ వరుణ్‌తేజ్ మేడిన్ పాన్ - ఇండియన్ మూవీ మట్కా. పలాస ఫేమ్ కరుణకుమార్ దర్శకత్వంలో రజనీ తాళ్లూరి ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో కలిసి వైర ఎంటర్ టైన్‌మెంట్స్ పై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల నిర్మిస్తున్నారు. ఈ మూవీని హ్యూజ్ కాన్వాస్‌పై హైబడ్జెట్, టాప్ టెక్నికల్ వాల్యూస్‌తోరూపొందిస్తున్నారు. జూన్ 19 నుంచి మట్కా కొత్త షూడ్యూల్ ప్రారంభం కానుంది. ప్రస్తుతం ఈ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ కోసం హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో మ్యాసీవ్ సెట్ నిర్మిస్తున్నారు. వరుణ్‌తేజ్ 4డిఫరెంట్‌లలో కనిపించనున్న ఈచిత్రం మోస్ట్ ఛాలెంజింగ్ క్యారెక్టర్‌లో నటిస్తున్నారు, యావత్ దేశాన్ని కదిలించిన ఒక యదార్థ సంఘటన ఆధారంగా కథ డిఫరెంట్ టైమ్స్‌లో సెట్ చేయబడింది. త్వరలో మరిన్ని ఆసక్తికరమైన అప్‌డేట్‌లు మేకర్స్ తెలియజేస్తాయి.వరుణ్‌తేజ్ పుట్టినరోజు సందర్భంగా ఓపెనింగ్ బ్రాకెట్ టీజర్ విడుదల చేయగా దానికి అద్భుతమైన స్పందన వచ్చింది. టీజర్ సినిమా ప్రిమైజ్‌ని అద్భుతంగా చూపింది. నవీన్‌చంద్ర, పి.రవిశంకర్ వంటి కొన్ని ముఖ్యమైన పాత్రలను పరిచయం చేసింది. ఈ చిత్రానికి ఎ కిషోర్‌కుమార్ సినిమాటోగ్రాఫర్, జివి ప్రకాష్‌కుమార్ మ్యూజిక్ డైరెక్టర్, కార్తీకశ్రీనివాస్ ఆర్ఎడిటర్. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానున్న ఈచిత్రంలో వరుణ్‌తేజ్ సరసన నోరాఫతేహి, మీనాక్షి చౌదరి నటిస్తున్నారు.

# శర్వారి ప్రధాన పాత్రగా 'ముంజ్యా'లో బాహుబలి కనెక్షన్



శర్వారి ప్రధాన పాత్రలో నేష్ విజన్ బ్లాక్ బస్టర్ హారర్ కామెడీ యూనివర్స్‌లో భాగంగా 'ముంజ్యా' అనే చిత్రం రాబోతోంది. ఈ చిత్రంలో సత్యరాజ్ ప్రముఖ పాత్రను పోషించారు. ఇక బాహు బలితో కట్టప్పగా ఫేమస్ అయిన సత్యరాజ్‌తో పని చేసిన అనుభవం గురించి శర్వారి చెబుతూ ఎంతో ఎగ్జైట్ అయ్యారు. ఎస్ఎస్ రాజమౌళి అంటే నాకు ఎంతో ఇష్టం. ఆయన తీసిన బాహుబలికి వీరాభిమానిని. ఈ మూవీని ఎన్నోసార్లు చూశాను. ఇక ఈ చిత్రంలో కట్టప్పగా చేసిన సత్యరాజ్ గారితో స్క్రీన్‌షేర్ చేసుకోబోతోన్నానని తెలియడంతో ఎంతో సంతోషించాను. సెట్‌లో మొదటి రోజు నుండి సత్యరాజ్ అంకిత భావం, నైపుణ్యాన్ని చూసి ఆశ్చర్యపోయాను. ఆయనున్చి చాలా నేర్చుకున్నాను. సత్యరాజ్ సర్‌ని సెట్‌లో చూడడంతో ప్రతిరోజు యాక్టింగ్ వర్క్‌షాప్‌కు హాజరైనట్లుగా ఉంది. అతని బహుముఖ ప్రజ్ఞ, సహనం పరిపూర్ణ ప్రతిభ అన్నింటినీ మించిపోయింది. అది కామిక్ సీన్ అయినా లేదా ఇంటెన్స్ మూవెంట్ అయినా, సత్యరాజ్ సర్ ఎంతో సెటిల్డ్‌గా ప్రతి సన్నివేశానికి జీవం పోశారు. ఆయనతో కలిసి మళ్లీ పని చేయాలని ఉంది. అలాంటి అవకాశం మళ్లీ వస్తుందని ఆశిస్తున్నాను అని అన్నారు. దినేష్ విజన్ సమర్పణలో, ఆదిత్యసర్పోత్దార్ దర్శకత్వం వహించిన ముంజ్యా చిత్రాన్ని దినేష్‌విజన్, అమర్‌కౌశిక్ నిర్మించారు. 2024 జూన్ 7న ఈ చిత్రం థియేటర్లలోకి రాబోతోంది.

# 10న 'కల్కి 2898 ఎడి' ట్రైలర్



ది వెయిట్ ఈజ్ ఫైనల్లీ ఓవర్! అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్, ప్రభాస్, దీపికా పదుకొణె అండ్ దిశాపటానీ నటించిన సైన్స్ ఫిక్షన్ మాగ్నమ్ ఓపస్ 'కల్కి 2898 ఎడి' ట్రైలర్ 10 జూన్ 2024న రిలీజ్ కానుంది. అమెజాన్ ప్రైమ్‌లో బిఅండ్‌బి బుజ్జి ప్రిల్యూడ్ విడుదల తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులు ఈ ఫ్యూచ రిస్టిక్ ఎక్స్‌ట్రావగంజ్ ట్రైలర్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. 'ఏ న్యూ వరల్డ్ అవైట్స్‌కల్కి 2898 ఎడి ట్రైలర్ ఆన్ జూన్ 10 ట్రైలర్ రిలీజ్ డేట్‌ని కొత్త పోస్టర్‌తో అనౌన్స్ చేశారు. పోస్టర్‌లో మనం భైరవను చూడవచ్చు. ప్రభాస్ పర్వతశిఖరంపై నిలబడి ఆకాశంవైపు చూస్తూ కనిపించిన పోస్టర్ అదిరి పోయింది. పోస్టర్‌పైరాసిన 'ఎవ్రీథింగ్ ఈస్ అబౌట్ టు ఛేంజ్' క్యాప్షన్ మరింత క్యూరియా సిటీని పెంచింది. విజనరీ ఫిల్మ్ మేకర్‌నాగ్ అశ్విన్ దర్శకత్వంలో విజువల్ వండర్‌గా రూపొందిన 'కల్కి2898 ఎడి' ఇండియన్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్ అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్, ప్రభాస్, దీపికా పదుకొణె, దిశా పటానీ సహా నటిస్తున్నారు.

# 'సత్యభామ' లో కొత్త కాజల్‌ను చూస్తారు

'గూఢచారి', 'మేజర్' చిత్రాలతో ప్రతిభగల దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు శశికిరణ్ తిక్క. ఆయన ప్రెజెంటర్, స్క్రీన్ ప్లే రైటర్‌గా వర్క్ చేసిన మూవీ 'సత్యభామ'. 'క్వీన్ ఆఫ్ మాసెస్' కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా అవురమ్‌ఆర్ట్స్ బ్యానర్ ఈ చిత్రాన్ని నిర్మించింది. శ్రీనివాసరావు తక్కలపల్లి, బాబీ తిక్క ప్రొడ్యూసర్స్‌గా వ్యవహరించారు. 'సత్యభామ' సినిమాకు సుమన్ చిక్కాల దర్శకత్వం వహించారు. రేపు ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తున్న నేపథ్యంలో మూవీ హైలెట్స్ తెలిపారు. చిత్ర సమర్పకులు, స్క్రీన్ ప్లే రైటర్ శశికిరణ్ తిక్క. 'సత్యభామ' సినిమా ప్రీమియర్స్ వేశాం. చూసిన వాళ్ల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. యూకేలో ఉండే మా మిత్రులు రమేష్, ప్రశాంత్ చెప్పిన కథతో ఈ సినిమా జరుగుతోంది. అది పూర్తయ్యాక సెట్స్ మీదకు తీసుకెళ్లాలని అనుకున్నాం. కాజల్‌కి 'సత్యభామ' కథ చెప్తే ఆమెకు వెంటనే నచ్చింది. అలా ప్రాజెక్ట్ బిగిన్ అయ్యింది. నాకు దర్శకుడిగా చేయాల్సిన ప్రాజెక్ట్స్ ఉన్నాయి. నా స్క్రిప్ట్స్ ప్రిపేర్ చేసుకుంటున్నాను. అందుకే 'సత్యభామ' సినిమాకు దర్శకత్వం వహించాలేదు. పైగా మా అవురమ్ ఆర్ట్స్‌పై మరిన్ని మూవీస్ చేయాలనుకున్నాం. కాను ప్రొడ్యూసర్‌గా అనుభవం రావాలి. డైరెక్షన్ ప్రొడక్షన్‌తో పాటు ఎడిటింగ్ కూడా చేయాలని ఉంది. మూవీ ప్రెజెంటర్‌గా సినిమా మేకింగ్‌లో మరో కోణాన్ని చూశాను. దర్శకుడిగా నేను ప్రొడక్షన్ కాస్ట్‌ను చెప్పినంతలో చేస్తాననే పేరుంది. ఇప్పుడు 'సత్యభామ' నిర్మాతగా అనుభవాలు ఎలా ఉంటాయో తెలిసింది. ఓవరాల్ ప్రొడక్షన్స్ సైడ్ చాలా విషయాలు నేర్చేకున్నాను. సినిమా మేకింగ్‌ను వైడ్ యాంగిల్ నుంచి తెలుసుకున్నా. దర్శకత్వం అమ్మలాంటి పని అయితే నిర్మాతగా ఉండటం నాన్న లాంటి బాధ్యత. ఆమె అలసిపోయి ఉండటం ఎప్పుడూ చూడలేదు. షూటింగ్ టైమ్‌లో ఆమె ఎనర్జీ మా అందరికీ ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చేది. ఈ సినిమాలో కాజల్‌చేసిన యాక్షన్ సీక్వెన్సులు చాలా స్పెషల్. అవి ప్రేక్షకులు అలరిస్తాయి. ముఖ్యంగా ఎమోషన్ ఈ మూవీలో ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అవుతుంది. ఎన్నో పోలీస్ స్టోరీస్ వచ్చినా ఎమోషనల్‌గా 'సత్యభామ' స్పెషల్‌గా ఉంటుంది. ఈ రోజు ఆడియెన్స్‌కు తగినట్లు ప్రెష్ స్టోరీ టెల్లింగ్‌తో ఉండబోతోంది. దర్శకుడు సుమన్ చిక్కాల, నేను, శ్రీచరణ్ పాకాల మేమంతా ఫ్రెండ్స్. కలిసే మూవీస్ చేస్తూంటాం. 'సత్యభామ' సినిమాకు కూడా అలాగే టీమ్ వర్క్ చేశాం. దర్శకుడిగా సుమన్ వర్క్ ఆకట్టుకుంటుంది. ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌గా మా మూవీ ఉంటుంది. అయితే రెగ్యులర్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్స్‌లా కేవలం కేసును క్లూలలతో పట్టుకోవడం కాకుండా కథలో ఎమోషన్ బాగా వర్కవుట్ అయింది. ఫస్ట్ మేము రిలీజ్‌చేసిన సత్యభామ గ్లింప్స్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. అప్పటి నుంచి సీన్స్‌లో కొన్ని ఛేంజెస్ చేశాం. హీరోయిక్ మూవ్‌మెంట్స్ ఈ సినిమాలో ఉంటాయి. అయితే అవి కావాలని పెట్టినట్లు కాకుండా సహజంగా కథ జర్నీలో భాగంగా వస్తుంటాయి. కాజల్ అరవై సినిమాల్లో నటించింది. సత్యభామలో కొత్తకాజల్‌ను ప్రేక్షకులు చూస్తారు. 'సత్యభామ' మూవీలో కాజల్ కాకుండా నవీన్‌చంద్ర, ప్రకాష్ రాజ్, నాగినీడు, హర్షవర్ధన్, రవివర్మ ఇలా మంచి కాస్టింగ్‌కీ రోల్స్ చేశారు. వీళ్లుకాకుండా కొందరు కొత్తవాళ్లు నటించారు. వాళ్లకు ఈ సినిమా రిలీజ్ అయ్యాక మంచి పేరొస్తుంది. ఈ సినిమా టీమ్ చాలా హార్డ్‌వర్క్ అని చెప్పాలి. మేమంతా కలిసే పని చేస్తూ వచ్చామన్నారు.



- మూవీ ప్రెజెంటర్, స్క్రీన్‌ప్లేరైటర్ శశికిరణ్ తిక్క

# 'బర్త్‌డే బాయ్' టైటిల్ గ్లింప్స్ రిలీజ్

ఇప్పుడు రొటిన్ కథలకు కాలం చెల్లింది. అందుకే ఇప్పుడు కొత్త వాళ్లు కొతనత కంటెంట్‌తో వైవిధ్యమైన అప్రోచ్‌తో సినిమాలు తీస్తూ కంటెంట్ ఈజ్ కింగ్ అని నిరూపిస్తున్నారు. ఇప్పుడు తాజాగా అదే కోవలో మరో విభిన్నమైన ఎంటర్‌టైనర్ రాబోతోంది. రవికృష్ణ, సమీర్ మళ్లా, రాజీవ్‌కనకాల ముఖ్య పాత్రల్లో నటిస్తున్న చిత్రం ది బర్త్ డే బాయ్. బొమ్మ బొరుసా పతాకంపై నిర్మాణం జరుపుకుంటున్న ఈ చిత్రానికి విస్కి దర్శకుడు. ఈ చిత్రం టైటిల్ గ్లింప్స్‌ను శుక్రవారం విడుదల చేశారు. మేకర్స్ ఇద్దరూ ఫ్రెండ్స్ మాట్లాడుకుంటున్న ఫన్ని సంభాషణతో ఈ టైటిల్ గ్లింప్స్ ప్రారంభమై చిత్రంలో పాత్రలను పరిచయం చేస్తూ ఓపెన్ అవుతుంది. దర్శకుడు చిత్ర విశేషాలను తెలియ చేస్తూ ఇదొక కామెడీ డ్రామా. చిత్రంలోని ప్రతి పాత్ర ఎంటర్‌టైన్ చేస్తుంది. ఎంఎస్ చదవడానికి విదేశాలకు వెళ్లినప్పుడు ఐదుగురు చిన్ననాటి స్నేహితులకు జరిగిన సంఘటన ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిం చాం. ఈ సినిమా సహజత్వం కోసం సింక్ సౌండ్ వాడాం. కంటెంట్‌తో పాటు మంచి టెక్నికల్ వాల్యూస్‌తో ఈ చిత్రం వుండబోతుంది. ఒకమంచి క్వాలిటీ సినిమాను తెలుగు ప్రేక్షకులకుఅందించడానికి ప్రయత్నించాం. తప్పకుండా చిత్రం అందరికీ నచ్చుతుందనే నమ్మకం.





ఇంటెలిజెంట్‌గా ఉంటుంది. మా రొలెస్‌తో మీరు తెలియకుండా ఇంటరాక్ట్ అవుతారు అని అన్నారు.

'మనమే' ఫ్యామిలీస్ అందరినీ ఎంటర్ టైనర్ చేస్తుంది. ఇందులో డౌటిలేదు. డైరెక్టర్ మారుతి 'మనమే' సినిమా నాకు పెద్ద డ్రీం. ఆడియన్స్ గ్రేట్ ఎక్స్‌పీరి యన్స్, ఎనర్జీని ఫీల్అవుతారు.

# 'మనమే' బ్యూటీఫుల్ ఎంటర్‌టైనర్

డైరెక్టర్ శ్రీరామ్ ఆదిత్య ఛార్మింగ్‌స్టార్ శర్వా తన ల్యాండ్ మార్క్ 35 వ మూవీ 'మనమే'తో హోల్సమ్ ఎంటర్‌టైన్మెంట్‌ని అందించడానికి రెడీగా వున్నారు. ఈ చిత్రంలో కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తున్నారు. ట్యాలెంటెడ్ డైరెక్టర్ శ్రీరామ్‌ఆదిత్య దర్శకత్వంలో, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై రామ్‌సే స్టూడియోస్ ప్రొడక్షన్‌లో నిర్మాత టిజి విశ్వప్రసాద్ అత్యంత గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు.ఇప్పటికే విడుదలైన పాటలు, టీజర్, ఇతర ప్రమోషనల్ కంటెంట్ ట్రెండస్ రెస్పాన్స్‌తో హ్యూజ్‌బజ్‌ని క్రియేట్ చేశాయి. ఈ నేపథ్యంలో మేకర్స్ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ వేడుకలో నిర్మాత టీజీ విశ్వప్రసాద్ శర్వాకు 'ఛార్మింగ్ స్టార్ 'టైటిల్ ఇచ్చారు. ఈ మేరకు రూపొందిన స్పెషల్ మీడియాను ఈవెంట్‌లో ప్రజెంట్ చేశారు. ఈ వేడుకలో స్టార్ డైరెక్టర్స్ మారుతి, శివ నిర్వాణ, సాయిరాజేష్, కిషోర్ తిరుమల అతిథులుగా పాల్గొన్నారు. ఛార్మింగ్ స్టార్ శర్వా మాట్లాడుతూ, స్వామి శరణం. అందరికీ నమస్కారం. ఇకనుంచి అన్ని మంచి రోజులే శ్రీరామ్ మనమే కథ ఎప్పుడో చెప్పారు. యాక్చువల్లీ నేను వేరే కథ చేయాలి. అయితే వరుసగా సీరియస్ సినిమాలు చేసేస్తున్నానని నాకే అనిపించింది. అందరూ కనబడినపుడు మహానుభావుడు ఎక్స్‌ప్రెస్ రాజా, రన్‌రాజా రన్ లాంటి ఎంటర్‌టైనర్స్ చేయమని కోరేవారు. నాకు ఎప్పుడూ కొత్తగా చేయాలనే వుంటుంది. కథల్లో క్యారెక్టరైజేషన్ కొత్తగా వుంటుంది. మనమేలో అలాంటి కొత్త క్యారెక్టరైజేషన్ వుంది. మంచి కథ చేయాలి, ఎంటర్‌టైనింగ్‌గా వుండాలని అనుకున్నాం. అన్నీ సినిమాలు కాదని ఈ సినిమాని ఎంచుకోవడానికి కారణం ఒక బ్యూటీఫుల్ పాయింట్ టైం గురించి. మనిషికి ఇవ్వగలిగే ఓ మంచి గిఫ్ట్ టైం. ఆ సినిమా శ్రీరామ్ఆదిత్య ఈపాయింట్ చక్కగా చెప్పారు. ఈ సినిమా ఖచ్చితంగా బ్లాక్‌బస్టర్ అయ్యి తీరుతుంది. ప్రొడ్యూసర్ టీజీ విశ్వప్రసాద్ మాట్లాడుతూ అందరికీ నమస్కారం. మనసెలబ్రేషన్స్ స్టార్ట్ చేశాం. ఇది కంటిన్యూ చేస్తూ.. మనమే గ్రేట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా అలరిస్తుంది. ఈ సినిమా అద్భుతంగా వచ్చింది. డైరెక్టర్ మారుతి మాట్లాడుతూ, శర్వా డార్లింగ్ నిన్న గెలిచింది. ఫ్యామిలీ అందరినీ ఎంటర్‌టైన్ చేస్తుందడంలో డౌట్ లేదు. కృతి ఈ సినిమా ప్రొడ్యూసర్ బాధ్యత తీసుకుని గొప్పగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావడం ఆనందంగా ఉంది. ఈ సినిమా అందరికీ చాలా పెద్ద ఫిల్మ్ అవుతుంది. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ కృతి మాట్లాడుతూ,మనమే నా ఫస్ట్ ప్రాజెక్ట్. ఈ సినిమా చేసే అవకాశం రావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. డైరెక్టర్ శ్రీరామ్‌ఆదిత్య మాట్లాడుతూ.. మనమే సినిమా నాకు పెద్ద డ్రీం. ఆ డ్రీంని ఆచీవ్ చేయడానికి సపోర్ట్ చేసిన రైటింగ్ టీమ్, లిరిక్ రైటర్స్, నా డైరెక్షన్ డిపార్ట్మెంట్, ప్రొడక్షన్ టీం అందరికీ థ్యాంక్స్. ఇది చాలా స్పెషల్ ఫిల్మ్. టీం అందరికీ థ్యాంక్స్. హీరోయన్ కృతిశెట్టి మాట్లాడుతూ, శర్వాతో సినిమా చేస్తున్నానని మా ఫ్రెండ్స్‌కి చెబితే ఫుల్ ఫ్యామిలీతో వెళ్లి చూస్తామన్నారు. ఈ సినిమా ఫ్యామిలీ ఆడియన్స్‌తోపాటు యూత్ కూడా శర్వాతోకనెక్ట్ అవుతారు. పేరేంట్స్‌తో వచ్చి చూడండి. చాలా ఫీల్‌గుడ్ సినిమా ఇది. శర్వాగారు అద్భుతంగా పెర్ఫార్మ్ చేశారు. ప్రొడ్యూసర్ వివేక్ కూచిబొట్ల మాట్లాడుతూ, మనమే చాలా మంచి సినిమా శర్వా, కృతి, సీరత్, ఆయేషా అందరూ బాగా చేశారు. అందరికీ థ్యాంక్స్. ఈ సినిమా చాలా పెద్ద హిట్ అవుతుంది అన్నారు.





పాయల్ రాజ్‌పుత్ నయా లుక్

# 'యేవమ్' ట్రైలర్ సూపర్




హీరోయిన్ చాందిని చౌదరి, వశిష్టసింహా, భరత్‌రాజ్, ఆషరెడ్డి ముఖ్యతారలుగా రూపొందుతున్న చిత్రం యేవమ్. ప్రకాష్ దంతులూరి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రానికి నవదీప్, పవన్‌గోపరాజు నిర్మాతలు. ఈ సినిమా ట్రైలర్‌ని డైనమిక్ అనిల్ రావిపూడి రిలీజ్ చేసారు. ఈ సందర్భంగా..చాందినిచౌదరి మాట్లాడుతూ, ముందుగా మీడియాకి థ్యాంక్స్, ట్రైలర్ చూపించగానే డైరెక్టర్ అనిల్‌రావిపూడి చాలా ఎక్సైట్ అయ్యి లాంచ్ చేసినందుకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు చెప్పుకుంటున్నాను. 'యేవమ్' అనేది మంచి క్రైమ్ థ్రిల్లర్ సినిమా. జూన్ 14న రిలీజ్ అవుతుంది. నేను మొదటిసారి పోలీస్ ఆఫీసర్ రోల్ చేస్తున్నాను. సైకలాజికల్ ఎమోషన్స్ చాలా ఉంటాయి. ఏ సినిమా అయినా ప్రేక్షకులు చూస్తున్నప్పుడు కొన్ని కొన్ని పాయింట్స్ ప్రీడిక్ట్ చేస్తారు. కానీ ఈ సినిమా వాళ్లు ఏం అనుకున్నా దానికి భిన్నంగా అవుతుంది. అవన్నీ ప్రేక్షకులకి చాలా హై ఇస్తాయి. కథ వికారాబాద్‌లో జరుగుతుంది. తెలంగాణ కల్చర్‌కి సంబంధించిన ఎలిమెంట్స్ కూడా ఉంటాయి. డైరెక్టర్ ప్రకాష్ దంతులూరి మాట్లాడుతూ, ఇప్పటికే ఈ సినిమాకి సంబంధించి క్యారెక్టర్ పోస్టర్స్‌ని రిలీజ్ చేశాం. ప్రతి క్యారెక్టర్‌కి ఒక్కో ట్యాగ్‌లైన్ క్యారెక్టర్‌కి సరిపడా ఇచ్చాం. ఈ 4 విభిన్నమైన క్యారెక్టర్స్, వారి వ్యక్తిత్వాలు ఒక అనుకోని పరిస్థితిలో కలుసుకుని అక్కడ నుండి ప్రయాణం మొదలు పెడితే ఎమవుతుంది అనే థ్రిల్లింగ్ పాయింట్‌తో నడిచే కథ. నరేషన్ చాలా యునిక్‌గా ఉంటుంది. చాలా మంది అడిగారు. ఈ కథ పేరు 'యేవమ్' అంటే ఏంటి? ఇది తెలుగా? హిందా? సంస్కృతమా అని. 'యేవమ్' అంటే ఇది 'ఇలా జరిగింది' అని. ఈ నాలుగు క్యారెక్టర్స్ జర్నీలో కొన్ని టర్నింగ్ పాయింట్స్ ఉంటాయి. ఏది మంచి ఏదో చెడు? ఎవరు మంచి ఎవరు చెడ్డ? అనే నోటుని మేము ప్రేక్షకులకే క్లైమాక్స్ అప్పుడు వదిలేస్తున్నాం. జూన్ 14న రిలీజ్ అవుతుంది. హీరో భరత్‌రాజ్ మాట్లాడుతూ, నేను అభిరామ్ అనే పాత్ర పోషించాను. మా ట్రైలర్ లాంచ్ చేసిన అనిల్ రావిపూడి చాలా థ్యాంక్స్. మాది థ్రిల్లర్ కాబట్టి ఏ చిన్న విషయం బయిటికి చెప్పినా కూడా కథ తెలిసే ఛాన్స్ ఉంది. అందుకని నేను ఏం చెప్పలేను ఇప్పుడు కాని చాలా ఈ థ్రిల్లర్‌లో చాలా హై వస్తుంది.

# అందరి నమ్మకాన్ని నిలబెట్టిన 'భజే వాయువేగం'

ప్రతిష్ఠాత్మక నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ బ్యానర్‌పై హీరో కార్తికేయ గుమ్మకొండ హీరోగా నటించిన సినిమా 'భజే వాయు వేగం' ఐశ్వర్య మీనన్ హీరోయిన్‌గా నటించింది. హ్యాపీ డేస్ ఫేమ్ రాహుల్‌టైసన్ కీలకపాత్రను పోషించారు. ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ కథతో దర్శకుడు ప్రశాంత్‌రెడ్డి, ఈ చిత్రాన్ని రూపొందించారు. అజయ్‌కుమార్ రాజు.పి కోప్రొడ్యూసర్‌గా వ్యవహరించారు. రీసెంట్‌గా వరల్డ్ వైడ్‌గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వచ్చిన 'భజే వాయు వేగం' సినిమా అన్నిచోట్ల నుంచి సూపర్ హిట్ టాక్ తెచ్చుకుని సక్సెస్ ఫుల్‌గా రన్‌అవుతోంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం హైదరా బాద్‌లో థ్యాంక్స్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా డైలాగ్ రైటర్ మధుశ్రీనివాస్ మాట్లాడు తూ, 'భజే వాయువేగం' సినిమాకు మంచి సక్సెస్ అందించిన ప్రేక్షకులకు థ్యాంక్స్. మంచి సినిమా తనను తానే నిలబెట్టు కుంటుంది. తనను తానే ప్రూఫ్ చేసుకుంటుందనేందుకే ఈ సినిమా ఫలి తమే నిదర్శనం. టీమ్ అందరికీ కంగ్రాట్స్ అన్నారు.బీజేఎం అందించిన కపిల్‌కుమార్ మాట్లాడుతూ, 'భజే వాయువేగం' సినిమా మీ టీమ్ అందరికీ ఎన్నో మంచి ఎక్స్‌పిరియన్స్‌లు మిగిల్చింది. భజేవాయువేగం మ్యూజిక్‌కు మంచి పేరు రావడం హ్యాపీగా ఉంది అన్నారు. ఎడిటర్ సత్యాజి మాట్లాడుతూ, నేను, డైరెక్టర్ ప్రశాంత్ ఫ్రెండ్స్. యూవీలో రన్‌రాజా రన్ నుంచి వర్క్‌చేస్తున్నాం. 'భజే వాయువేగం'తో డైరెక్టర్ ప్రశాంత్ హిట్ రావడం నాకుఏంతో ఆనందాన్నిచ్చింది. మా అందరికీ సపోర్ట్ ఇచ్చిన యూవీ సంస్థకు థ్యాంక్స్ చెబుతున్నామన్నారు. యాక్టర్ రాహుల్ టైసన్ మాట్లాడుతూ, 'భజే వాయు వేగం' సినిమాకు విజయాన్ని అందించినప్రేక్షకులకు థ్యాంక్స్. నాకే ఇలాంటి మంచి మూవీలో అవకాశం ఇచ్చిన యూవీ సంస్థకు థ్యాంక్స్. భజేవాయువేగం సినిమా టీమ్ అందరికీ కంగ్రాట్స్‌చెబుతున్నా అన్నారు. దర్శకుడు ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ, 'భజేవాయువేగం' మంచి సినిమా కాబట్టే ప్రేక్షకులు తమ మౌత్‌టాక్‌తో అందరికీ తెలియజేసేలా చేశారు.



# లోక్‌సభ ఎంపిల వేతనం, అలవెన్స్‌లు



న్యూఢిల్లీ, జూన్ 7: లోక్‌సభ ఎన్నికలు పూర్తయ్యాయి. మరో రెండురోజుల్లో కేంద్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరబోతోంది. ఈ ఎన్నికల్లో ప్రధాని మోదీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి విజయం సాధించిన విషయం తెలిసిందే. ఎన్డీఏ కూటమికి 292 సీట్లు రాగా, ఇండియా కూటమికి 232 సీట్లు వచ్చాయి. ఇక కొత్తగా ఎన్నికైన పార్లమెంట్ సభ్యులు ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇక వారికి ఢిల్లీలో కేంద్రం అన్నిరకాల సదుపాయాలను కల్పిస్తుంది. ప్రతి ఎంపీ నెలకు రూ. లక్ష జీతం, వసతి, ఉచిత విదేశీ ప్రయాణాలు... సహా ఇతర అలవెన్స్‌లు పొందుతారు. ఈ నేపథ్యంలో ఎంపిల జీతాలు, ఇతర ప్రోత్సాహకాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

ప్రతి ఎంపి నెలకు రూ. లక్ష జీతం అందుకుంటారు. నియోజకవర్గ అలవెన్స్ కింద నెలకు రూ. 70వేలు, ఆఫీస్ ఖర్చుల కింద నెలకు మరో 60వేలు కూడా ప్రతి ఎంపికి చెల్లిస్తారు. ఇందులో స్టేషనరీ, టెలికమ్యూనికేషన్ సిబ్బంది జీతాలు మొదలైనవి ఉంటాయి. ఇవే కాకుండా.. పార్లమెంటరీ సెషన్ సమయంలో ఎంపీలకు రోజుకు రూ. 2వేలు అదనంగా చెల్లిస్తారు. యేడాదిలో 34సార్లు ఎంపితోపాటు ఆయన భార్యకు ఉచిత విమాన ప్రయాణం కల్పిస్తారు. అధికారిక, వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉచిత ఫస్ట్‌క్లాస్ రైలు ప్రయాణం కూడా చేయొచ్చు. ఇక రోడ్డు రవాణా అయితే, కిలోమీటరుకు రూ. 16 చొప్పున చెల్లిస్తారు. ఎంపిలకు ఐదేళ్ల పదవీకాలంలో కేంద్రప్రభుత్వం అద్దెరహిత వసతి కల్పిస్తుంది. సీనియారిటీని బట్టి బంగ్లాలు, ఫ్లాట్లు, హాస్టల్ గదుల్లో ఫ్రీగా ఉండే వెసులుబాటు ఉంటుంది. అధికారిక వసతి వద్దనుకున్న వారు నెలకు రూ. 2,00,000 గృహ భత్యాన్ని క్లెయిమ్ చేసుకునే వీలుంటుంది. ఎంపీలు, వారి కుటుంబసభ్యులు కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం (సిజిహెచ్ఎస్) కింద ఆరోగ్య సేవలు ఉచితంగా పొందవచ్చు. ఇందులో ప్రభుత్వ ఆస్పత్రులతోపాటు, ఈ పథకం కింద వచ్చే ప్రైవేట్ ఆస్పత్రుల్లోనూ వైద్య సేవలను ఉచితంగా పొందొచ్చు. పదవి కోల్పోయిన తర్వాత మాజీ ఎంపిలకు ఒక్కొక్కరికి నెలకు రూ.25వేల పింఛన్ వస్తుంది. ప్రతియేడాది నెలకు రూ.2,000 ఇంక్రిమెంట్ కూడా పొందుతారు. మూడు టెలిఫోన్లను ఉపయోగించుకోవచ్చు. వాటిని తనకు ఇష్టమైనచోట యేడాదిలో 1,50,000 టెలిఫోన్ కాల్స్ ఫ్రీ.వారు తమ నివాసాలు, కార్యాలయాల్లో ఉచిత హైస్పీడ్ ఇంటర్నెట్ కనెక్షన్లనుకూడా పొందుతారు.యేటా 50,000 యూనిట్ల వరకు ఉచితవిద్యుత్, 4,000 కిలోలీటర్ల వరకు ఉచిత నీరు అందిస్తారు.



## క్షమాపణలు కోరిన బ్రిటన్ ప్రధాని రిషి సునాక్

### డి డే సంబరాల నుంచి అర్ధాంతరంగా వెనుదిరిగినందుకు..

లండన్, జూన్ 7: బ్రిటన్ ప్రధాని రిషిసునాక్ క్షమాపణలు కోరారు. డి డే సంబరాల నుంచి అర్ధాంతరంగా వెళ్లిపోయినందుకు సారీ చెప్పారు. తప్పు జరిగినట్లు ఆయన అంగీకరించారు. ఫ్రాన్స్‌లోని నార్మండీలో జరుగుతున్న డి డే సెలబ్రేషన్‌లో పాల్గొనేందుకు వెళ్లిన రిషి సునాక్.. అకస్మాత్తుగా ఆ కార్యక్రమంలో పాల్గొనకుండానే మళ్లీ స్వదేశానికి పయనం అయ్యారు. అయితే ఓ టివికి ఇంటర్వ్యూ ఇచ్చిన ఆయనపై విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో రిషి సునాక్ క్షమాపణలు కోరారు. ప్రతి ఇంటి నుంచి సుమారు రెండు వేల పౌండ్ల పన్ను వసూలు చేయనున్నట్లు ఇటీవల రిషి సునాక్ పేర్కొన్న నేపథ్యంలో విపక్షాల నుంచి ఆయన తీవ్ర ప్రతిఘటన ఎదుర్కొంటున్నారు. అయితే తాను ఆ అంశంపై అబద్ధం చెప్పలేదంటున్నారు. బ్రిటన్‌లో త్వరలో ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే.

# రష్యా నదిలో మునిగి నలుగురు భారతీయ వైద్య విద్యార్థులు మృతి



మాస్కో, జూన్ 7: రష్యాలో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. సెయింట్ పీటర్స్‌బర్గ్ ప్రాంతంలోని ఓ నదిలో నలుగురు భారతీయ వైద్య విద్యార్థులు కొట్టుకుపోయారు. వీరిలో ఒకరి మృతదేహాన్ని రెస్క్యూ సిబ్బంది వెలికితీయగా మిగిలిన వారి కోసం గాలిస్తున్నారు. సెయింట్ పీటర్స్‌బర్గ్‌లోని యరోస్లావ్ ది వైజ్ నొవ్‌గోరోడ్ స్టేట్ యూనివర్సిటీలో చదువుతున్న కొందరు భారతీయ విద్యార్థులు ఈ నెల 5న తమకు సమీపంలోని వోల్ఖోవ్ నది ఒడ్డున వాకింగ్‌కు వెళ్లారు. వారు నడుస్తుండగా ఓ విద్యార్థిని ప్రమాదవశాత్తూ నీటిలోకి జారిపడింది. ఆమెను కాపాడేందుకు నలుగురు విద్యార్థులు నదిలోకి దిగారు. ఈ ప్రయత్నంలో ముగ్గురు కొట్టుకుపోగా ఓ అమ్మాయిని స్థానికులు కాపాడారు. సమాచారమందుకున్న స్థానిక పోలీసులు, రెస్క్యూ సిబ్బంది తక్షణమే అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఇందులో ఓ విద్యార్థి మృతదేహాన్ని గుర్తించగా.. మిగతా మృతదేహాల కోసం గాలిస్తున్నారు. మృతులను హర్షల్ అనంతరావు, జీషన్ పింజారీ, జియా పింజారీ, మాలిక్ మహమ్మద్ యాకూబ్‌గా గుర్తించారు. వీరిలో జీషన్, జియా, హర్షల్‌ది మహారాష్ట్రలోని జల్‌గావ్ జిల్లా. ఆ జిల్లా కలెక్టర్ ఆయుష్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల మృతిని ధ్రువీకరించారు. వారి మృతదేహాలను భారత్‌కు తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రమాదంపై సెయింట్‌పీటర్స్‌బర్గ్‌లోని భారత దౌత్యకార్యాలయం స్పందించింది. ఇది దురదృష్టకర ఘటన అని, బాధిత కుటుంబాలకు అన్నివిధాలా సాయమందిస్తామని తెలిపింది.

# పరువు నష్టం కేసులో రాహుల్‌కు బెయిల్

బెంగళూరు, జూన్ 7: కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీకి పరువునష్టంకేసులో శుక్రవారం కర్ణాటక కోర్టు బెయిల్ మంజూరుచేసింది. ఈనెల ఒకటవ తేదీ 42వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ఎదుట హాజరుకావాలనిమేజిస్ట్రేట్ ఉత్తర్వులు జారీచేయడంతో శుక్రవారం రాహుల్ గాంధీ కోర్టుకు హాజరయ్యారు. అంతకుముందు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిప్యూటి సిఎం డికెశివకుమార్‌లకు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈకేసులోప్రధానంగా కర్ణాటక ప్రదేశ కాంగ్రెస్ కమిటీ విడుదలచేసిన అవినీతి రేట్‌కార్డ్ ప్రకటనలపై బిజెపి తీవ్రంగా స్పందించింది. ప్రభుత్వశాఖల్లో వివిధపోస్టులు భర్తీ, బదలీలకు సంబంధించి స్పష్టమేన రేట్లు, కమిషన్లు బిజెపి ప్రభుత్వం నిర్ణయించిందని కెపిసిసి ఆరోపించింది. ఈప్రకటనలపై బిజెపి స్పందించి అవాస్తవమని కొట్టివేసింది. ఇదంతా ఊహాజనితమేనని కాంగ్రెస్‌పై ధ్వజమెత్తింది. డబుల్ ఇంజన్ సర్కార్ అన్న తమ నినాదాన్ని వక్రీకరించి ట్రబుల్ ఇంజన్ సర్కార్‌గా ప్రచారం చేసారని, బిజెపి ప్రతిష్టను దిగజార్చేవిధంగా కాంగ్రెస్ ప్రకటనలు ఇచ్చిందన్నారు. జూన్ ఒకటవ తేదీ కోర్టు గాంధీ దాఖలుచేసిన దరఖాస్తును పరిశీలించి ఆయన వ్యక్తిగతంగా హాజరుకావాలని ఆదేశించింది. దీనితో రాహుల్ ఏడో తేదీ ఇతర నేతలందరితో కలిసి వచ్చి న్యాయమూర్తిఎదుట హాజరయ్యారు. గత ఏడాది జూన్ నెలలో బిజెపి ఫిర్యాదు దాఖలుచేస్తూ బిజెపిప్రతిష్టను వక్రీకరించేవిధంగా



2023 మే ఐదో తేదీ ప్రకటనలు ప్రధాన దిన పత్రికల్లో ఇచ్చారని, అవినీతి రేట్‌కార్డ్ శీర్షికన బిజెపిబసవరాజ్‌బొమ్మై ప్రభుత్వాన్ని 40శాతం కమిషన్ సర్కారుగా ప్రచారంచేసి పార్టీని అప్రతిష్టపాలు చేసారని బిజెపి పరువు నష్టంకేసు దాఖలు చేసింది.

# పరువు నష్టం కేసులో దోషిగా మేధాపాట్కర్..

### తీర్పును జులై1కి రిజర్వ్ చేసిన ఢిల్లీ కోర్టు

న్యూఢిల్లీ, జూన్7: పరువు నష్టం కేసులో దోషిగా తేలిన నర్మదా బచావో ఆందోళన్ ఉద్యమకారిణి మేధాపాట్కర్ కేసులో తీర్పును ఢిల్లీలోని సాకేత్ కోర్టు జులై1కి రిజర్వ్ చేసింది. ఈ కేసులో జులై 1న తీర్పు వెల్లడించనున్నట్లు తెలిపింది. ప్రస్తుత ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్, ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ చైర్మన్ వికె సక్సేనా మేధాపాట్కర్‌పై పరువు నష్టం దావా వేశారు.ఈ కేసులో మేధాపాట్కర్‌ను దోషిగా తేలుస్తూ మే 24న సంచలన తీర్పు వెలువరించింది. అయితే శిక్షపై మే 30వరకు వాదనలు విన్నది. కేసు పూర్వాపరాలు పరిశీలించిన న్యాయస్థానం శిక్ష



ఖరారును మాత్రం జులై 1కి రిజర్వ్ చేసింది. కాగా పాట్కర్, సక్సేనా మధ్య 2000 సంవత్సరం నుంచి చట్టసంబంధ పోరాటం కొనసాగుతూ వస్తున్నది. నర్మదా బచావో ఆందోళన్‌కు వ్యతిరేకంగా, తనకు వ్యతిరేకంగా వికె సక్సేనా ప్రచార ప్రకటనలు ఇచ్చారని 2000 సంవత్సరంలో మేధాపాట్కర్ దావా వేయడంతో వారి మధ్య వివాదం మొదలైంది. సక్సేనా అప్పుడు అహ్మదాబాద్‌కు చెందిన స్వచ్ఛంద సంస్థ నేషనల్ కౌన్సిల్ ఫర్ సివిల్ లిబర్టీస్‌కు అధిపతిగా ఉన్నారు. మేధాపాట్కర్ దావా నేపథ్యంలో వికె సక్సేనా ఆమెపై రెండు దావాలు వేశారు. మేధాపాట్కర్ తన గౌరవానికి భంగం కలిగించే వ్యాఖ్యలు చేశారని ఒక దావా, టివి ఛానెల్‌లో తన పరువుకు నష్టం కలిగించే ప్రకటన ఇచ్చారని మరో దావా వేశారు. ఈ నేపథ్యంలో పరువు నష్టం కేసులో మేధాపాట్కర్‌ను ఢిల్లీలోని సాకేత్ కోర్టు ఈ నెల 24న దోషిగా ప్రకటించింది. ఇవాళ శిక్షను జులై 1కి రిజర్వ్ చేసింది.

# అంతరిక్ష కేంద్రంలో సునీత డ్యాన్స్..



వాషింగ్టన్, జూన్7: భారత సంతతి వ్యోమగామి సునీతావిలియమ్స్ అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం చేరుకున్నారు. ఆమెతోపాటు మరో వ్యోమగామి బుచ్‌విల్ మోర్‌లు సైతం ప్రయాణించిన బోయింగ్ స్టార్‌లైనర్ వ్యోమనౌక విజయవంతంగా ఐఎస్ఎస్‌కు అనుసంధానమైంది. ఈ సందర్భంగా వ్యోమగాములకు అక్కడ ఘన స్వాగతం లభించింది. సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న సంప్రదాయం ప్రకారం గంటకొట్టి వారిని ఆహ్వానించారు. ఐఎస్ఎస్‌కు చేరుకున్న సునీత డ్యాన్స్ చేసి తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. అక్కడే ఉన్న మరో ఏడుగురు వ్యోమగాములను ఆలింగం చేసుకుని తన సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఐఎస్ఎస్‌లో భారరహిత స్థితి ఉంటుందనే విషయం తెలిసిందే. ఆ పరిస్థితుల్లో సునీత చేసిన డ్యాన్స్ అందరినీ ఆకట్టుకుంటోంది. అనంతరం ఆమె మాట్లాడుతూ ఐఎస్ఎస్‌లో ఉన్న వారంతా తన కుటుంబ సభ్యుల్లాంటి వారని పేర్కొన్నారు. వారిని కలిసిన సందర్భంగా తాను ఆ విధంగా వేడుక చేసుకున్నానని తెలిపారు. బోయింగ్ సంస్థ రూపొందించిన స్టార్‌లైనర్‌కు ఇది తొలి మానవసహిత యాత్ర. అంతకుముందు హీలియం లీకేజీ కారణంగా వ్యోమనౌకలోని గైడెన్స్, కంట్రోల్ థ్రస్టర్లలో ఇబ్బందులు తలెత్తాయి. ఫలితంగా గంట ఆలస్యమైనప్పటికీ, ఐఎస్ఎస్‌తో అనుసంధానం కాగలిగింది. ఐఎస్ఎస్‌కు చేరే క్రమంలో వ్యోమనౌకలోని నియంత్రణ వ్యవస్థలను సునీత, విల్‌మోర్‌లు కొద్దిసేపు పరీక్షించారు. మార్గమధ్యంలోనే ఈ క్యాప్సూల్‌ను హీలియం లీకేజి సమస్య వేధించింది. అయితే దీనివల్ల వ్యోమగాములకు ఎలాంటి ఇబ్బంది లేదని బోయింగ్ ప్రతినిధి తెలిపారు. వ్యోమనౌకలో పుష్కలంగా హీలియం నిల్వలు ఉన్నాయని చెప్పారు. భారతసంతతికి చెందిన సునీతా విలియమ్స్‌కు ఇది మూడో రోదసి యాత్ర. గతంలో ఆమె 2006, 2012 లో ఐఎస్ఎస్‌కు వెళ్లారు. మొత్తం 50 గంటల 40 నిమిషాల పాటు స్పేస్‌వాక్ నిర్వహించారు. 322 రోజులపాటు అంతరిక్షంలో గడిపారు. ఆమె ఒక మారథాన్ రన్నర్. ఐఎస్ఎస్‌లో ఓసారి మారథాన్ కూడా చేశారు. మునుపటి అంతరిక్ష యాత్రలో ఆమె భగవద్గీతను వెంట తీసుకెళ్లారు. ఈసారి గణేషుడి విగ్రహాన్ని తీసుకెళుతున్నట్లు వెల్లడించారు.

# ప్రధాని మోడీకి సంకీర్ణాన్ని నడిపే లక్షణాలు లేవు : గొగోయ్

గువాహటి, జూన్ 7: ప్రధాని నరేంద్ర మోడీ సంకీర్ణ సర్కారు నడిపే లక్షణాలు లేవని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గౌరవ్ గొగోయ్ అన్నారు. ఆయన వచ్చేఐదేళ్ల కాలంలో పూర్తికాలం ప్రధానిగా కొనసాగడం సందేహాస్పదమే అని గొగోయ్ వ్యాఖ్యానించారు. సంకీర్ణ సర్కారు నడి పించడం అంతసులువు కాదని అభిప్రాయ పడ్డారు. సంకీర్ణ ప్రభుత్వాన్ని పూర్తికాలం నడపాలంటే విశాల హృదయం ఉండాలని ఎదుటి వారి అబిప్రాయలను ఓర్పుగా వినే మనసు ఉండాలని, అదరినీ కలుపుపోయే మనస్తత్వం ఉండాలని మోడీలో ఈ లక్షణాలేవి లేవని ఆయన వ్యాఖ్యానించారు.ప్రధాని మోడీ సుదీర్ఘకాలం ఉత్తర ప్రదేశ్ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. వారణాసిలో మోడీ కంటే డబుల్ మెజార్టీ వచ్చిందని వ్యాఖ్యా నించారు. ఈసారి బీజేపీ స్పష్టమైనమెజార్టీ రాలేదని గౌరవ్‌గురు_చేశారు. ఇప్పుడు మిత్రపక్షాల అండతో ప్రభుత్వం నడపాల్సి ఉంటుంది,ఐదేళ్లు నడపడంపూ తనకు అనుమానంగా ఉందని గొగోయ్ చెప్పారు.




# బాలీవుడ్ మౌనంపై కంగన రనౌత్ ఆగ్రహం



న్యూఢిల్లీ, జూన్ 7 : చండీగఢ్ ఎయిర్‌పోర్ట్ బీజేపీ ఎంపీ కంగనా రనౌత్‌ని కానిస్టేబుల్ చెంపదెబ్బ కొట్టిన ఘటనలో బాలీవుడ్ మౌనంపై కంగన స్పందించింది.శుక్రవారం ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసి అనంతరం ఆ పోస్ట్‌ను ఆమె తొలగించింది. ఈ ఘటనపై మీరు వేడుక చేసుకొంటూ ఉండవచ్చు. లేదా నిశ్శబ్దంగా ఉండవచ్చు. రేపు మీ దేశంలో లేదా ప్రపంచంలో మరో చోట మీరు వెళ్తున్నప్పుడు ఇజ్రాయెల్‌కు చెందిన వారు కానీ పాలస్తీనాకు చెందిన వారు కానీ మీ పనో మీ పిల్లలపైనో దాడి చేస్తే నేను మౌనంగా వుండను. మీ హక్కుల కోసం పోరాడుతాను. అది మీరు చూస్తారని కంగనా రనౌత్ పేర్కొన్నారు. గతంలో పంజాబ్ రైతులు.. ఢిల్లీ సరిహద్దుల వద్ద ఆందోళన చేపట్టారు. ఆ క్రమంలో వారి ఆందోళనపై కంగనా రనౌత్ వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలోనే కానిస్టేబుల్ కుల్వీందర్ కౌర్.. ఆమెపై దాడి చేసిందని ఓ చర్చ అయితే జరుగుతుంది. మరోవైపు ఇజ్రాయెల్,పాలస్తీనా యుద్ధం నేపథ్యంలో బాలీవుడ్‌లోని పలువురు హీరోయిన్లు ఈ అంశంపై కీలక వ్యాఖ్యలు చేశారు. అందులో భాగంగా కంగనా రనౌత్ ఇన్‌స్టా వేదికగా అలా స్పందించారనే ఓ చర్చ సైతం సాగుతుంది.

## యుపి బిజెపి చీఫ్ రాజీనామా

లక్నో, జూన్ 7: యుపి బిజెపి చీఫ్ చౌదరి భూపేంద్రసింగ్ తన రాష్ట్ర అధ్యక్షపదవికి రాజీనామాచేసారు. ముందురోజే ఆయన తన రాజీనామాలేఖను పార్టీ జాతీయ అధ్యక్షుడికి పంపించినట్లు తెలిపారు. పార్టీ లోక్‌సభ ఎన్నికల్లో పనితీరు పడిపోయినందుకుగాను నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామాచేసారని చెపుతున్నారు. అయితే పార్టీపరంగా ఎలాంటి అధికారిక ధృవీకరణ మాత్రం రాలేదు. కాషాయ పార్టీ 80 మంది సభ్యులున్న యుపిలో కేవలం 33



సీట్లుమాత్రమే సాధించింది. 36 స్థానాలు సమాజ్‌వాది పార్టీ సాధించగా ఆరుస్థానాల్లో కాంగ్రెస్, రెండుస్థానాల్లో ఆర్‌ఎల్‌డి, ఒకస్థానం ఆజాద్ సమాజ్‌పార్టీ గెలుచుకున్నాయి. మరోక స్థానం అప్నాదల్ గెలుచుకుంది. యుపిలో అతితక్కువ స్థానాల్లో బిజెపి గెలవడం,పార్టీపరంగా కొంతనష్టం జరి గిందని, పార్టీ పనితీరు బాధ్యతవహిస్తూ రాజీ నామా చేస్తున్నట్లు భూపేందర్‌సింగ్ స్పష్టం చేసారు.

# బెంగళూరు విమానాశ్రయంలో 9 కిలోల బంగారం స్వాధీనం

బెంగళూరు, జూన్7: బెంగళూరులోని విమానాశ్రయాల్లో రెండు వేర్వేరు ఘటనల్లో కస్టమ్స్ అధికారులు 9 కిలోల బంగారాన్ని పట్టుకున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. 6.29 కోట్ల విలువైన 9 కిలోల బంగారాన్ని డిపార్ట్‌మెంట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ స్వాధీనం చేసుకున్నట్లుగా అధికారులు వెల్లడించారు.




బ్యాంకాక్ నుంచి బెంగళూరు వస్తున్న విమానంలో అక్రమంగా బంగారాన్ని తరలిస్తున్నట్లుగా అధికారులకు సమాచారం అందింది. దీంతో వారు అప్రమత్తమై బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగిన థాయ్ ఎయిర్‌వేస్ విమానంలో తనిఖీలు నిర్వహించారు. విమానంలోని ఓ మూలలో దాచిన ఓ హ్యాండ్ బ్యాగ్‌లో రూ.4.77 కోట్ల విలువైన 6.834 కిలోల బంగారు బిస్కెట్లను డిఆర్ఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. బ్యాగ్ లోపల ఉన్న ఆధారాల ద్వారా దానిని విమానంలో వదిలివేసిన ఇద్దరు ప్రయాణికులను అదుపులోకి తీసుకున్నారు. ఈ విచారణలో భాగంగా బంగారాన్ని అక్రమంగా తరలిస్తున్నట్లుగా వారు అంగీకరించారన్నారు. మరో ఘటనలో బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో దుబాయ్ నుంచి వచ్చిన ఎమిరేట్స్ విమానంలో రూ.1.52కోట్ల విలువైన 2.18కిలోల బంగారాన్ని డిఆర్ఐఅధికారులు స్వాధీనంచేసు కున్నారు.దీనిని విమానంముందు భాగంలోని లావెటరీలోదాచి తరలిస్తున్నారని అధికారులు తెలిపారు.

## తమకు పెళ్లి చేయాలంటూ పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన బాలికలు

లక్నో, జూన్ 7: తమకు పెళ్లిచేయాలంటూ పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన ఇద్దరు బాలికలను చూసిన పోలీసులు నోరెళ్లబెట్టారు. ఉత్తరప్రదేశ్‌లోని సహారాన్‌పూర్‌లో జరిగిందీ ఘటన. 14,15 ఏళ్ల వయసున్న ఇద్దరు బాలికలు బుధవారంచేతిలో చెయ్యేసుకుని పోలీస్‌స్టేషన్‌కువెళ్లారు. విషయం ఏమిటని పోలీసులుప్రశ్నించగా వారు చెప్పింది విని నిర్ఘాంతపోయారు. తామిద్దరం ప్రేమించుకున్నామని ఒకరిని విడిచి మరకొరం జీవించలేమని దయచేసి తమకు పెళ్లిచేసి జీవితాంతం కలిసి ఉండేలా చూడాలని అభ్యర్థించారు. వారి అభ్యర్థనకు షాక్ అయిన పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చే ప్రయత్నం చేసారు. అది సరికాదని మీరింకా బాలికలేనని సమాజం హర్షించదని నచ్చచెప్పే ప్రయత్నంచేసారు. అయినా వారు వినిపించుకోలేదు సరికదా కాదంటే ఆత్మహత్య చేసుకుంటామని బెదిరించే ప్రయత్నంచేసారు. చివరికి ఇలా కాదని వారి తల్లితండ్రులను పిలిపించిన పోలీసులు వారి సమక్షంలో మరో రెండుగంటలు కౌన్సెలింగ్ ఇచ్చి బాలికలను ఒప్పించి పంపించడంతో కథ సుఖాంతమైంది.

# కంగనను కొట్టిన కానిస్టేబుల్ సస్పెన్షన్



### అరెస్టు చేసిన పోలీసులు

### రైతులను కించపరిచిందనే కొట్టా..

న్యూఢిల్లీ, జూన్ 7: బాలివుడ్‌నటి ఎంపి కంగనా రనౌత్‌ను ఎయిర్‌పోర్టులో చాచి లెంపకాయ కొట్టిన సిఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ కుల్వీందర్‌కౌర్‌ను అధికారులు సస్పెండ్‌చేసారు. అంతేకాకుండా ఆమెను అరెస్టు చేసారు. ఈసందర్భంగా ఆమె తన సోషల్‌మీడియా ఖాతాలో చేసిన పోస్టు వైరల్ అయింది. ఈ ఉద్యోగం పోతుందని తాను భయపడటంలేదని, ఇలాంటి ఉద్యోగాలు వేలు వచ్చినా తనతల్లి గౌరవం కోసం తాను వదిలేస్తానని చెప్పింది. ఢిల్లీ విమానం కోసం వేచి ఉన్న సమయంలోనే ఛండీఘర్ ఎయిర్‌పోర్టులో ఆమెను చెంపదెబ్బకొట్టింది. రైతులను అగౌరవపరిచేవిధంగా మాట్లాడారని ఈ నిరసనలో తన తల్లికూడా పాల్గొందని అందుకే కొట్టానని ధైరనయంగా చెప్పింది. శుక్రవారం ఆమెపై కేసు నమోదు చేసి అరెస్టు చేసారు. రైతుల నిరసనలో కంగనా కించపరుస్తూ వ్యాఖ్యలు చేసిందని, రైతులు వందరూపాయలు తీసుకుని నిరసనలో కూర్చున్నారని వ్యాఖ్యానించిందని, తన తల్లి కూడా ఈ నిరసనలో కూర్చుందని కంగనా ఇపుడు తన తల్లికూడా వందరూపాయలు తీసుకున్న రైతుగా మారుతుందా అని ప్రశ్నించింది. ఎయిర్‌పోర్టులో చెక్‌ఇన్ కౌంటర్‌వద్దకు వెళుతున్న సందర్భంగానే కౌర్, కంగనాలమధ్య వాగ్వాదం పెరిగింది. అయితే విడియలో కంగనా ఆమెను కొట్టినట్లు రికార్డు కాలేదు. ముందు శాంతంగానే ఉన్నా రనౌత్ తర్వాత పంజాబ్‌లో ఉగ్రవాదం పెరుగుతున్నదని విమర్శలు చేసారు. చెక్‌ఇన్ కౌంటర్‌వద్ద ఈకానిస్టేబుల్ తనకోసం వేచి ఉండి తాను ఆప్రాంతం నుంచి వెళుతుండగా తనను కొట్టిందని కంగనా చెప్పింది. తాను రైతులకు మద్దతిస్తానని, నేను క్షేమంగానే ఉన్నానని అయితే పంజాబ్‌లో ఉగ్రవాదం పెరుగుతున్నదనే ఆందోళనగా ఉందని, ఈ ముప్పును మనం ఎలా ఎదుర్కొనగలమని ప్రశ్నిస్తూ ఆమె తన సందేశం వెలువరించింది.

# ఆనాడు రాజీవ్ వద్దన్నట్లే.. ఈ సారి మోడీ వదులుకోవాలి: కాంగ్రెస్ నేత సచిన్ పైలట్

న్యూఢిల్లీ, జూన్ 7: ఈ సార్వత్రిక ఎన్నికల ఫలితాలు బిజెపి నేతృత్వంలోని ఎన్డీయే కూటమిని ప్రజలు తిరస్కరించినట్లు సూచిస్తున్నాయని కాంగ్రెస్ నేత సచిన్ పైలట్ అన్నారు. అందుకే నరేంద్రమోడీ ప్రభుత్వ ఏర్పాటుకు ప్రయత్నించకూడదని వ్యాఖ్యానించారు. ఈ ఫలితాల విషయంలో బిజెపి ఆత్మ పరిశీలన చేసుకోవాలి. 1989 ఎన్నికల్లో కాంగ్రెస్‌కు సుమారు 200 సీట్లు వచ్చాయి. అప్పుడు రాజీవ్ గాంధీని ప్రభుత్వం ఏర్పాటు చేయమని కోరితే ప్రజల తీర్పు తనకు అనుకూలంగా రాలేదని తిరస్కరించారు. దాంతో అప్పుడు తర్వాత స్థానంలో ఉన్న పెద్ద పార్టీకి పిలుపువచ్చింది అని గుర్తు చేసుకున్నారు. ప్రస్తుత ఎన్నికల ఫలితాలు బిజెపి, ఎన్డీయేకు వ్యతిరేకంగా ఉన్నాయని అన్నారు. 1989 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 197 స్థానాలతో అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు కావాల్సిన మెజారిటీ మాత్రం రాలేదు. జనతాదళ్ 143 స్థానాలు దక్కించుకుంది. అప్పుడు విపిసింగ్ ప్రధానిగా



బాధ్యతలు స్వీకరించారు. ఇక ఈ ఎన్నికల విషయానికి వస్తే 293 సీట్లతో ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి కావాల్సిన మెజారిటీని దక్కించుకుంది.ఈ కూటమి ప్రధాన పార్టీ బిజెపికి 240 సీట్లు వచ్చాయి. గత రెండుసార్లు కమలం పార్టీ సొంతంగా మ్యాజిక్ ఫిగర్ దాటగా ఈసారి మాత్రం ఆ స్థాయి విజయాన్ని అందుకోలేకపోయింది. దీని తర్వాత స్థానంలో కాంగ్రెస్ ఉన్న సంగతి తెలిసిందే.


## మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను కలిసిన ప్రధాని మోడీ



న్యూఢిల్లీ, జూన్ 7 : నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ పార్టీల పార్లమెంటరీ నాయకుడిగా ఎన్నికైన ప్రధాని మోడీ.. భారత మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను కలిశారు. ఢిల్లీలోని రామ్‌నాథ్ కోవింద్ నివాసానికి వెళ్లిన ప్రధాని ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చారు. అనంతరం కోవింద్ కూడా ప్రధానికి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీకి రామ్‌నాథ్ కోవింద్ మిఠాయి తినిపించారు. ఆ తర్వాత రామ్‌నాథ్ కోవింద్ కుటుంబ సభ్యులతో ప్రధాని కాసేపు ముచ్చటించారు. అనంతరం అక్కడి నుంచి బయలుదేరారు. పార్లమెంట్ హాల్‌నుంచి బయలుదేరగానే ప్రధాని నేరుగా బీజేపీ కురువృద్ధుడు ఎల్కే అద్వానీ నివాసానికి వెళ్లారు. అక్కడ అద్వానీ అశీర్వాదాలు తీసుకుని మరో సీనియర్ నేత మరళీమనోహర్ జోషి నివాసానికి వెళ్లారు. మరళీ మనోహర్ దగ్గర అశీర్వాదాలు తీసుకుని భారత మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నివాసానికి వెళ్లారు. అక్కడ ఆయనతో కాసేపే ముచ్చటించి అక్కడి నుంచి బయలుదేరారు. టీడీపీ అధినేత చంద్రబాబు, జేడీయూ చీఫ్ నితీశ్‌కుమార్ మోడీకి తమ మద్దతు ప్రకటించారు.

## కాంగ్రెస్‌కు రెబల్ అభ్యర్థి మద్దతు..వందకు చేరిన సీట్ల సంఖ్య

ముంబై, జూన్7 : కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థి మద్దతిచ్చారు. దీంతో లోక్‌సభ ఎన్నికల్లో 99 సీట్లు గెలిచిన కాంగ్రెష్ బలం 100 చేరింది. మహారాష్ట్ర మాజీ సీఎం కాంగ్రెస్ వసంతదాదా పాటిల్ మనవడు, విశాల్‌పాటిల్ లోక్‌సభ ఎన్నికల్లో సాంగ్లీస్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. బీజేపీ అభ్యర్థి సంజయ్‌కాక పాటిల్‌పై విజయం సాధించారు. కాగా, ప్రతిపక్షాల కూటమి మహారాష్ట్ర వికాస్ అఘాడి మధ్యసీట్ల భాగస్వామ్య ఒప్పందంలో శివసేనకి సాంగ్లీ పార్లమెంటరీ స్థానాన్ని కేటాయించారు. దీంతో కాంగ్రెస్ చెందిన విశాల్ పాటిల్ తసాంగ్లీ పార్లమెంటరీ స్థానంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. మరోవైపు లోక్‌సభ ఎన్నికల్లో విశాల్ పాటియా విజయానికి కాంగ్రెస్ అంతర్గతంగా



మద్దతిచ్చింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా గెలిచిన ఆయన పార్టీకి పూర్తి మద్దతు ప్రకటించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే కూడా పార్టీకి విశాల్ పాటిల్‌ను మద్దతు స్వాగతించారు. ఈ మేరక ఎక్స్ లో ట్వీట్ చేశారు.దీంతో లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌బలం 100కు చేరినట్లయ్యింది.

# ప్రధాని ప్రమాణ స్వీకారానికి మాల్దీవుల అధ్యక్షుడు రాక

మాలే, జూన్ 7: ప్రధానిగా నరేంద్రమోడీ మూడోసారి ప్రమాణస్వీకారానికి మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ మొయిజ్జు హాజరవుతున్నట్లు తెలిపారు. ఆదివారం సాయంత్రం జరిగే ప్రమాణస్వీకారానికి మొయిజ్జుతోపాటు పొరుగుదేశాలుగా ఉన్న బంగ్లాదేశ్, శ్రీలంక, భూటాన్, నేపాల్; మారిషస్, సీషెల్స్ దేశాల అధినేతలు కూడా హాజరవుతున్నారు. భారత్ విదేశాంగ విధానంలో పొరుగుదేశాలతో బంధంఫస్ట్ అన్న పాలసీ ఆధారంగా ఈ దేశాధినేతలను ప్రమాణస్వీకారానికి ఆహ్వానించినట్లు తెలుస్తోంది.చైనా అనుకూల వాదంతో ఉన్న మొయిజ్జు అధ్యక్షుడుగా బాధ్యతలుచేపట్టిన తర్వాత మొట్టమొదటి అధికారిక పర్యటనగా వస్తున్నారు. తనకు ముందుపని చేసిన అధ్యక్షుల తరహాలో కాకుండా మొయిజ్జు ముందు మొదటిగా తుర్కియేకు వెళ్లారు. ఆతర్వాత



జనవరిలో చైనాకువెళ్లారు. అయితే మొయిజ్జు రాకపై మాల్దీవుల అధ్యక్షభవనం నుంచి ఎలాంటివర్త మానంలేదు.అంతకుముందే మొయిజ్జు ప్రధాని మోడీని అభినందిస్తూ ద్వైపాక్షిక బంధాలను మరింత ముందుకు తీసుకెళతామని, భారత్‌తో కలిసి పనిచేస్తామని ప్రకటించారు.

# భారత్ ప్లేయర్లే టీమిండియా ప్రత్యర్థులు

## ఇతర దేశాల జట్లకు ప్రాతినిధ్యం

## టి20 వరల్డ్ కప్‌లో విచిత్ర పరిస్థితి



**న్యూఢిల్లీ:** ప్రస్తుత ఐసిసి టీ 20 ప్రపంచ కప్-2024, ఎడిషన్ 9లో టీమిండియా విచిత్ర పరిస్థితులను ఎదుర్కొంటోంది. భారత్‌లో పుట్టిన ప్లేయర్లతోనే ఇప్పుడు టీ 20 ప్రపంచకప్ టోర్నీల్లో టీమిండియా ఢీ కొడుతోంది. భారత్‌లో పుట్టి ఇతర దేశాల జట్ల తరపున వరల్డ్ కప్ టోర్నీలో ఆడుతున్న వారే ఈ టోర్నీలో రోహిత్ సేన ప్రత్యర్థులుగా ఉన్నారు. అటువంటి వారిలో నిసర్గ్ కీర్తన్‌కుమార్ పటేల్ ఒకడు. అహ్మదాబాద్‌లో పుట్టిన నిసర్గ 2018 నుండి అమెరికా తరపున ఆడుతున్నాడు. లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్, రైట్ హ్యాండెడ్ బ్యాటర్ అయిన అతడు అమెరికా జట్టు నుండి 41 వన్డేలు, 21 టీ 20లు ఆడాడు. ప్రస్తుతం జరుగుతున్న ఐసిసి టీ 20 వరల్డ్ కప్‌లో అమెరికా జట్టులో ముఖ్యమైన ప్లేయర్‌గా ఉన్నాడు. అలాగే అమెరికా జట్టు కెప్టెన్ మోనాంక్ పటేల్ కూడా భారత దేశానికి చెందిన వ్యక్తే కావడం విశేషం. గుజరాత్‌కు చెందిన అతడు వికెట్ కీపర్ కూడా. ఇప్పటి వరకూ 23 టీ 20లు ఆడిన పటేల్ 457 పరుగులు చేశాడు. అందులో రెండు హాఫ్ సెంచరీలు కూడా ఉన్నాయి.

ఇక ముంబాయిలో పుట్టిన సౌరభ్ నేత్రావల్కర్ లెఫ్ట్ ఆర్మ్ ఫాస్ట్ బౌలర్‌గా ఉన్నాడు. 32 ఏళ్ల సౌరభ్ 2010 అండ్-19 వరల్డ్ కప్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించి కేఎల్ రాహుల్, మయాంక్ అగర్వాల్, సందీప్‌శర్మతో కలిసిఆడాడు. ముంబయి తరపున దేశవాళీ క్రికెట్‌లోకూడా ఆడినా టీమిండియాలో అవకాశాలు రాకపోవడం వల్ల యుఎస్‌కు వెళ్లి అక్కడ ఇంజినీరింగ్ చదువు కున్నాడు. అక్కడ క్రికెటింగ్ కెరీర్ బాగుండటంతో అమెరికా టీమ్‌లో సీనియర్లతో కలిసి ఆడుతున్నాడు.

కాగా టీ20 ప్రపంచ కప్ 2004తో అంతర్జాతీయ క్రికెట్‌లోకి కెనడా టీమ్ ఎంట్రీ అయ్యింది. ఈ కెనడియన్ జట్టులో ఉన్న కొద్ది మంది క్రికెటర్లలో నవనీత్ ధాలీవర్ ఒకడు. చండీగఢ్‌లో పుట్టిన నవనీత్ మిడిలార్డర్ బ్యాటర్, రైట్ ఆర్మ్ మీడియం పేసర్. టీ20 వరల్డ్ కప్ 2024లో తొలి మ్యాచ్‌లో ఓపెనర్‌గా బరిలోదిగి 61 పరుగులతో రాణించాడు. అమెరికాతో పాటు, ఉగాండ కూడా ప్రస్తుత టీ 20 వరల్డ్ కప్‌లో అరంగ్రేటం చేసింది. అందులో కూడా ఇతర దేశాల ప్లేయర్లను చేర్చుకుంది. ఉగాండ టీమ్‌లో దినేశ్ నక్రానీకూడా గుజరాత్‌కు చెందిన ఆటగాడు. ఇతడు చెతేశ్వర్ పూజారాతో దేశీవాలీ క్రికెట్ కూడా ఆడిన వారిలో ఉన్నాడు.



## టీ 20లో స్కాట్లాండ్ తొలి విజయం

### 9 వికెట్ల నష్టానికి 155 పరుగులు చేసిన నమీబియా

**న్యూఢిల్లీ:** ఐసిసి టి 20 వరల్డ్ కప్-2024లో స్కాట్లాండ్ తొలి విజయారంభం చేసింది. ఈ మెగా టోర్నీలో భాగంగా బార్బోడస్ వేదికగా శుక్రవారం నమీబియాతో జరిగిన మ్యాచ్‌లో 5 వికెట్ల తేడాతో 157 పరుగులు చేసి స్కాట్లాండ్ విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన నమీబియా నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 155 పరుగులు చేసింది. నమీబియా బ్యాటర్లలో కెప్టెన్ గెర్హార్డ్ ఎరాస్మస్ 31 బంతుల్లో 52 పరుగులు, 5 ఫక్షర్లు, 2 సిక్సులతో ఆఫ్ సెంచరీ చేశాడు. జెనీ గ్రీన్ 27 బంతుల్లో 28 పరుగులు, ఒక ఫోర్, ఒక సిక్స్, నికో డావిన్ 12 బంతుల్లో 20 పరుగులు, 4 ఫోర్లతో రాణించారు. స్కాంట్లాండ్ బౌలర్లలో నబ్రాడ్ వీల్ 3 వికెట్లు పడగొట్టగా, బ్రాడ్లే కుర్రీ 2 వికెట్లు, చరిస్ సోలే, చరిస్ గ్రీవ్స్, మిచెల్ లీస్క్ తలా ఒక వికెట్ సాధించారు. అనంతరం 156 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన స్కాట్లాండ్ 18.3 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. స్కాట్లాండ్ కెప్టెన్ రిచెల్ బెర్రింగ్‌టన్ 35 బంతుల్లో 47 పరుగులు, 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో ఆఖరి వరకూ క్రీజులో నిలబడి మ్యాచ్‌ను విజయ తీరాలకు తీసుకెళ్లాడు. అతడితో పాటు, ఆల్ రౌండర్ మైఖేల్ లీస్క్ 17 బంతుల్లో 35 పరుగులు, 4 సిక్స్‌లు బాదాడు. వీరితో పాటు జార్జ్ మున్సీ 15 బంతుల్లో 7 పరుగులు, మిచెల్ జాన్స్ 20 బంతుల్లో 26 పరుగులు, 3 ఫోర్లు, 1 సిక్స్, బ్రాండన్ మిక్‌ముల్లెన్ 17 బంతుల్లో 19 పరుగులు, 2 ఫోర్లు, మాత్సవ్ క్రాస్ 3 పరుగులు, చరిస్ గ్రీవ్స్ 4 పరుగులతో నాటౌట్‌గా నమీబియాను ఓడించారు.

## దేశవాళీ సీజన్-2024-25

## షెడ్యూల్ విడుదల

### సెప్టెంబరు నుండి ఏప్రిల్ వరకూ జరగనున్న మ్యాచ్‌లు

**న్యూఢిల్లీ:** దేశవాళీ సీజనుకు సంబంధించిన షెడ్యూల్‌ను భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) ప్రకటించింది. ఈ సీజను సెప్టెంబరు నెల 5వ తేదీతో ప్రారంభయ్యే దులీప్ ట్రోఫీతో మొదలై 2025 ఏప్రిల్ 1న జరిగే సీనియర్ మహిళల ఛాలెంజర్ ట్రోఫీతో ముగుస్తుంది. ఈ మేరకు వీటికి సంబంధించి శుక్రవారం భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ మధ్యలో సీనియర్ పురుషులు, మహిళలకు సంబంధించిన పలు మల్టీ ఫార్మాట్ ట్రోఫీలతో పాటు, పలు జూనియర్ స్థాయి టోర్నీలు జరగనున్నాయి. దేశవాళీ క్రికెట్‌లో ప్రముఖ టోర్నీలైన రంజీ ట్రోఫీ ఈ ఏడాది అక్టోబరు 11న మొదలై, వచ్చే ఏడాది మార్చి 2తో ముగుస్తుంది. అలాగే ఈ రంజీ ట్రోఫీకి ముందుకు దులీప్ ట్రోఫీ, ఇరానీ కప్, రంజీ ట్రోఫీ మధ్యలోనే సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ, విజయ్ హజారే ట్రోఫీ జరగనున్నాయి.

## హై ఓల్టేజ్ మ్యాచ్‌లో ఆ నలుగురికి నో ఛాన్స్

### బెంచ్‌కే పరిమితం చేసే అవకాశాలు

### టీ 20 వరల్డ్ కప్‌లో పాక్‌తో ఢీకి రోహిత్ పకడ్బందీ ప్లాన్



**న్యూఢిల్లీ:** ఐసిసి టీ 20 వరల్డ్ కప్-2024 ఛాంపియన్‌పై కన్నేసిన టీమిండియా ఈ సారి ఎలాగైన సాధించి తీరానే కసితో ఉంది. దీనికి తగినట్లుగా చిరకాల ప్రత్యర్థులైన భారత్, పాకిస్థాన్‌లు ఒకే గ్రూపులో ఉండటంతో రోహిత్‌కు పక్కలో బల్లెంలా తయారైంది. ఈ నేపథ్యంలో టీమిండియా సారథి రోహిత్ శర్మ పగడ్బందీ ప్లాన్‌తో ముందుకు వెళుతున్నాడు. దీంతో ఇప్పటికే ప్రపంచ కప్‌లో భారత్ శుభారంభం చేసింది. ఐర్లాండ్‌తో న్యూయార్క్‌లోని నసావూ కౌంటీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరిగిన తొలి మ్యాచ్‌లో 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన రోహిత్ బ్యాటింగ్ ఎంచుకున్నాడు. రోహిత్, విరాట్ కోహ్లీ ఓపెనర్లుగా బరిలోకి దిగారు. అయితే ప్లేయింగ్ 11లో యశస్వి జైస్వాల్, సంజు శాంసన్‌లకు చోటు దక్క లేదు. దీన్ని దృష్టిలో ఉంచుకుని తర్వాతి మ్యాచ్‌లో కూడా ఇదే తరహా ప్లే 11 ఉండేలా రోహత్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఎందుకంటే భారత్ తదుపరి రెండు మ్యాచ్‌లూ నసావూ కౌంటీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలోనే జరగనున్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని టీమిండియా సారథి రోహిత్ శర్మ, హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ 11 మంది ఆటగాళ్లను జాగ్రత్తగా ఎంపిక చేయడం జరిగింది. భారత్ ప్లేయింగ్ లెవన్ ఆల్ రౌండర్లతో నిండినట్లు జాగ్రత్తలు తీసుకున్నారు. కఠిన సమయాల్లో నూ బౌలింగ్, బ్యాటింగ్ చేయగల సామర్థ్యం ఈ ఆటగాళ్లకు ఉంది. అయితే యశస్వి జైస్వాల్, సంజూ శాంసన్ ఇద్దరూ బౌలింగ్ చేయడం లేదు. అందుకే వీరిని ప్లేయింగ్ ఎలెవన్ నుండి పక్కన పెట్టినట్లు తెలుస్తోంది బ్యాటింగ్ భారం మొత్తం రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్, సూర్యకుమార్ భుజాలపై ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నారు. ఇక శివమ్ దూబే, హార్ధిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్ ఆల్ రౌండర్ల పాత్రలో విధ్వంశాలను సృష్టించి, ప్రత్యర్థులకు చెమటలు పట్టించే వ్యూహంతో ముందుకు వెళుతున్నారు. ఇక బౌలింగ్ విషయానికి వస్తే జస్ప్రిత్ బుమ్రా, అర్షదీప్ సింగ్, మహ్మద్ సిరాజ్ కీలకం కానున్నారు. వీరినే తదుపరి మ్యాచ్‌ల్లోనూ కొనసాగించాలని రోహిత్ శర్మ నిర్ణయించుకున్నట్లు సమాచారం.

## ఇండోనేసియా ఓపెన్

## ఫైనల్లోకి లక్ష్యసేన్



**న్యూఢిల్లీ:** ఇండోనేషియా ఓపెన్ సూపర్-1000 టోర్నీలో భారత్ స్టార్ షట్లర్ లక్ష్యసేన్ క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించాడు. జకర్తాలో జరిగిన మెన్స్ సింగిల్స్ ప్రిక్వార్టర్స్‌లో లక్ష్యసేన్ 21-9, 21-15తో జపాన్‌కు చెందిన కెంటా నిషిమోటోపై గెలిచాడు. 45 నిముషాల మ్యాచ్‌లో ఇండియన్ ప్లేయర్ స్మాష్‌లు, ర్యాలీస్‌లో ఆకట్టుకున్నాడు. మరో మ్యాచ్‌లో ప్రియాన్షు రజావత్ 21-10, 21-17తో థాయ్‌లాండ్‌కు చెందిన కున్లావట్ విదిత్ సరన్‌పై గెలిచాడు. విమెన్స్ డబుల్స్‌లో ట్రీసా జోలీ-గాయత్రీ గోపీచంద్ 21-19, 19-21, 19-21తో జపాన్‌కు చెందిన మయు మట్సుమోటో-వాకనా నగహర చేతిలో, తనీషా క్రాస్టో-అశ్విని పొనప్ప 13-21, 21-19, 13-21తో చైనీస్ తైపీకి చెందిన బీక్ హాన-లీ సోహి చేతిలో, మిక్స్‌డ్ డబుల్స్‌లో సుమితరెడ్డి-సిక్కిరెడ్డి 9-21, 11-21తో చైనాకు చెందిన జెంగ్ సీ వీ-హుయాంగ్ యు క్వియాంగ్ చేతిలో ఓడారు.

## వాణిజ్యం

# రెపోరేట్లు యధాతథం..

**ముంబై, జూన్ 7:** మానిటరీ పాలసీ కమిటీ మీటింగ్ ముగింపు నేపథ్యంలో వడ్డీ రేట్లపై రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) గవర్నర్ శక్తికాంతదాస్ కీలక ప్రకటన చేశారు. కీలక వడ్డీరేట్లను యధాతథంగా ఉంచుతున్నట్లు శుక్రవారం వెల్లడించారు. మానిటరీ పాలసీ కమిటీ మీటింగ్‌లో ఆరుగురు సభ్యులు ఉంటారు. ఈ సారి కూడా వడ్డీరేట్లను యధాతథంగా ఉంచాలని ఆరుగురులో నలుగురు ఓటువేశారని ఆర్‌బిఐ గవర్నర్ స్పష్టం చేశారు. ఫలితంగా వరుసగా 8వసారి రెపో రేటును 6.5శాతంగా ఉంచింది ఆర్‌బిఐ. 2023ఏప్రిల్ నుంచి రెపోరేటును ఆర్‌బిఐ యధాతథంగా కొనసాగిస్తూ వస్తోంది. రెపో రేటు తగ్గితే ఆర్‌బిఐకి బ్యాంకులు ఇచ్చే వడ్డీ కూడా తగ్గుతుంది. తద్వారా ప్రజలకు బ్యాంకులు ఇచ్చే రుణాలపై వడ్డీరేట్లు దిగొస్తాయి. ఇక రెపో రేట్లు మారకపోవడంతో ప్రస్తుతం దేశంలో ఉన్న వివిధ లోన్లపై వడ్డీ రేట్లు కూడా పెద్దగా మారే అవకాశం లేదు. ద్రవ్యోల్బణం, వృద్ధిమధ్య మంచి సమతుల్యత కొనసాగుతోందని ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంతదాస్ అన్నారు. ద్రవ్యోల్బణాన్ని 4శాతం వద్ద ఉంచడానికి ఆర్‌బిఐ కట్టుబటి ఉందని పేర్కొన్నారు. అయితే ఆహార ద్రవ్యోల్బణం పెరుగుతుండడంపై ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. నైరుతి రుతుపవనాలు ఖరీఫ్ సీజన్‌లో పంటల ఉత్పత్తిని పెంచుతాయని ఆశిస్తున్నట్లు ఆర్‌బిఐ గవర్నర్ ఆశాభావం వ్యక్తం చేశారు. రిటైల్ ద్రవ్యోల్బణం 2024-25 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో 4.9 శాతం, రెండోత్రైమాసికంలో 3.8శాతం, మూడోత్రైమాసికంలో 4.6శాతం, నాలుగో త్రైమాసికంలో 4.5శాతం ఉండొచ్చని ఆర్‌బిఐ అంచనా వేసింది. అనుకున్నట్లుగా సకాలంలో మంచి వర్షాలు పడితే, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం 4.5శాతం ఉండొచ్చు. ఒకవేళ ఇలా జరగకపోతే ద్రవ్యోల్బణం పెరిగే అవకాశం ఉందని ఆర్‌బిఐ గవర్నర్ పేర్కొన్నారు.



ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో రిటైల్ ద్రవ్యోల్బణంలో కొంత మేరకు దిద్దుబాటు జరగవచ్చుని శక్తికాంత దాస్ అన్నారు. ప్రపంచ రెమిటెన్స్‌ల్లో 15.2శాతంవాటాతో ఇండియా అతిపెద్ద రిసీవింగ్ దేశంగా కొనసాగుతోందని శక్తికాంత దాస్ తెలిపారు. ఇండియన్ రూపాయి సాపేక్ష స్థిరత్వంతో కొనసాగుతోంది. ఇది మన దేశ బలమైన, స్థితిస్థాపక ఆర్థిక మూలాలకు నిదర్శనంగా ఉందని శక్తికాంత దాస్ అన్నారు. ఎఫ్‌వై 2024 వార్షిక ఆర్థిక ఫలితాలు మన దేశ బ్యాంకింగ్ వ్యవస్థ పటిష్టంగా, స్థితిస్థాపకంగా ఉన్నాయని సూచిస్తున్నాయని ఆర్‌బిఐ పేర్కొంది. 2024 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అత్యవసర రిస్క్ బఫర్ 0.5 శాతం పెంచడం వల్ల ఆర్‌బిఐ బ్యాలెన్స్ షీట్ మరింత మెరుగుపడుతుందని శక్తికాంత దాస్ అన్నారు. 2024 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికం నాటికి కరెంట్ ఖాతా లోటును మోడరేట్ అవుతుందని ఆర్‌బిఐ గవర్నర్ అన్నారు. 2024 ఆర్థిక సంవత్సరంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు బలంగా ఉన్నాయి.

## భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు


**ముంబై, జూన్ 7:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ లాభాల్లో ముగిసాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 1,618 పాయింట్లు పెరిగి 76,693 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 468 పాయింట్లు పెరిగి 23,290 పాయింట్ల వద్ద నిలిచింది. విప్రో 5 శాతానికిపైగా పెరగ్గా, టెక్ మహీంద్రా 4శాతం, ఇన్ఫోసిస్ 3శాతం చొప్పున పెరిగాయి. బిఎస్ఇ ఇండెక్స్‌లో మహీంద్రా అండ్ మహీంద్రా, విప్రో, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఫైనాన్స్, టాటా స్టీల్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎన్‌టిపిసి, టైటాన్ కంపెనీ, టాటా మోటార్స్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్, సన్‌ఫార్మా, రిలయన్స్ ఇండస్ట్రీస్ హెచ్‌సిఎల్ టెక్, ఎస్‌బిఎన్, టిసిఎస్, యాక్సిస్ బ్యాంకు, ఎల్అండ్‌టి, కోటాక్ మహీంద్రా బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, మారుతి సుజుకి, ఏసియన్ పెయింట్స్, ఐసిఐసిఐ బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఐటిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అన్ని రంగాల సూచీలు ఆటో, ఐటి, పవర్, టెలికం, మెటల్ 2-3శాతం చొప్పున వృద్ధి చెందాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.2 శాతం లాభపడగా, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 2శాతం పెరిగింది. నిఫ్టీ 50లో ఎస్‌బిఐ లైఫ్, టాటా కన్స్యూమర్ నష్టపోగా, మిగతా స్టాక్‌లన్నీ లాభాల్లో ముగిసాయి.



ముత్తూట్ మైక్రోఫిన్ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాతో వ్యూహాత్మక సహ రుణ భాగస్వామ్యం కాబోతున్నట్లు తెలిపింది. ఈ సహకారంతో ముత్తూట్ మైక్రోఫిన్ లిమిటెడ్ తన ఆర్థిక సేవలను భారతదేశంలోని గ్రామీణ, సెమీ-అర్బన్ ప్రాంతాల్లోని మహిళా పారిశ్రామికవేత్తలకు విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## ఇకపై రూ.3కోట్ల వరకు రిటైల్ డిపాజిట్లే!

**ముంబై, జూన్ 7:** బల్క్ ఫిక్స్‌డ్ డిపాజిట్ నిర్వచనాన్ని సవరించాలని 'రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా' ప్రతిపాదించింది. రూ.3 కోట్లు ఆపై చేసే మొత్తాన్ని ఈ పరిధిలోకి తీసుకురానున్నట్లు తెలిపింది. దీనికి సంబంధించిన మార్గదర్శకాలకు త్వరలోనే జారీ చేస్తామని గవర్నర్ శక్తికాంతదాస్ శుక్రవారం ప్రకటించారు. ప్రస్తుతం రూ.రెండు కోట్లు ఆపైన చేసే మొత్తాన్ని బల్క్ డిపాజిట్‌గా పరిగణిస్తున్నారు. ఇకపై రూ.2 కోట్ల నుంచి రూ.3 కోట్ల వరకు చేసే ఫిక్స్‌డ్ డిపాజిట్‌ను కూడా రిటైల్ ఎఫ్‌డిగానే లెక్కలోకి తీసుకుంటారు. సాధారణంగా బ్యాంకులు రిటైల్‌తో పోలిస్తే బల్క్ ఎఫ్‌డిలపై తక్కువ వడ్డీ రేటును ఆఫర్ చేస్తుంటాయి. తాజా నిర్ణయం ఎఫ్‌డిల్లో ఇన్వెస్ట్ చేసే వారికి గుడ్‌న్యూస్ అనే చెప్పాలి. గతంతో పోలిస్తే రూ.2 కోట్ల నుంచి రూ.3 కోట్ల వరకు చేసే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అధిక వడ్డీ లభించనుంది. కొన్ని బ్యాంకులు కాలవ్యవధిని బట్టి బల్క్ డిపాజిట్లపై కూడా ఆకర్షణీ యమైన వడ్డీరేటును అందిస్తున్నాయి. కొత్త మార్పు షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకులు, స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకులకు వర్తించనున్నాయి. మరోవైపు 'రీజినల్ రూరల్ బ్యాంకుల' విషయంలో రిటైల్ డిపాజిట్ల పరిమితి రూ.కోటికి పెంచారు. ఆర్ఆర్‌బిల్లో రూ.కోటి,ఆపై మొత్తాన్ని బల్క్ఎఫ్‌డిగా పరిగణిస్తారు.



## యుపిఐ లైట్ బ్యాలెన్స్ ఇక ఆటో లోడ్..ఫాస్టాగ్‌కూ వర్తింపు

**ముంబై, జూన్ 7:** చిన్న మొత్తాల్లో చేసే డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించేందుకు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మరో కీలక నిర్ణయం తీసుకుంది. యుపిఐ లైట్‌లో ఆటోమేటిక్‌గా సొమ్ములు లోడ్ చేసుకునే సదుపాయాన్ని ప్రతిపాదించింది. దీనివల్ల ఈ విధానంలో చెల్లింపులు మరింత పెరిగే అవకాశం ఉంది. దీంతో పాటు ఫాస్టాగ్‌కు కూడా ఇదే విధానాన్ని ఆర్‌బిఐ సూచించింది. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్‌కు చెందిన సులభ తరమైన వెర్షనే ఈ యుపిఐ లైట్. వ్యాలెట్‌లా ఇది పనిచేస్తుంది. దీంతో చేసే చెల్లింపులకు పిన్ అవసరం లేదు. దీనిలో గరిష్టంగా రూ.2వేల వరకు లోడ్ చేసుకోవచ్చు. ఒకరోజులో రూ.2వేలు మాత్రమే లావాదేవీలు చేయాల్సి ఉంటుంది. ఒకసారి గరిష్టంగా రూ.500 మాత్రమే పేమెంట్ చేయగలం. ఆర్‌బిఐ పరపిత విదాన సమీక్ష నిర్ణయాల వెల్లడిలో భాగంగా యుపిఐ లైట్‌లో కొన్ని మార్పులు చేస్తున్నట్లు గవర్నర్ శక్తికాంత దాస్ ప్రకటించారు. దీని వినియోగాన్ని మరింతి విస్తృత పరిచేందుకు ఇ-మ్యాండేట్ విధానాన్ని తీసుకొస్తున్నట్లు తెలిపారు. ఇందులో నిర్ధిష్ట లిమిట్ కంటే సొమ్ములు తగ్గినప్పుడు ఆటోమేటిక్‌గా బ్యాంకు అకౌంట్ నుంచి ఫండ్స్ లోడ్ అవుతాయి. లిమిట్‌ను యూజర్వే సెట్ చేసుకోవాల్సి ఉంటుంది. చిన్న చిన్న లావాదేవీలను ప్రోత్సహించడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు. రికరింగ్ పేమెంట్స్‌కు ఇ-మ్యాండేట్ వాడకం పెరిగిందని ఈ సందర్భంగా దాస్ తెలిపారు. రికరింగ్ పేమెంట్స్‌కు ఇ-మ్యాండేట్ వాడకం పెరిగిందని ఈ సందర్భంగా దాస్ చెప్పారు. ఇందులో భాగంగా ఫాస్టాగ్, నేషనల్ కామన్ మొబిలిటీ కార్డ్ వంటి వాటికి కూడా ఆటో లోడ్ సదుపాయాన్ని ప్రతిపాదిస్తున్నట్లు తెలిపారు. యూజర్ సెట్ చేసుకున్న పరిమితి కంటే నిధులు తగ్గినప్పుడు ఇ-మ్యాండేట్ సదుపాయం ద్వారా ఆటోమేటిక్‌గా ఫండ్స్ లోడ్ అవుతాయి. దీని వల్ల ప్రయాణంలో అవరోధాలు ఉండబోవని పేర్కొన్నారు.



## పేటిఎం షేర్ల ర్యాలీ



**ముంబై, జూన్ 7:** భారతీయ ఫిన్ టెక్ పరిశ్రమలో ఓ వెలుగు వెలిగిన పేటిఎం అత్యంత హీన స్థితికి దిగజారిపోయింది. ఆర్‌బిఐ ఆంక్షలతో మొదలైన పతనం క్రమంగా పెరుగుతూ వచ్చింది. దాని మాతృ సంస్థ వన్ 97 కమ్యూనికేషన్స్ మార్కెట్ కేపిటలైజేషన్ దాదాపు సగానికి పడిపోయింది. తన పేమెంట్స్ బ్యాంకు వ్యాపారాన్ని ముగించాల్సి వచ్చింది. నియంత్రణ సంస్థ ఆదేశాలతో అలా చేయక తప్పలేదు. అయితే అకస్మాత్తుగా శుక్రవారం పేటిఎం షేర్లు 10 శాతాన్ని టచ్ చేశాయి. ఇందుకు కారణం లేకపోలేదు. ఆర్‌బిఐ ఆంక్షలతో భారీ కుదుపునకు లోనై, స్టాక్ విలువ అంతకంతకు పడిపోయింది. ఈ సంక్షోభం నుంచి పెట్టుబడిదారులను గట్టేక్కించేందుకు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీ సర్క్యూట్ ఫిల్టర్‌ను అప్పట్లో 5 శాతానికి తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. కాగా ఇప్పుడు తిరిగి దాన్ని 10 శాతానికి సవరించడంతో కంపెనీ షేర్లలో మంచి మొమెంటం కనిపించింది. పేటిఎం షేర్లు శుక్రవారం 10శాతం పెరిగి 381 మార్కును టచ్ చేశాయి. దీంతో కంపెనీ మార్కెట్ విలువ 25 వేల కోట్ల చేరువలోకి ఎగ బాకింది. స్టాక్ ధర ఒక నెల గరిష్ట స్థాయికి చేరింది. సుమారు 166కోట్ల విలువైన 45 లక్షలకుపైగా షేర్లు మొదటి సెషన్ లోనే ట్రేడయ్యింది. దీంతో సదరు స్టాక్‌లో భారీ ర్యాలీ ఏర్పడింది. గతేడాది చివరి త్రైమాసికంలో సుమారు 250 కోట్ల లాభాలను పోస్ట్ చేసిన పేటిఎం, మార్చి 2024 నాటికి 550 కోట్లకుపైగా నష్టాలను చవిచూసింది. ఆర్‌బిఐ ఆంక్షల వల్ల తలెత్తిన సంక్షోభమే ఇందుకు ప్రధాన కారణమని పేర్కొంది. ఇది తాత్కాలి కం కాగా రానున్న రోజుల్లో గత వైభవాన్ని తిరిగి పొందుతామని చెబుతోంది.

## హెచ్‌డిఎఫ్‌సి ఎఎంసి భారీ డివిడెండ్

**ముంబై, జూన్ 7:** అసెట్ మేనేజ్‌మెంట్‌కంపెనీ హెచ్‌డిఎఫ్‌సి ఎఎంసి తన వాటాదారులకు పెద్ద బహుమతిని అందించింది. మధ్యంతర డివిడెండ్‌ను ప్రకటిస్తూ కంపెనీ శుక్రవారం ప్రకటన చేసింది. జూన్, 2024న స్టాక్ మార్కెట్‌కు అందించిన సమాచారం ప్రకారం, కంపెనీ బోర్డు సమావేశం తర్వాత ఈ నిర్ణయం తీసుకుంది. కంపెనీ లిస్టింగ్ తర్వాత వాటాదారులు ఇప్పటి వరకు అతిపెద్ద డివిడెండ్‌ను పొందబోతున్నారు. ఈ కంపెనీ 2018 సంవత్సరంలో మార్కెట్లో లిస్ట్ అయింది. 2024 ఆర్థిక సంవత్సరానికి వాటాదారులకు హెచ్‌డిఎఫ్‌సి ఎఎంసి ఒక్కో షేరుకు రూ.70 చొప్పున మధ్యంతర డివిడెండ్ ప్రకటించింది. దీంతో పాటు రికార్డ్ తేదీ గురించి కూడా కంపెనీ తెలిపింది. డివిడెండ్ రికార్డు తేదీని జూన్ 18, 2024 మంగళవారంగా నిర్ణయించినట్లు కంపెనీ స్టాక్ మార్కెట్‌కు తెలియ చేసింది. దీంతో జూన్ 30, 2024 నాటికి డివిడెండ్ సొమ్ము ఇన్వెస్టర్ల ఖాతాల్లో జమ అవుతుది. రూ.5 ముఖ విలువతో కంపెనీ ఈ డివిడెండ్‌ను జారీ చేస్తోంది. డివిడెండ్ ప్రకటించిన తర్వాత జూలై 25న జరిగే కంపెనీ ఎజిఎంలో వాటాదారులకు ఇచ్చే డివిడెండ్ ఆమోదం తీసుకోనున్నారు. హెచ్‌డిఎఫ్‌సి ఎఎంసి గత యేడాది ఒక్కో షేరుకు రూ.48 డివిడెండ్ ప్రకటించింది. 2022లో కంపెనీ వాటాదారులకు రూ.42 డివిడెండ్ ఇచ్చింది. 2021 సంవత్సరంలో హెచ్‌డిఎఫ్‌సి ఎఎంసి ఒక్కో షేరుకు రూ.34 డివిడెండ్ ఇచ్చింది. 2020లో రూ.28 డివిడెండ్ ప్రకటించింది. 2019లో మార్చి, జులైలో ఈ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ ఒక్కో షేరుకు రూ.12 డివిడెండ్ ప్రకటించింది. డివిడెండ్‌తో పాటు కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గురించి కంపెనీ సమాచారం ఇచ్చింది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.